www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

మంగళవారం

# వెలుతురు


రంగారెడ్డి। 26, మార్చి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 306, పేజీలు: 12, వెల: రూ.5/-

## ఐదు రోజులు భగభగలే

హైదరాబాద్, (వెలుతురు): రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీల వరకూ పెరిగే అవకాశాలు ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోకి కింది స్థాయి గాలులు దక్షిణ దిశ నుండి వీస్తున్నాయి. రాష్ట్రంలో పొడి వాతవరణం నెలకుంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో రాగల 24గంటలు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు వాతవారణం నెలకుని ఉంటుంది. గరిష్ఠ కనిష్ట ఉష్ణోగ్రతలు 38నుంచి 26డిగ్రీల వరకూ ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు ఆగ్నేయ దిశలో వీచే అవకాశం ఉన్నట్టు వాతావరణ కేంద్రం వివరించింది.



గడిచిన 24గంటల్లో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా నిర్మల్, నల్లగొండ జిల్లాల్లో 41 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, నిజామబాద్ జిల్లాల్లో 40.9డగ్రీలు , నమోదయ్యాయి. నాగర్‌కర్నూలు, వనపర్తి, మేడ్చెల్ మల్కాజిగిరిలో 40.7డిగ్రీలు, కుమరం భీం ,సిద్దిపేట హైదరాబాద్, మంచిర్యాల, ఖమ్మం, మెదక్, హనుమకొండ జిల్లాల్లో 40.3డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# శరణ్ పాత్ర ఏంటి..?

- ఢిల్లీ మద్యం స్కామ్‌లో డబ్బులెలా చేతులు మారాయి?
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితపై ఈడీ అధికారుల ప్రశ్నల వర్షం
- నేడు కోర్టులో హాజరు.. కస్టడీ పొడిగింపు కోరే అవకాశం
- 23న కవిత వేసిన బెయిల్ పిటిషన్‌పైనా నేడే విచారణ

న్యూఢిల్లీ, మార్చి 25 (వెలుతురు): మద్యం కుంభకోణం కేసులో ఈడీ కస్టడీలో ఉన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం ప్రశ్నల వర్షం కురిపించింది. హెూలీ సందర్భంగా విచారణకు విరామం ఇస్తారని.. ఒకవేళ విచారించినా గంటో, రెండు గంటలో ప్రశ్నిస్తారని కవితతోపాటు కుటుంబసభ్యులు భావించారు. కానీ.. కస్టడీచివరిరోజు సోమవారమే కావడంతో ఈడీ అధికారులు ఆమె నుంచి రాబట్టాల్సిన




సమాచారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ముఖ్యంగా.. ఈ వ్యవహారంలో కవిత మేనల్లుడు మేక శరణ్ పాత్ర ఏమిటి? డబ్బులు ఎలా చేతులు మారాయి? ఎవరెవరి మధ్య లావాదేవీలు జరిగాయి? తదితర అంశాలపై ఈడీ ఆమెను ప్రశ్నించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అలాగే.. కవిత, ఆమె భర్త అనిల్, వ్యక్తిగత సహాయకుల నుంచి స్వాధీనం చేసుకున్న మూడు ఫోన్లలోని డేటాను కవిత ముందుంచి, ఆ సమాచారంపైన కూడా ప్రశ్నించారని.. మద్యం వ్యాపారి సమీర్ మహేంద్ర పాత్రపై ఆరా తీశారని తెలుస్తోంది. కాగా.. ఇప్పటికే రెండుసార్లు కవితను కస్టడీకి తీసుకుని విచారించిన ఈడీ అధికారులు మంగళవారం మధ్యాహ్నం 11 గంటలకు మరోసారి ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచనున్నారు. కవిత నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉన్నందున ఆమెను మరో ఐదు రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని వారు కోరనున్నట్టు తెలిసింది.

**రఘురామకు పశ్చిమలో సీటు!**

ఢిల్లీ మద్యం పాలసీ కేసు రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగమేనని పేర్కొంటూ ఈ నెల 23న రౌస్ అవెన్యూ కోర్టులో కవిత బెయిల్ పిటిషన్ వేయగా.. 26న విచారిస్తామని న్యాయమూర్తి తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. కవితను ఈడీ కోరినట్టు కస్టడీకి ఇస్తారా? జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపుతారా? లేక బెయిల్‌పై విడుదల చేస్తారా? అనేది మంగళవారం తేలనుంది. కాగా, సోమవారం సాయంత్రం 7 గంటలకు కవితను ఆమె భర్త అనిల్‌తోపాటు న్యాయవాది మోహిత్ రావు కలిశారు. మంగళవారం కోర్టు ముందుకు రానున్న బెయిల్ పిటిషన్‌పై వారు చర్చించినట్టు తెలిసింది. ఈడీ అధికారులు మళ్లీ కస్టడీ కోరితే ఏం చేయాలి? బెయిల్ నిరాకరిస్తే భవిష్యత్తు కార్యాచరణ ఏమిటి? అనే అంశాలపై వారు చర్చించినట్టు సమాచారం.



## ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

- మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ కోసం వేట
- అమెరికాలో ఉన్న మాజీ అధికారి

హైదరాబాద్,మార్చి25 (వెలుతురు): తెలుగు రాష్ట్రాల్లోపెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటి కొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విష యాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నింది తుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో మిగతా.. 2లో

## 17న భద్రాద్రి కల్యాణోత్సవం

- అందుబాటులోకి టిక్కెట్లు

భద్రాచలం,మార్చి25 (వెలుతురు): దక్షిణాది అయోధ్య భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో వచ్చే నెల 17న శ్రీరామ నవమి సందర్భంగా కల్యాణోత్సవం నిర్వహించ నున్నారు. దీనికి సంబంధించిన సెక్టార్ టికెట్లను సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. నవమి రోజు ఉభయ దాతల టికెట్ రుసుము రూ.7,500 కాగా దీనిపై ఇద్దరికి ప్రవేశం ఉంటుంది. అదేవిధంగా రూ.2500, రూ.2000, రూ.1000, రూ.300, రూ.150 టికెట్లపై ఒక్కరికి ప్రవేశం కల్పిస్తారు. ఏప్రిల్ 18న పట్టాభిషేక మహో త్సవం సెక్టార్ టికెట్ల ధరను రూ.1500, రూ.500, రూ.100గా నిర్ణయించారు.

వీటిని కొనాలనుకునేవారు భద్రాది టెంపుల్ తెంగాణ ఇన్ అనే వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని అధికారులు తెలిపారు. కల్యాణం రోజున ప్రత్యక్షంగా రాలేని



భక్తులు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలతో పూజ చేయించుకునే వెసులుబాటునూ కల్పించారు. దీని కోసం రూ.5 వేలు, రూ.1116 టికెట్లనూ వెబ్‌సైట్‌లో ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని వెల్లడించారు. కాగా, సెక్టార్ టికెట్లు బుక్ చేసుకున్నవారు ఏప్రిల్ 1 నుంచి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు రామాలయ కార్యాలయం తానీషా కల్యాణ మండపంలో తమ ఒరిజినల్ ఐడీ కార్డులను చూపించి టికెట్లు తీసుకోవాలని చెప్పారు.

## కేజ్రీవాల్‌కు రూ. 133 కోట్ల ఇచ్చాం

- ఖలిస్తాన్ గ్రూప్ నేత సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి25 (వెలుతురు): ఎవరికైనా సమస్యలు అన్నీ ఒక్కసారి చుట్టేస్తాయి. దాన్ని నుంచి బయటపడడం చాలా కష్టం. దాన్ని అధిగమించే లోపు కాలం గడిచిపోతుంది. దాన్ని అధిగమిస్తే.. ఎలాంటి సమస్యలనైనా హ్యాండిల్ చేయవచ్చు. ప్రస్తుతం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అంతే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు




సీఎం అరవింద్ కేజ్రీవాల్. ఆయనపై సంచలన వ్యాఖ్యలు చేశారు ఖలిస్తాన్ గ్రూప్ నేత గురుపత్వంత్ పన్నూ. ఖలిస్థాన్‌కి చెందిన గ్రూప్‌ల నుంచి దాదాపు రూ. 133.54 కోట్ల రూపాయలను పార్టీ కోసం కేజ్రీవాల్ తీసుకున్నారని ఆరోపించారు. అదీ 2014 నుంచి 2022 మధ్యకాలంలో ఈ తతంగం జరిగిందన్నారు. దీనికి బదులుగా ఢిల్లీ బ్లాస్ట్ కేసులో దోషిగా ఉన్న భుల్లర్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని పన్నూ చెప్పుకొచ్చారు. ఇంతకీ భుల్లర్ ఎవరు? 1993లో ఢిల్లీలో భుల్లర్ చేసిన బాంబు దాడిలో 9 మంది చనిపోగా, 31 మంది గాయపడ్డారు. మరోవైపు ఈడీ కస్టడీలో ఉన్న సీఎం కేజ్రీవాల్ గురించి ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. మద్యం పాలసీ రూపొందించే క్రమంలో ఆయన ఉపయోగించిన ఫోన్ గురించి ఈడీ అధికారులు గుచ్చి గుచ్చి ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అయితే ఆ ఫోన్ ఎక్కడుందో తనకు తెలీదంటూ రిప్లై ఇచ్చినట్టు సమాచారం. ఫోన్ గురించి దాదాపు నాలుగు గంటలపాటు మిగతా.. 2లో

## లండన్‌లో రోడ్డు ప్రమాదం

- నీతి ఆయోగ్ మాజీ ఉద్యోగి చీస్తా కొచ్చర్ దుర్మరణం

లండన్,మార్చి25 (వెలుతురు): నీతి ఆయోగ్ మాజీ ఉద్యోగి చీస్తా కొచ్చర్ (33) లండన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో కొచ్చర్ పీహెచ్‌డీ చేస్తున్నారు. యూనివర్సిటీ నుంచి ఇంటికి సైకిల్‌పై వస్తుండగా వెనక నుంచి వచ్చిన ట్రక్ బలంగా ఢీ కొంది. తీవ్ర గాయాలైన కొచ్చర్ అక్కడికక్కడే మృతిచెందారు. కొచ్చర్ మృతిని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'లైఫ్ ప్రోగ్రామ్‌లో చీస్తా కొచ్చర్ తమతో కలిసి పనిచేసింది. లైఫ్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేసేందుకు లండన్ వెళ్లింది. జీవితంలో మరింత ఉన్నత స్థానంలోకి వెళ్లాల్సిన సమయంలో విషాద ఘటన జరిగింది. చీస్తా కొచ్చర్



తెలివైంది, ధైర్యవంతురాలు. త్వరగా మనల్ని వదిలి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది అని' ఎక్స్‌లో అమితాబ్ కాంత్ పోస్ట్ చేశారు. మార్చి 19వ తేదీన చెత్త తీసుకెళ్లే ట్రక్ కొచ్చర్‌ను ఢీ కొంది. ఆ సమయంలో ఆమె భర్త అక్కడే ఉన్నాడు. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. తీవ్ర గాయాలు కావడంతో కొచ్చర్ అక్కడికక్కడే మృతిచెందారు. 'లండన్‌లో చీస్తా కొచ్చర్ కాలేజీ నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ ఘటన తమ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది అని' చీస్తా కొచ్చర్ తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్పీ కొచ్చర్ లింక్‌డిన్‌లో రాసుకొచ్చారు. గత ఏడాది సెప్టెంబర్‌లో చీస్తా దంపతులు లండన్ వెళ్లారు. అంతకుముందు గురుగ్రామ్‌లో నివసించారు. ఢిల్లీ యూనివర్సిటీ, అశోక వర్సీటి, యూనివర్సిటీస్ ఆఫ్ పెన్సిల్వేనియా, చికాగోలోనూ చీస్తా కొచ్చర్ చదువుకున్నారు. 2021-23 వరకు నీతి ఆయోగ్‌లో నేషనల్ బిహేవియరల్ ఇన్ సైట్స్ విభాగంలో సీనియర్ సలహాదారుగా పనిచేశానని చీస్తా కొచ్చర్ లింక్‌డిన్ ప్రొఫైల్‌లో రాసుకున్నారు.

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో ఆమె పీహెచ్‌డీ చేస్తున్నారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గతంలో ఆమె నీతి ఆయోగ్‌కు సంబంధించిన ఓ ప్రాజెక్టు కోసం పనిచేశారు. చేష్ఠా కొచ్చర్ నీతి ఆయోగ్‌లో 'లైఫ్' ప్రోగ్రాంపై పనిచేశారు. బిహేవియరల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేయడానికి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు వెళ్లారు. సైక్లింగ్ చేస్తుండగా.. జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. చాలా తెలివైన వ్యక్తి. ధైర్యవంతురాలు. చాలా త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని అమితాబ్ కాంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మార్చి 19న ఎల్ఎస్ఈ నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా.. ఓ ట్రక్కు ఢీకొన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమె భర్త ప్రశాంత్ కొంత దూరంలోనే ఉన్నారు. వెంటనే వచ్చి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా.. అప్పటికే మృతి చెందారు.



## హైదరాబాద్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్

**17 స్థానాలకు బిఆర్ఎస్ ఎంపిక పూర్తి**

హైదరాబాద్,మార్చి25 (వెలుతురు): లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అన్ని పార్టీల కన్నా ముందే ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను ఖరాలు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తాజాగా హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా అభ్యర్థిని ఖారారు చేశారు. హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినథులను చర్చించిన తర్వాత కేసీఆర్ ఈ మేరకు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్నికల్లోనైనా, పార్టీ నిర్మాణంలోనైనా సామాజిక మిగతా.. 2లో




## ఘనంగా హెూలీ సంబురాలు

- సీఎం ఇంట హెూలీ సంబురాలు
- మనువడితో సెలబ్రేట్ చేసుకున్న రేవంత్ రెడ్డి
- వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు

హైదరాబాద్,మార్చి25 (వెలుతురు): తెలుగు రాష్ట్రాల్లో హెూలీ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు రంగుల జడిలో తడిసిపోతున్నారు. యువతీ యువ కులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు. ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసి పోయారు. ఇక హెూలీ పండుగను పురస్కరించు కుని తెలంగాణ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హెూలీ పండుగను జరుపుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వంలో 'ప్రజా పాలన'లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సెలబ్రేషన్స్ లో భాగంగా సీఎం రేవంత్ మనవడితో కలిసి సరదాగా జరుపుకున్నారు. సంబురాల్లో సీఎం సతీమణి కూడా ఉన్నారు. ప్రస్తుతం రేవంత్ హెూలీ ఫొటోలు వైరల్‌గా మారాయి.ప్రతినిత్యం అధికారిక కార్యక్రమాలు, రివ్యూలు, మీటింగ్స్ తో బిజీగా ఉండే ముఖ్యమంత్రి హెూలీ సంబురాలను ఇలా జరుపుకున్నారు. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేస్తున్నారు. యువకులు, వృద్ధులు, పేదలు, ధనవంతులు అందరూ కలిసి పండుగ చేసుకుంటున్నారు. కాగా.. హెూలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్



కుమార్ కరీంనగర్ లో ఈరోజు హెూలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హెూలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హెూలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి మిగతా.. 2లో



## ఏ రైతును చూసినా.. ఆవేదన, కన్నీళ్లే

- కేసీఆర్ హయాంలో ఒక్కగుంట కూడా ఎండలేదు
- రైతులను కనీసం పట్టించుకునే నాథుడే లేడు
- ప్రజా సమస్యలను పక్కదారి పట్టించారు
- కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోంది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

వరంగల్,మార్చి25 (వెలుతురు): కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పక్క దారి పట్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లాలో పర్యటన చేసినప్పుడు రైతుల కళ్లల్లో ఆవేదన.. కన్నీళ్లు చూశామని తెలిపారు. సత్తమ్మ అనే మహిళ నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు పడలేదని.. పైగా నాలుగు లక్షల రూపాయలు అప్పు అప్పు అయినట్లుగా ఆమె చెప్పిందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో అయితే ఒక్క గుంట కూడా ఎండ లేదని గుర్తుచేశారు. ఇప్పుడు కనీసం మిగతా.. 2లో

# ఘనంగా హోలీ సంబురాలు

(మొదటి పేజీ తరువాయి)

రంగులు పూస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. హోలీ ఆడిన తర్వాత స్నానం చేసేందుకు వార్ధా నదికి వెళ్లిన నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లిలో ఈ ఘటన జరిగింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. యువకుల మృతదేహాలను గుర్తించారు. నలుగురు యువకులు కౌటాల మండలం నదిమాబాద్‌కు చెందిన సంతోష్, ప్రవీణ్, కమలాకర్, సాయిగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం కౌటాల ఆస్పత్రికి తరలించారు.ఇటు నారాయణపేట జిల్లా కేంద్రంలోని గోపాల్ పేట వీధిలో మినీ వాటర్ ట్యాంక్ కూలింది. ఈ ఘటనలో బాలిక చనిపోయింది. రాత్రి కామదహనం సందర్భంగా వేసిన మంటలకు పక్కనే ఉన్న మినీ వాటర్ ట్యాంక్ వేడెక్కి కూలడంతో బాలిక ప్రణతి చనిపోయింది. మరో ఇద్దరికి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లిలోనూ విషాదం చోటుచేసుకుంది. నందుపల్లికి చెందిన జగన్, సురేష్ హోలీ అడి స్నానం చేసేందుకు వెళ్లి పెద్ద చెరువులో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు దగ్గరికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో జగన్, సురేష్ మృతదేహాలను వెలికి తీయించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న మహేశ్వరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హోలీ వేడుకల్లో భాగంగా స్నేహితులతో కలిసి విశాఖ ఆర్కే బీచ్‌కు వచ్చిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. వెంటనే అప్రమత్తమైన లైఫ్ గార్డ్స్ ఆ ఇద్దరిని కాపాడి ఆస్పత్రికి తరలించారు. యువకులు కౌశిక్, బషీర్‌గా గుర్తించారు.

# కేజ్రీవాల్‌కు రూ. 133 కోట్ల ఇచ్చాం

మొదటిపేజీ తరువాయి..

ఈడీ ప్రశ్నించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ కుంభకోణంలో దాదాపు 170 ఫోన్లు మిస్ అయ్యాయని, కేజ్రీవాల్ వినియోగిస్తున్న చరవాణి 171వ ఫోన్ అని ఈడీ వర్గాలు చెబుతున్నమాట. ఈ కేసుకు సంబంధించి 17 ఫోన్లలో డేటాను ట్రేస్ చేసినట్టు తెలుస్తోంది. మొత్తానికి లిక్కర్ కేసు గురించి రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. మరోవైపు కేజ్రీవాల్‌ను చూసి ప్రధాని నరేంద్రమోదీ భయపడుతున్నారని శివసేన ఉద్ధవ్ వర్గానికి ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. జైలు నుంచే విధులు నిర్వహించడంతో బీజేపీకి ఆయన మరింత ప్రమాదకరంగా మారారని చెప్పారు. ప్రజలకు ఆయన చెప్పేది వినటమేకాదు, మద్దతుగా వస్తారని మనసులోని మాట బయటపెట్టారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ జైలుకు వెళ్లిన నాయకులు తిరిగి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు సంజయ్‌రౌత్.

# ఆరో జాబితా విడుదల చేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ,మార్చి25(వెలుతురు):** మరికొద్ది రోజుల్లో జరగబోయే లోక్ సభ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థుల ప్రకటనలో బిజీగా మారాయి. ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి ఓ వైపు.. మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ మరోవైపు పావులు కదుపుతున్నాయి. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల ఆరో జాబితా విడుదల చేసింది. ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి ఓ వైపు.. మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ మరోవైపు పావులు కదుపుతున్నాయి. ఈ పరిణామాల మధ్య అభ్యర్థుల ప్రకటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్య నేతలు, సీనియర్ నేతలు, కొత్త నేతలు ఇలా అన్ని వర్గాలను బేస్ చేసుకుని క్యాండేట్స్ లిస్ట్ రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కూడిన ఆరో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో రాజస్థాన్‌కు నలుగురు, తమిళనాడుకు ఒకరిని ప్రకటించారు.రాజస్థాన్‌లోని అజ్మీర్ స్థానం నుంచి రామచంద్ర చౌదరి, రాజ్‌సమండ్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి డాక్టర్ దామోదర్ గుర్జర్, కోట నుంచి ప్రహ్లాద్ గుంజాల్‌లు బరిలో నిలిచారు. వీరితో పాటు తమిళనాడులోని తిరునల్వేలి లోక్‌సభ స్థానం నుంచి న్యాయవాది సి.రాబర్ట్ బ్రూస్‌కు టికెట్ ఇచ్చారు. కాగా ఆదివారం నే కాంగ్రెస్ అభ్యర్థుల ఐదో జాబితాను విడుదల చేసింది.

# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**వేములవాడ,మార్చి25(వెలుతురు):** రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం సందర్భంగా భారీగా భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారికి కోడె మొక్కలు చెల్లిస్తున్న భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతుండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవాళ హోలీ పండుగ సెలవు దినం కావడంతో.. భక్తుల రద్దీ పెరిగిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.ఆదివారం) రాజన్న ఆలయానకిఇ భక్తులు అధిక సంఖ్యంలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతం అంతా కోలాహలంగా మరింది. ఆలయ పరిసరాలన్నీ భక్తుల శివనామస్మరణతో మారు మ్రోగాయి. రాజన్న భక్తులు ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు తర మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి రోజు వేములవాడ ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే భక్తులు వేల సంఖ్యలో రాస్తుండటంతో ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎటువంట అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఇవాళ హోలీ పండుగ సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు చెబుతున్నారు.

# 19 కోట్ల విలువైన కొకైన్ పట్టివేత

## ముంబై ఎయిర్‌పోర్టులో మహిళ అరెస్టు

**ముంబై,మార్చి25(వెలుతురు):** ముంబై ఎయిర్ పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. 1979 గ్రాముల కొకైన్ ను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సియెర్రా లియోన్ కు చెందిన ఓ మహిళా ఎయిర్ పోర్టులో కొకైన్ తీసుకొస్తూ దొరికిపోయింది. ఈ కొకైన్ విలువ రూ. 19 కోట్ల 79 లక్షలు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. కెన్యాలోని నైరోబీ నుంచి సదరు మహిళ ముంబై వచ్చారు. ఆమె వద్ద డ్రగ్స్ ఉన్నాయని అధికారులకు ముందే సమాచారం అందింది. ఈ క్రమంలోనే విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహించారు. ఆమెను కస్టడీలోకి తీసుకున్నారు. ఆ మహిళ వద్ద ఉన్న షూ, షాంపూ, మాయిశ్చరైజర్ బాటిల్స్ అడుగును వైట్ పౌడర్ ఉందని అధికారులు గుర్తించారు. ఎయిర్ పోర్టులో అధికారుల తనిఖీల్లో గుర్తించిన పౌడర్ ను పరీక్షించారు. అది కొకైన్ అని తేలింది. దీంతో నైరోబీ నుంచి వచ్చిన మహిళను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమె జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. డ్రగ్స్ అక్రమ రవాణాపై విచారణ చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# రాడిసన్ బ్లూ కేసు

## తప్పుడు వార్తలు రాసిన వారిపై దావా

**హైదరాబాద్,మార్చి25(వెలుతురు):** రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన డ్రగ్స్ కేసులో తప్పుడు వార్తలు ప్రసారం చేసిన 16 మీడియా సంస్థలకు రాజేంద్ర ప్రసాద్ పాకాల లీగల్ నోటీసులు పంపారు. ఒక్కో మీడియా సంస్థపైన రూ. 10 కోట్ల దావా.. మొత్తంగా రూ. 160 కోట్లకు దావా వేశారు పాకాల. రాడిసన్ బ్లూ హోటల్లో జరిగిన డ్రగ్స్ దందాలో సూత్రధారి రాజేందప్రసాద్ పాకాల అని పలు మీడియా సంస్థల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో తన మీద అనవసర వార్తలు రాశారని మీడియా సంస్థలకు లీగల్ నోటీసులు పంపారు.




అసత్య కథనాలతో తన పరువుకు భంగం కలిగించారని పాకాల రాజేందప్రసాద్ నోటీసుల్లో తెలిపారు. ఒక్కో మీడియా సంస్థపై రూ.10 కోట్ల దావా చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. తప్పుడు కథనాలను వారంలోగా ఆన్‌లైన్‌లో నుంచి తొలగించాలని ఆదేశించారు. ఆయా మీడియాసంస్థలతోపాటు గూగుల్ ఇండియా, యూట్యూబ్ సంస్థలకు రాజేందప్రసాద్ నోటీసులు పంపారు. ఉద్దేశపూర్వకంగా తన పరువు నష్టం కలిగించారని, తాను అనుభవించిన మానసిక వేదనకు పరిహారం చెల్లించాలని నోటీసుల్లో డిమాండ్ చేశారు. తనకు ఆయా సంస్థలు క్షమాపణ కూడా చెప్పాలని కోరారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభాకర్‌రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారని తెలుస్తోంది. ఆ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావుకు మధ్య జరిగిన సంభాషణ ఇప్పుడు లీక్ అయ్యింది. 'ఇప్పుడు ప్రభుత్వం చెబితే మీరు ఎలా పనిచేస్తున్నారో అప్పుడు మేం కూడా ప్రభుత్వం చెబితే పనిచేశాం. ఎంతైనా మనం పోలీసులం.. మనం.. మనం ఒకటి. మా ఇళ్లల్లో ఎందుకు సోదాలు చేస్తున్నారు..?' అని సదరు ఉన్నతాధికారిని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. దీంతో ఆయన చెప్పిన మాటలన్నీ విన్న ఆ ఉన్నతాధికారి.. 'మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే అధికారిక మెయిల్‌కు పూర్తిగా సమాధానం రాసి పంపండి' అని బదులిచ్చారు. దీనికి స్పందించని ప్రభాకర్ రావు ఫోన్ చేయడం గమనార్హం. కాగా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన తర్వాత.. తిన్నగా ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిగ్గు తేలింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నారు. విపక్ష నేతలు, అధికారులు, ఇతరుల ఫోన్లను అనధికారికంగా ట్యాపింగ్ చేయడానికి ప్రభాకర్‌రావు ఆదేశాలే కారణమని భుజంగరావు, తిరుపతన్న వాంగ్మూలమిచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనక బీఆర్‌ఎస్‌కు చెందిన ఓ కీలక నేత ఉన్నట్లు విచారణలో తేలిపోయింది. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు కీలక నిందితులు విచారణలో చెప్పిన పేరు ప్రభాకర్‌రావు. ఆయన ఆదేశాలతో విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. ప్రభాకర్‌రావు కూడా పాత్రధారి అని దర్యాప్తు అధికారులు ఖరారు చేశారు. సూత్రధారులు ఎవరనేది తెలియాలంటే ప్రభాకర్‌రెడ్డి అరెస్టు కావాల్సిందేనని చెబుతున్నారు. ఆయనను విచారిస్తే ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ల ట్యాపింగ్ చేశారో స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ప్రధాన సూత్రధారులకు వ్యతిరేకంగా కేసు బలంగా ఉండాలంటే ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకమని న్యాయనిపుణులు చెబుతున్నారు.

# హైదరాబాద్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్

(మొదటి పేజీ తరువాయి)

సమతూకం పాటించేది బీఆర్‌ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం కల్పించారు. బీసీలకు 6 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించారు. బీసీల్లోనూ మున్నూరుకాపులకు రెండు (జహీరాబాద్, నిజామాబాద్) పార్లమెంట్ స్థానాలు కేటాయించగా, చేవెళ్ల స్థానాన్ని ముదిరాజ్‌లకు, సికింద్రాబాద్‌ను గౌడ సామాజికవర్గానికి, భువనగిరి, హైదరాబాద్ స్థానాలను యాదవులకు కేటాయించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు. వెలమ, కమ్మ సామాజిక వర్గానికి ఒక్కో సీటును కేటాయించారు. రిజర్వ్ స్థానాల్లోనూ సమాన అవకాశాలు కల్పించారు. ఎస్టీల్లో ఆదివాసీ, మైదాన గిరిజనులకు సమానంగా సీట్లు ఇచ్చారు. ఆదిలాబాద్ స్థానాన్ని ఆదివాసీ గోండు గిరిజనులకు కేటాయించగా, మహబూబాబాద్ స్థానాన్ని మైదాన ప్రాంత గిరిజన లంబాడా గిరిజనులకు కేటాయించటం విశేషం. ఎస్సీ నియోజకవర్గాల్లో రెండు స్థానాలను మాదిగ (నాగర్‌కర్నూల్, వరంగల్)లకు, పెద్దపల్లి లోక్‌సభ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు. బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థుల జాబితాలో ఆదిలాబాద్– ఆత్రం సక్కు,మల్కాజిగిరి– రాగిడి లక్ష్మారెడ్డి,ఖమ్మం–నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్– మాలోత్ కవిత,కరీంనగర్– బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి– కొప్పుల ఈశ్వర్, మహబూబ్‌నగర్– మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల– కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్– కడియం కావ్య, జహీరాబాద్– గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్– బాజిరెడ్డి గోవర్ధన్, సికింద్రాబాద్– పద్మారావుగౌడ్, నాగర్‌కర్నూల్– ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, భువనగిరి– క్యామ మల్లేశ్, నల్లగొండ– కంచర్ల కృష్ణారెడ్డి

మెదక్– వెంకట్రామిరెడ్డి, హైదరాబాద్– గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లను ఖరారు చేశారు.

# ఏ రైతును చూసినా.. ఆవేదన, కన్నీళ్లే

(మొదటి పేజీ తరువాయి)

పట్టించుకునే నాథుడే లేడని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.మరో వైపు రైతు బంధు రాకపోవడం, కరెంట్ సరిగ్గా లేక మోటార్లు కాలిపోతుంటే కూడా పట్టించుకుని నాథుడే లేరన్నారు. ఇంకోవైపు వడగండ్ల వానతో తీవ్రమైన పంట నష్టం జరిగిందని తెలిపారు. దాదాపు 20 లక్షల ఎకరాలు పంట నష్టం జరిగినట్టు తెలుస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో అంచనా వేయడానికి, పరిశీలన చేయడానికి కూడా ముఖ్యమంత్రికి, మంత్రులు సమయమే లేదా? అని ప్రశ్నించారు. జిల్లా అధికారులనైనా పంపించి పరిశీలన చేయించాలని డిమాండ్ చేశారు. పైగా మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు బ్యాంకర్ల వేధింపులు కూడా ఎక్కువయ్యాయన్నారు. సంగారెడ్డి జిల్లాలో రైతులకు బ్యాంకులు నోటీసులు పంపి లోన్ కడతారా? లేదా? అని ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాణస్వీకారం చేయగానే రుణమాఫీ చేస్తామని.. అది కూడా డిసెంబర్ 9నే చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తుచేశారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పుకొచ్చారు.

ఒక్క హామీపై కూడా కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకోలేదని విమర్శిం చారు. ఇక ఆరు గ్యారంటీలపై కూడా ప్రజలకు నమ్మకం లేదన్నారు. అధికారంలోకి రాగానే హామీలు అమలు చేస్తామని చెప్పి.. ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడుగుతారని నిలదీశారు. ముఖ్యమంత్రికి ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవడానికి.. వాళ్ల ఇళ్లకు వెళ్లడానికి సమయం ఉందని కానీ.. రైతుల సమస్యలను పట్టించుకోవడానికి లేదా? అని ప్రశ్నించారు. రైతుల పక్షాన బీఆర్‌ఎస్ పోరాటం చేస్తోందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కారం చేయకపోతే రాష్ట్రంలోని లక్షలాది రైతులతో కలిసి సచివాలయం ముట్టడి చేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కేజ్రీవాల్‌కు రూ. 133 కోట్ల ఇచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

ఈడీ ప్రశ్నించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ కుంభకోణంలో దాదాపు 170 ఫోన్లు మిస్ అయ్యాయని, కేజ్రీవాల్ వినియోగిస్తున్న చరవాణి 171వ ఫోన్ అని ఈడీ వర్గాలు చెబుతున్నమాట. ఈ కేసుకు సంబంధించి 17 ఫోన్లలో డేటాను ట్రేస్ చేసినట్టు తెలుస్తోంది. మొత్తానికి లిక్కర్ కేసు గురించి రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. మరోవైపు కేజ్రీవాల్‌ను చూసి ప్రధాని నరేంద్రమోదీ భయపడుతున్నారని శివసేన ఉద్ధవ్ వర్గానికి ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు.

జైలు నుంచే విధులు నిర్వహించడంతో బీజేపీకి ఆయన మరింత ప్రమాదకరంగా మారారని చెప్పారు. ప్రజలకు ఆయన చెప్పేది వినటమేకాదు, మద్దతుగా వస్తారని మనసులోని మాట బయటపెట్టారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ జైలుకు వెళ్లిన నాయకులు తిరిగి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు సంజయ్‌రౌత్.

# భూటాన్ రాజకుటుంబీకులతో ప్రధాని డిన్నర్

**భూటాన్,మార్చి25(వెలుతురు):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత రెండు రోజుల క్రితం భూటాన్ లో పర్యటించారు. అక్కడ దేశ ప్రధాని, రాజు ఆతిథ్యం స్వీకరించారు. అయితే తాజాగా భూటాన్ రాజకుటుంబీకులతో గడిపిన ప్రైవేట్ డిన్నర్ ఫోటోలు ఇప్పుడు వైరల్?గా మారాయి.ఈ ఫోటోలలో ప్రధాని మోదీకి భూటాన్ రాజు లింగానా ప్యాలెస్ లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అక్కడ రాజ ధర్మపత్నితోపాటు వారి పిల్లలు ఉన్నారు. ఆ పిల్లలతో మోదీ సరదాగా ఆడుతూ, మాట్లాడినట్లు ఈ చిత్రాల్లో కనిపిస్తోంది.భూటాన్ రాజు పిల్లలు కూడా ప్రధాని మోదీని తమ కుటుంబ సభ్యుల్లో ఒకరుగా భావించి చాలా సరదాగా గడుపుతూ కనిపించారు. దీనికంటే ముందు ఆక్కడి ప్రధాని మోదీకి స్వాగతం పలకడం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం నరేంద్ర మోదీ మనసుకు హత్తుకున్నాయి.అందుకే ఈ దేశాన్ని విడిచి స్వదేశానికి పయనమయ్యే క్రమంలో తన ట్విట్టర్ వేదికగా కొన్ని కీలక విషయాలను పంచుకున్నారు. భూటాన్ పర్యటన తనకు చాలా ప్రత్యేకత అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ పర్యటన ద్వారా ఇరుదేశాల ద్వైపాక్షికత మరింత మెరుగుపడిందని తెలిపారు.ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయం కట్టిపడేసిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అయితే ఈ పర్యటనలో ఒక అద్భుతం ఆవిష్కృతం అయింది. మోదీకి భూటాన్ రాజు



అత్యున్నత పౌర పురస్కారం అందించారు. ఇలా భూటాన్ అవార్డును పొందడం మన దేశం తొలిసారి. అలాగే ఈ పురస్కారం అందుకున్న తొలి విదేశీ పౌరునిగా మోదీ చరిత్రపుటల్లో నిలిచారు.

# పార్లమెంట్‌కు మాజీ సిఎం కిరణ్ కుమార్

## మాజీ బిజెపి అధ్యక్షుడు సోముకు దక్కని ఊరట


## వరంగల్ స్థానంలో సీటు సంపాదించిన ఆరూరి


**న్యూఢిల్లీ,మార్చి25(వెలుతురు):** లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఐదో జాబితాను బీజేపీ అధిష్టానం ఆదివారం రాత్రి విడుదల చేసిన జాఇతాలో మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. రాజంపేట నుంచి ఆయన పోటీ చేస్తారు. అలాగే బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి రాజమహేంద్రవరం నుంచి పోటీ పడతారు. ఇక్కడి నుంచి సీటు ఆశించిన మాజీ పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు నిరాశే మిగిలింది. ఏపీలో టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా బీజేపీకి 6 లోక్ సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. ఈ క్రమంలో రాష్ట్రం నుంచి పోటీ చేసే ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. తెలంగాణలోని రెండు ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. రాజమహేంద్రవరం – పురంధేశ్వరి, అనకాపల్లి – సీఎం రమేశ్, అరకు – కొత్తపల్లి గీత, రాజంపేట – కిరణ్ కుమార్ రెడ్డి, తిరుపతి (ఎస్సీ) – వరప్రసాద్, నరసాపురం – శ్రీనివాస్ వర్మకు కేటాయించారు. తెలంగాణలో 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. వరంగల్ (ఎస్సీ) స్థానానికి ఆరూరి రమేష్, ఖమ్మం నుంచి తాండ్ర వినోద్ రావుకు టికెట్లు కేటాయించారు. ఎట్టకేలకు ఆరూరి రమేశ్ సీటు దక్కించుకున్నారు. కమ్మంలో జలగం ప్రసాదరావు టిక్కెట్ ఆశించారు. మరోవైపు నామా నాగేశ్వర రావు పార్టీలో చేరుతారని, ఆయనకు టిక్కెట్ కేటాయిస్తారని భావించారు.

# మొండివైఖరి వదిలేసి భారత్‌తో చర్చలు జరపండి!

## మాల్దీవుల మాజీ ప్రెసిడెంట్ సోలిహ్ సూచన

**న్యూఢిల్లీ,మార్చి25(వెలుతురు):** మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు దేశ రుణ పునర్నిర్మాణాన్ని పరిశీలిస్తున్నట్లు మీడియా నివేదికలను తాను చూశానని మాజీ ప్రెసిడెంట్ సోలిహ్ అన్నారు. దీనిపై భారత్‌తో





మాట్లాడాలనుకుంటున్నాను.. అయితే ఆర్థిక సవాళ్లు భారతదేశం అప్పుల వల్ల కాదన్నారు. మాల్దీవులు చైనాకు 18 బిలియన్ల మాల్దీవుల రుఫియా రుణాన్ని కలిగి ఉంది.. భారతదేశానికి 8 బిలియన్ల MVR రుణాన్ని కలిగి ఉంది అని తెలిపారు. దానిని తిరిగి చెల్లించే కాలం కూడా 25 సంవత్సరాలు అని చెప్పారు. అయితే, మా పొరుగు దేశం ( భారత్ ) సహాయం చేస్తారని నాకు నమ్మకం ఉంది.. మనం మొండి వైఖరిని అవలంబించడం మానేసి వారితో మాట్లాడటం ప్రారంభించాలని ముయిజ్జుని సోలిహే కోరారు.మాకు సహాయం చేసే అనేక పార్టీలు ఉన్నాయి.. కానీ ముయిజ్జు రాజీ పడటానికి ఇష్టపడడు అని సోలిహే తెలిపారు. ముయిజ్జు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవాలి అని పేర్కొన్నారు. ఎండీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను ఈ సర్కార్ మళ్లీ ప్రారంభించి ప్రజలను మోసం చేస్తోందని మాజీ రాష్ట్రపతి అన్నారు. ఆ అబద్ధాన్ని కప్పిపుచ్చేందుకే ప్రస్తుత మంత్రి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలోనూ.. ఆ తర్వాత భారత్‌పై విమర్శలు చేయడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి.. మానవతా, వైద్య తరలింపు కోసం ఉపయోగించే మాల్దీవులలోని మూడు విమానయాన స్థావరాలలో మోహరించిన 88 మంది భారతీయ సైనిక సిబ్బందిని మే 10 నాటికి పూర్తిగా ఉపసంహరించుకోవాలని ప్రెసిడెంట్ ముయిజ్జు డిమాండ్ చేశారు అనే విషయాన్ని సోలిహే గుర్తు చేశారు.ఇక, ఇప్పటికే 26 మంది భారతీయ సైనిక సిబ్బందితో కూడిన మొదటి బృందం మాల్దీవులను విడిచి పెట్టింది అని మాజీ అధ్యక్షుడు సోలిహే తెలిపారు. వారి స్థానంలో స్థానిక సైనికేతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అయితే, మాల్దీవులకు భారతదేశం అత్యంత సన్నిహిత మిత్రదేశంగా ఉంటుందని ముయిజ్జు చెప్పారు.. ఏప్రిల్ 21వ తేదీన మాల్దీవుల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ముందు భారత్‌తో సయోధ్యకు సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలు బయటకు వచ్చాయి.

# రైతులకు అండగా ఉంటాం

## బిఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదన్న అర్వింద్

**నిజామాబాద్,మార్చి25(వెలుతురు):** పసుపు రైతులకు మేలు చేసేది కేవలం బిజెపి మాత్రమేనని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ మాయమాటలతో రైతులను మోసం చేయడంతో పాటు మద్దతు ధరల విషయంలో చేతులెత్తేసారని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించడంలో కెసిఆర్‌కు ఏనాడూ చిత్తశుద్ధి లేదని అన్నారు. రైతులకు



అండగా ప్రధాని నిలిచారని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు హామీని నిలుపుకున్నామని వారికి తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. బిఆర్‌ఎస్‌ను నమ్ముకుంటే ఏమీ జరగదని తేలిపోయిందన్నారు. తెలంగాణలో రైతులను మోసం చేయడంలో కెసిఆర్‌ను మించిన నేత లేరన్నారు. అందుకే ఎమ్మెల్సీ కవితకు బిజెపికి మంచి గుణపాఠం చెప్పారని అన్నారు. ఆమె లిక్ర్ కేసులో ఇరుక్కుని రాష్ట్ర ప్రజల గౌరవం తీసిందన్నారు. ఇది తెలంగాణ ప్రజలకు అవమానం జరిగిన వ్యవహారంగా చూడాలన్నారు. రైతులకు మేలు చేసే విధంగా మోడీ నిరంతరం ఆలోచిస్తారని తెలిపారు. పసుపు రైతుల మేలు కోసం, గిట్టుబాటు ధర కోసం పసుపును తెలంగాణ బ్రాండ్ పేరుతో ప్రమోట్ చేసిన ఘనత బిజెపిదని అన్నారు. కొనుగోలు చేసిన పసుపును దేశవ్యాప్తంగా ఎగుమతి చేసే ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు.

## భాజాపా మండల
# నూతన కార్యవర్గం ఎన్నిక

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల నూతన కార్యవర్గాన్ని మండల పార్టీ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా కుకుడాల మహేందర్ రెడ్డి, గొల్లూరి యాదగిరి సాగర్, ఆరుట్ల వెంకటేష్ యాదవ్,
సంపతి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బండమీది కిరణ్, కొర్ర శంకర్ నాయక్,కార్యదర్శులుగా చిలుకూరి శ్రీనివాస్,బూస శ్రీనివాస్ గుప్తా, సురపల్లి సరిత జవహర్, జక్కర్తి నరసింహ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షుడుగా ఉష్కాగుల గిరిబాబు గౌడ్ ప్రధాన కార్యదర్శిగా గూడూరు మంజునాథరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా చెరుపెల్లి శ్రీదేవి శ్రీను,గిరిజన మోర్చా అధ్యక్షుడిగా ఆంబోతు హతీరామ్ నాయక్ లను నియమించారు.



## కరీంనగర్‌లో అంబరాన్నంటిన
# హోలీ సంబరాలు...

**కరీంనగర్, వెలుతురు మార్చ్ 25:**
హోలీ రంగేళి రంగురంగుల పండుగ వెదజల్లే హోలీ పండుగ రాంనగర్లో చిన్నారులు ఆనందం రంగురంగుల కలర్స్ చల్లుకుంటూ చేపట్టిన సంబరాలు అంబరాన్నంటాయి



హోలీ హోలీ పండుగ ప్రతి ఇంట ఆనందాన్ని పండించాలని ప్రత్యేక సంబరాల్లో చిన్నారులు పెద్దలు కుటుంబ సభ్యులతో సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంతిని డిప్యూటీ తాసిల్దార్ వారి సతీమణి ఉమాదేవి కాలనీవాసులు కుంట సంపత్ మనోహర్ శ్రీ హర్ష అచ్యుత్ రుద్రా జున్ను చోటు దన్ను మనిరుద్ లక్కీ శ్రేష్ట అమ్ములు చిక్కి చాణిక్యం మాధవి భారతి మమత స్వప్న తదితరులు పాల్గొన్నారు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 25:** సోమవారం రోజున హోలీ పండుగ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని మిల్క్ డే పార్క్ లో వర్కర్స్‌తో కలిసి హోలీ ఆడడం జరిగింది.




**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వెలుతురు మార్చి 25:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో హోలీ సంబరాల్లో సరదాగా పాల్గొని సందడి చేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులు..

## హిమాచల్‌లో విరిగిపడిన కొండచరియలు

**ఉనా,మార్చి25(వెలుతురు):** హోలీ పర్వదినాన హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఇక్కడ హోలా మొహల్లాలో కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. మరోవైపు మరో ఏడుగురు గాయపడ్డారు. ఉనా జిల్లా అంబ్ సబ్ డివిజన్‌లోని మేడిలో హోలీకి సంబంధించి హోలా మొహల్లా జరుగుతోంది. గాయపడిన వారిని ఉనా ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టారు.హోలీ రోజున సోమవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో అంబ్‌లోని మేడి మేళా సెక్టార్ నంబర్ 5లోని చరణ్ గంగా వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇంతలో అకస్మాత్తుగా కొండపై నుంచి రాళ్లు పడటం మొదలైంది. పర్వతం నుండి రాళ్లు పడటం చూసి భక్తుల మధ్య తొక్కిసలాట జరగడంతో పాటు చరణ్ గంగలో స్నానం చేస్తున్న తొమ్మిది మంది భక్తులు గాయపడ్డారు. క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించగా అందులో ఇద్దరు భక్తులు మృతి చెందారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఉనా ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.





# “బండి” హోలీ ధూంధాం...

**మోటారు‘బండి’ఎక్కి.. గల్లీగల్లీ తిరుగుతూ..**

**చిన్నారులతో ఆడుతూ.. పెద్దలకు రంగులు పూస్తూ**

**హోలీ సంబురాల్లో మునిగితేలిన బండి సంజయ్**

**పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు, కూలీలతో హోలీ సంబురాలు**

**కరీంనగర్ వెలుతురు మార్చి 25:**
హోలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో సోమవారం రోజున హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు.

ఇక చిన్నారులు, స్కూల్ విద్యార్థులతో హులీ వేడుకల్లో మునిగితేలారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులకు సైతం రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ హిందూ బంధువులం దరికీ హోలీ పర్వదిన శుభకాంక్షలు తెలిపారు. హిందూ ధర్మంలో ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుందన్నారు. రంగు రంగులతో జరుపుకునే ఈ హోలీ పండుగ పిల్లలు, పెద్దలుసహా ప్రతి ఒక్కరి జీవితం సుఖ సంతోషాలతో రంగులమయం కావాలని, కొత్త ఆనందాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.








# ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?

**హిందూ పండుగలను ప్రశాంతంగా జరుపుకునే స్వేచ్ఛ లేదా?**

**దాడికి గురైన వాళ్లపైనే పోలీసులు లాఠీఛార్జీ చేస్తారా?**

**తక్షణమే బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**చెంగిచర్ల ఘటనపై సర్కార్ తీరును తప్పు పట్టిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

**మా సహనాన్ని పరికితనంగా భావిస్తే ఖబడ్దార్... అంటూ హెచ్చరిక**

**కరీంనగర్ వెలుతురు మార్చి 25:**
మేడ్చల్ జిల్లా చెంగిచర్ల ప్రాంతంలో ఎస్టీ సామాజికవర్గ మహిళలపై రజాకార్ల వారసులు, సంఘ విద్రోహ, దేశ విచ్ఛిన్నరక శక్తుల దాడిని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. “ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా? ఎమర్జెన్సీ సమయంలో ఇందిరమ్మ రాజ్యాన్ని చవి చూపిస్తున్నారా?... కేసీఆర్ పాలనలో రాజకార్ల అరాచకాలను చూపించారు...మీరు ఎమర్జెన్సీ టైంటో ఇందిరమ్మ పాలనను చూపించాలనుకుంటున్నారా?”అని ప్రశ్నించారు. సోమవారం రోజున సాయంత్రం కరీంనగర్ లో బండి సంజయ్ చెంగిచర్ల ఘటనను ఖండిస్తూ మీడియాకు వీడియోను విడుదల చేశారు.... ఏమన్నారంటే...

“హోలీ పండుగలో భాగంగా హిందువులంతా కాముడిని దహనం చేయడం సంప్రదాయం. చంగిచర్లలో ఎస్టీ సామాజిక ప్రజలు కాముడి దహన కార్యక్రమంలో భాగస్వాములై భక్తిపాటలతో నిమగ్నమైన సందర్భంగా ఒక వర్గానికి చెందిన కొందరు గూండాలు దాడి చేయడం దుర్మార్గం. మహిళలనే ఇంగిత జానం లేకుండా నిర్లజ్జగా దాడి చేశారు., సౌండ్



బాక్సులను ధ్వంసం చేశారు. దాదాపు 5 వందల మంది గూండాలు మూకుమ్మడిగా దాడి చేయడం సిగ్గు చేటు. ఈ దాడిలో రూప అనే మహిళ తీవ్రంగా గాయపడి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. మరో మహిళ తీవ్రంగా గాయపడింది.

హిందువులపై దాడులు చేసిన వాళ్లను పోలీసులు వదిలేసి.. తిరిగి దాడులకు గురైన వాళ్లపైనే లాఠీఛార్జ్ చేస్తారా? అట్లా చేస్తేనే శాంతి భద్రతలు కంట్రోల్ అవుతాయనుకుంటున్నారా? ఇది కరెక్ట్ కాదు.. మేం చట్టాలను గౌరవించేవాళ్లం. మా ప్రశాంతతను అడ్డుకోవాలనుకుంటే తీవ్ర పరిణామాలుంటాయి. గతంలో కేసీఆర్ రజాకార్ల పాలనను చూపిస్తే... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎమర్జెన్సీ సమయంలో ఇందిరమ్మ రాజ్యం ఎట్లుందో ప్రజలకు చవి చూపించాలనుకుంటున్నారా? అసలు నేనడుగుతున్నా... ఈ పండుగ చేసుకుంటే వాళ్లకు వచ్చిన ఇబ్బందేమిటి? పోలీసులెందుకు పట్టించుకోవడం లేదు. దాడి వాళ్లు చేస్తే... వాళ్లపై చర్య తీసుకోకుండా... మహిళలను కంట్రోల్ చేస్తారా? లాఠీ చార్జ్ చేసి గాయపరుస్తారా?

రంజాన్ పర్వదినం సందర్భంగా విధులు నిర్వహించే ముస్లింలకు తొందరగా ఇంటికి వెళ్లే అవకాశాన్ని కల్పించారు. ఈ పండుగ సమయంలో గంట గంటకు నమాజ్ చేస్తూ సౌండ్ పెట్టుకుంటున్నారు? కానీ మేం అభ్యంతరం చెప్పలేదు. కానీ మా అయ్యప్ప స్వాముల దీక్షకు, భవానీ, అంజన్న, శివ మాల ధరించే భక్తులకు ఎలాంటి మినహాయింపు ఎందుకివ్వరు? ఈ విషయాన్ని ప్రస్తావిస్తే మాపై మాతతత్వ వాదులని ముద్ర వేస్తారా?

పైగా కుహనా లౌకిక శక్తులు అరాచకాలు సృష్టిస్తుంటే ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారు? వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇది మంచి పద్దతి కాదు... అన్ని వర్గాలను సమానంగా చూడాలి. కానీ ఓట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారు... మేం ప్రశాంత వాతావరణం కోరుకుంటున్నాం... మా సహనాన్ని చేతకాని భావిస్తే ఖబడ్దార్... మహిళలపై దాడులు చేసినందుకు తీవ్ర పరిణామాలను ఎదుర్కొక తప్పదు.. లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్పేందుకు హిందూ సమాజం సిద్ధంగా ఉంది.

కాంగ్రెస్ పార్టీ ఇలాంటి పరిస్థితిని కోరుకుంటే బీఆర్ఎస్ ను ప్రజలు ఏ విధంగా బొంద పెట్టారో... కాంగ్రెస్ కు అదే గతి పడుతుందని హెచ్చరిస్తున్నాం..తక్షణమే చెంగిచర్ల ఘటనకు బాధ్యులైన దుండుగలపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. కఠినంగా శిక్షించాలి.

## భా.జ.పా. చౌటుప్పల మండలం అంకిరెడ్డిగూడెం 28వ నూతన బూత్ కమిటీ ఎన్నిక

**చౌటుప్పల్ మండలం వెలుతురు మార్చి 25:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ 28వ బూత్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి భువనగిరి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్యగౌడ్, మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పర్నే శ్రీను రెడ్డి, పాల్గొన్నారు, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీ గారిని మూడవసారి ప్రధానమంత్రిగా చేయడం కోసం మన మండలంలోని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారిని అఖండ మెజార్టీతో మోడీ గారికి మద్దతుగా పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి, నూతన కమిటీని వేయడం జరిగింది.
28 వ బూత్ అధ్యక్షులు: పాలెం వెంకటేష్
ప్రధాన కార్యదర్శి: ఓర్సు రాజు. ఉపాధ్యక్షులు గా కాకులారం శ్రీకాంత్ రెడ్డి. బత్తుల మహేష్ గౌడ్. కార్యదర్సులు గా వలందాసు



మహేష్ గౌడ్. సప్పిడి లింగారెడ్డి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండలం నాయకులు మిర్యాల రవి కాకులారం మల్లారెడ్డి పర్నే రామచంద్ర రెడ్డి గిరిజ బాలరాజు దండుగుల యాదయ్య గంగిరెడ్డి లింగారెడ్డి గోశెట్టి ఈశ్వరప్ప గంగిరెడ్డి వినయ్ రెడ్డి బడుగు హరినాథ్ నల్ల ఉదయ్ కుమార్ బత్తుల భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

ఎన్నికల ప్రచారంలో ఇక రాజధాని రగడ !

మనకు గుండెకాయ ఎలాంటిదో రాజధాని అన్నది కూడా అలాంటిదే. వెసలుబాటు కోసం కాలానుగుణంగా అక్కడోచోట, ఇక్కడో చోట రాజధాని పెట్టుకుని కార్యకలాపాలు నడుపుకుని ఉండవచ్చు. కాన రాజధాని మాత్రం ఒక్కటే అన్నది గుర్తించాలి. ఏ దేశానికైనా..అలాగే ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉండాలి. ఉంటుంది కూడా..ఎక్కడో ఒకచోట అవకాశాలను బట్టి అదికూడా వాతావరణాల కారణంగా రెండో రాజధాని ని కేవలం సమావేశాల కోసం ఏర్పాటు చేసుకుంటారు. రాజధాని అంటే అది గుండెకాయ లాంటిది. కానీ ఖర్మమేంటో కానీ ఎపికి ఇప్పుడు రాజధాని అన్నది లేకుండా పోయింది. అదే ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన ఎజెండా కాబోతున్నది. దీనిని ఎన్‌డిఎ కూటమి బలంగా చాటబోతున్నది. గత ఐదేళ్లలో సిఎం జగన్ రాజధాని అన్నది లేకుండా పాలన చేశారు. మూడు రాజధానులు అంటూ నాన్చారు. జగన్‌కు అనేక ఆలోచనలు ఉండవచ్చు. కానీ అవన్నీ అభివృద్ధిక దోహదం చేసేవిగా ఉండాలి. అలాచేసివుంటే ఇవాళ జగన్ నాయకత్వం మరింత బలోపేతం అయ్యేది. రాజధాని తాను అనుకున్నట్లుగా విశాఖకు తరలించి, కేంద్రంతో మాట్లాడుకుని దానినే రాజధాని చేసినా మంచి పేరు వచ్చి ఉండేది. కానీ ఆలాకూడా చేయలేదు. ఐదేళ్లుగా అమరావతి రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించు కోలేదు. పోలీస్ జులుంతో వారిని అణచి వేశారు. ఇప్పుడు వారంతా ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ అమరావతి ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. ఓ వైపు అమరావతినే కొనసాగించాలని భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లుగా చేస్తున్న ఆందోళనకు విరామం ప్రకటించారు. గత ఐదేళ్లలో సిఎం జగన్ అడుగడుగునా నిబంధనల పేరుతో వారి ఆందోళనలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పాదయాత్రలను చేసిన సిఎం జగన్ ఆనాటి సంగతులను మరచి రైతులను అడ్డుకున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అలాగే రాజధానిపై రైతులు ఆవేదనను అర్థం చేసుకుని తప్పులు సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ఈ క్రమంలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ఇది రాష్ట్ర వ్యవహారంగా చెప్పి తప్పించు కుంది. అంతో ఇంతో రాజధాని కోసం కృషి చేసిన టిడిపిని అదేపనిగా విమర్శించడమే లక్ష్యంగా మంత్రులు, సిఎం పనిగా పెట్టుకున్నారు. అమరావతి ఉద్యమాన్ని టిడిపి నడిపిస్తున్న ఉద్యమంగా చూపి తప్పించుకున్నారు. ఈ వ్యవహారం రేపటి ఎన్నికల్లో తప్పకుండా ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకుని వచ్చి..తాను పట్టిన ఎపికి మూడు రాజధానులంటూ నిప్పు రాజేశారు. ఈ క్రమంలో ఏపీ రాజధాని విభజన వ్యవహారం చిచ్చు రాజేసింది.నిజానికి విశాఖపై మక్కువతోనే ఈ తతంగం అంతా నడిపించారన్నది సుస్పష్టం. మూడు రాజధానులు చేస్తున్నాం అన్న ప్రకటన చూసి అంతా ముక్కున వేలేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవహారంలో వైసిపి అభాసు పాలయ్యింది. సిఎం జగన్ తీరును తప్పు పట్టారు. మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తాం అంటూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు చూసి నవ్వుకున్నారు. ఏ ప్రాంతానికి అయినా న్యాయం చేయడం వేరు..రాజధాని ఒక్కటే ఉండడం వేరన్న స్పృహలో వైకాపా నేతులు కాని, నాయకుల కానీ లేకుండాపోయింది. నిజానికి రాజధాని ఏర్పాటు... అభివృద్ధి యావత్తూ దానిచుట్టూ పరిభ్రమించాలి. నిరుద్యోగులకు బాసటగా నిలవాలి. కానీ ఎపిలో వైకాపా అధికారంలోకి రాగానే రాజధాని విషయంలో గందరగోళం రేపింది. దీంతో రెండేళ్లుగా దీనిపై ఆందోళనలు..కోర్టులు.. నాయకుల చుట్టూ వ్యవహారం తిరుగుతూ సమస్య మరింత జటిలంగా మారింది. ఈ క్రమంలో కేంద్రం కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించింది.. అయోధ్య రామాలయ సమస్య తీరినా ..ఈ సమస్య తీరేలా కనిపించలేదు. రాజధాని ఒక్కటే...అది విశాఖ మాత్రమేనని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించినా అదికూడా నెరవేర్చుకోలేక పోయింది. విశాఖపట్నాన్నే పూర్తి స్థాయి రాజధానిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆ పని చేసినా బగుండేది. కానీ అలా కాకుండా తప్పించుకునేందుకు మూడు రాజధానులు అంటూ మెలికలు పెట్టి కాలయాపన చేసింది. విపక్షంపై దుమ్మెత్తి పోసి కాలం గడిపింది. దీనికి ఎన్నికల్లో సమాధానం చెప్పేందుకు స్పష్టమైన కారణం లేదు. రాయలసీమకు న్యాయ రాజధాని ఇచ్చేశామని, కర్నూలులో అది ఉంటుందని చెప్పుకున్నారు. అలాగే అమరావతిని అక్కడే ఉంచుతున్నాం.. దాని అభివృద్ధికి ఢోకా లేదన్నారు. అమరావతిని కదపట్లేదు అంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం మాటల గారడిగానే.. మాయ మాటలుగానే మిగిలిపోయాయి. నిజానికి ఈ మూడు రాజధానుల ముచ్చట వెనక పెద్ద మతలబు ఉండివుంటుంది. అందుకే తాను పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్న చందంగా మూడురాజధానుల వ్యవహారం నడిపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రజలు మాత్రమే గందరగోళానికి గురయ్యారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును సాకుగా చూపి ప్రజామద్దతు మాకే ఉంది..ఏమైనా చేస్తాం.. చెల్లుతుం దన్న భావనలో పాలకులు ఐదేళ్ల పాటు కాలయాపన చేశారు. దీనికి వారిచ్చే సమాధానం ప్రజలు ఆమోదించేదిగా లేదు. పేరుకు మూడు రాజధానులని చెబుతున్నప్పటికీ... అభివృద్ధి వికేంద్రీకరణ అని చెబుతున్నప్పటికీ.... రాజధానిని విశాఖకు మార్చాలన్నది ప్రభుత్వ ధృడ సంకల్పంగా మేరకు అయినా సాగివుంటే మంచి ఫలితం వచ్చేది. సముద్రతీరం కలిగి, ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖకు తొలినాళ్లలోనే రాజధాని తరలించివుంటే ఈ ఐదేళ్ల విశ్వాఖ రాజధాని హంగులను సంతరించుకుని ఉండేది. రాజధాని విశాఖ అంటే వ్యతిరేకత వస్తుంది కాబట్టే.. మూడు రాజధానులు అనే మాటను ప్రభుత్వం తెరపైకి తీసుకుని వచ్చిందని కొందరు చెబుతున్నారు. ప్రభుత్వం సృష్టించిన అమోయమయ సునామీలో పడి ఇప్పుడు రాజకీయ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేస్తున్నారు. బిజెపి,టిడిపి,కాంగ్రెస్, కమ్యూనిస్టులు అంతా కూడా అమరావతిని తరలించవద్దని ప్రజలకు మద్దతుగా పోరాడాయి. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం ద్వారా ఓ ఉన్నత లక్ష్యాన్ని విస్మరించింది. మంత్రులు, అధికార పార్టీ నాయకులు తమ ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం రేపారు.ఈ క్రమంలో ఐదేళ్లపాటు ప్రచారంతో రాజధాని మరుగున పడింది. మరి రేపటి ఎన్నికల్లో జగన్ చెప్పే మాటలను ప్రజలు ఎలా తీసుకుంటాన్నది చూడాలి.



## భక్తి - భక్తుడు

కోవెలలో దైవాన్ని చూడగానే భక్తి పుట్టుకొస్తుంది. భక్తి ప్రపత్తులతో గుడి గంటలు మోగించి ముకుళిత హస్తల తో దండం పెట్టుకుంటాం. తదేక దృష్టితో ఆ దైవాన్ని చూస్తూ మనసులో స్మరించుకుని కోరికలు కోరుతూవుంటాం. అన్ని కోరికలు ఫలించాలని లేదు. నీకు ఏది కావాలో దైవానికి తెలుసు. అందును బట్టే నీకు కోరికలు నెరవేరుతాయి. కోరిక నెరవేరకపోతే భక్తి సన్న గిల్ల కూడదు. నీ భక్తి ఎలా ఉందొ దేవుడు పరీక్ష పెడతాడు. ఇక్కడే నిజమైన భక్తుడు బయటపడతాడు. అహర్నిశలు దేవుని కోవెలలో ఉండే పూజారులు ప్రతి నిత్యము ఆ దివ్యమంగళ స్వరూపం చూస్తూ తరిస్తూవుంటారు. ఇది అందరికీ అబ్బదు. ఈ రోజుల్లో పౌరోహిత్యం చేయడానికి చాలా మంది మక్కువ చూపడం లేదు. కాని పౌరోహిత్యం ను మించి సేవ ఎక్కడ లభిస్తుంది. భక్తి అనేది మన నర నరాలలో ఉండాలి. అలాగే భక్తుడు కూడ దైవం పై నమ్మకం, విశ్వాసంతో ఉండాలి. భక్తి, భక్తులను వేరు చేసి చూడరాదు. ఒక దేవాలయం కు వెళ్ళినప్పుడు రోజు కొంతమంది భక్తులు ఆగపిస్తూ ఉంటారు. వారు వారి శక్తాను సారం పేదలకు తృనమో, పనమో ఇస్తూవుంటారు. ఇంకా కొంత మంది అన్న దానం చేస్తూ ఉంటారు. ఇలా దేవునిపై భక్తితో, భక్తులు దానాలు చేస్తూ ఉంటారు. వ్యక్తి అధ్యాత్మిక చింతనలో భక్తి ముఖ్యం. భక్తి అలవడితేనే భక్తుదిగా రూపాంతరం చెందుతాడు.



- కనుమ ఎల్లారెడ్డి,
ఆస్టిన్, టెక్సస్ స్టేట్,
అమెరికా,93915 23027.





# తాటి ఫలాలు - ముంజలు - గేగులు - ఈతపండ్లు - తాటి ముంజలు

వేసవిలో వచ్చే తాటి కాయలు దాదాపు 60-70 రోజులలో ముంజలు లభిస్తాయి. ఇవి ఎలాంటి కల్తీలేని, సహజ సిద్ధంగా దొరికే ప్రకృతి ప్రసాదించిన ఆరోగ్య కరమైన సీజన్ ఫలాలు ఈ ముంజలు. ఇవి పిల్లలు, పెద్దలు వయస్సుతో సంబందం లేకుండా అమితంగా ఇష్టపడి తినే సీజన్ ఫలాలు. ముంజలు చెక్కర , ఖనిజాల ప్రమాణాలను సమానంగా ఉంచుతాయి.. ముంజలలో విటమిన్ బి7, కే, పొటాషియం, కాల్షియం, ఏసిడి జింక్ ఇరెన్ లతో పాటు న్యూ ట్రి న్స్ కూడా ఉంటాయి. ముంజలలో నీటి శాతం అధికంగా ఉండడం వలన వేసవిలో చల్లదనాన్ని ఇస్తూ వేడి నుండి వడదెబ్బ తగలకుండా రక్షిస్తూ డి హై డ్రే ష న్ బారిన పడకుండా శరీరానికి చలువ అందిస్తాయి. ముంజలు జెల్లి లా ఉండి తెల్లని రంగులో మృదువుగా వుంటాయి. ముంజలలో కొబ్బరి నీళ్లలా, తీపిగా, రుచిగా ఉండి త్వరగా జీర్ణమవుతాయి. ఇవి శరీరములోని రక్తపోటు ను



అదుపులో ఉంచి గుండె సంభందిత బారి నుండి సహాయపడతాయి. శరీరములోనీ వ్యర్థ పదార్థాలను తొలగించడంలో ముంజలు అద్భుతంగా పని చేస్తాయి. వీటి ని వేసవిలో క్రమంగా తీసుకోవడం వలన లివర్ సంభందిత సమస్యల నుండి కాపాడుకోవచ్చును. ముంజలు తినడం వల్ల గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరంగా ఉండే ఉదర సమస్యలను తగ్గించి, వేసవిలో ఎండ కారణంగా వచ్చే వికారం, వాంతులను నివారిస్తాయి. మరియు మహిళలో రొమ్ము కేన్సర్ వచ్చే అవకాశాలను అదుపుచేస్తాయి. ముంజలు గుజ్జుగా చేసి ముఖానికి పూత రాసుకుంటే చర్మం ప్రకాశ వంతముగా మారి కావలసినంత తేమను అందించి వేసవిలో వచ్చే చెమట కాయల్ని నివారించి ఎండవేడిమి వల్ల ముఖం పై ఏర్పడే మచ్చలను తగ్గిస్తాయి.

### తాటి పండ్లు

తాటి కాయలు పూర్తిగా పాకానికి వచ్చి తాటి ఫలాలు గా మారి సెప్టెంబర్, అక్టోబర్ మాసములో రాలుతాయి పూర్వ కాలములో మానవులు ఆకలినుండి రక్షించుకోవడానికి తాటిపండ్లను ఆహారముగా తీసుకుని బతికిన సందర్భాలు పెద్దలు చెబుతుంటారు. గతములో కరువు వచ్చినప్పుడు తాటిపండు తిని ప్రాణాలు కాపాడుకున్న ఉదంతాలు ఎన్నో కలవు. తాటిపండ్లతో వచ్చే పీచుతో, రసాల ద్వారా శీతల పానీయాలు తయారు చేయవచ్చు, తాటి పండ్లను మనుషులతో సహా కోతులు, పశు వులు, మరియు వన్యప్రాణులు కూడా ఇష్టంగా తింటుంటాయి. తాటిముంజలు మరియు కొంచెం ముదిరిన టెంకులను పశు వులు ఇష్టంగా తింటుంటాయి ఈ పండ్లను భూమిలో నాటిన 2 నెలలకు మొలకెత్తగానే అందులో నుంచి వచ్చే గుజ్జు ను కూడా ఇష్టంగా తీసుకుంటారు.

### గేగులు

తాటి పండ్లను నాటిన 4నెలల తరువాత గేగులుగా తయారవుతాయి గేగులలో విటమిన్ సీ, బి, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఐరెన్, ఫైబర్ లాంటి, యాంటీ ఆక్సిడెంట్ తదితర పోషకాలు ఎక్కువగా వుంటాయి. అధిక బరువు సమస్యలతో బాధపడేవారికి గేగులలోని ఫైబర్ ఎక్కువగా ఉపయోగ పడుతాయి. దీనిలో పీచు పదార్థములు మరియు పిండి పదార్థాలు అధికంగా కలిగి ఉంటాయి. గేగులను చిన్న, చిన్న ముక్కలుగా కోసి తినవచ్చును, ఉడకబెట్టి లేదా కాల్చి తినవచ్చును. గేగులు రోగ నిరోధక వ్యవస్థను బలోపేతానికి తోడ్పడి శరీరములోని వేడిని తగ్గించడంలో కూడా మంచి పోషక ఫలాలు. రక్త హీనత సమస్యకు కూడా వీటి ద్వారా పరిష్కారం లభిస్తుంది. ఎండబెట్టి పిండిగా చేసుకుని తినవచ్చును. గేగుల పిండితో రొట్టెలు కూడా చేసుకుని తినవచ్చు. తయారు చేసిన పొడిలో అత్యంత విలువైన పోషకాలు గేగుల ద్వారా వస్తాయి. ఈ పొడి తొందరగా శక్తినిచ్చే ఆహార పదార్థము గా తీసుకొనవచ్చును. పొడితో అనేక రకాలైన ఆహార పదార్థాలు తయారు చేసుకోవచ్చును.

### ఈత పండ్లు

వేసవిలో లభించే ఈతపండ్లు అందరు తినవచ్చు మరీ ముఖ్యంగా పిల్లలు తీసుకుంటే వారిలో ఎదుగుదల ఎక్కువగా ఉంటుంది. పండ్లు తీసుకోవడం మూలాన కాల్షియం వృద్ది చెంది ఎముకలు బలంగా అవుతాయి. పండ్లు తినేవారి మెదడు చాలా చురుకుగా పనిచేస్తుంది. ఈతపండ్లు రెగ్యులర్గా తీసుకుంటే గ్లూకోజ్, సు రో జ్, ఫ్ర క్టో జ్ ల శ క్తి ని ఇస్తాయి పండ్లు రోజు ఉదయం పూట తింటే జీర్ణ శక్తిని పెంచుతాయి. మలబద్ధకం లాంటి సమస్యలు పోతాయి ఐ రన్ సమృద్ధి చెంది చెడు కొలెస్ట్రాల్ ని తగ్గిస్తాయి.




- బొంగు రఘు గౌడ్
- అధ్యక్షులు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం

# విశాఖ భూముల ధరలకు రెక్కలు

అమరావతిలో భూముల పేరుతో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగింది కనుక..రాజధానిని వైజాగ్‌కు మార్చాలన్న జగన్ ఆలోచన వెనక కుట్ర దాగి ఉందన్న ఆరోపణలు ఊపందుకున్నాయి. విశాఖలో బలవంతంగా భూములు లాక్కున్నారన్న వార్తలు ఇప్పుడు మెల్లగా బయటకు వస్తున్నాయి. ఇటీవల అక్కడ చేస్తున్న కార్యకలాపాలు, వ్యవహారాలు అన్నీఅ భూమి చుట్టే తిరుగు తున్నాయి. మంత్రులు విశాఖ జపం చేసారు. విశాఖలో సముద్రతీరం, ఎయిర్‌పోర్టు, పెద్ద సిటీ కావడం, అక్కడ ఐటి అభివృద్ధికి అవాకాశాలు ఉండడం వంటివి కూడా జగన్ ఆలోచనకు ప్రేరేపితం కావచ్చు. కృష్ణానది వరదలతో రాజధాని ప్రాంతంలోకి నీరు చొరబడిందని, కొండవీటి వాగు ముంపు ఉందని,ఈ

నేపథ్యంలో రాజధాని మార్పుపై చిచ్చు రేపారు. ఆనాటి ప్రభుత్వంలో వారికి వున్న పలుకుబడితో డి పట్టా భూములు, లంకలూ చేజిక్కించుకున్నారన్న ఆరోపణలూ వచ్చాయి. అమరావతిలో వారు లబ్ధి పొందారు కనుక ఇప్పటి అధికార పార్టీ నేతలకు, అనుయాయులకు మేలు చేకూర్చడానికే ఈ తాజా తతంగమని అందరూ అనుకున్నారు. పనిలో పనిగా టిడిపి వెనకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులనూ దెబ్బ తీసే లక్ష్యమూ వుండొచ్చు. రాజధాని అన్నది రాష్ట్రానికి పాలనా కేంద్రంగా భాసిల్లాలి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానుల ప్రకటన అంశాన్ని మంత్రులు, ముఖ్యులూ పదేపదే లేవనెత్తడం వెనుక ఆంతర్యం ఏమిటన్నది చర్చ చేయాలి. రాజధానిని తరలించే కుట్రలో భాగంగానే ఆ ప్రాంతంలో వరద ముప్పును పెంచేందుకు ప్రయత్నించారని టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ నేతలూ ఆరోపించారు. దీంతో రాజధాని రగడ మరింత రాజకీయ రంగు పులుముకుంది. రాజధాని విషయంలో వైసిపి పట్టుదల వెనక ఉన్న రహస్యం కూడా బట్టబయలు కావాల్సి ఉంది. అమరావతిపై తాజాగా నీలినీడలు అలుముకోవడంతో విశాఖలో సందడి మొదలైంది. కొందరు అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వారి అనుయాయులు ఆయా గ్రామాల్లోని పెద్దలకు ఫోన్లు చేసి రైతులతో మంతనాలు సాగించారు. గతంలో డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోనివారు ఆయా భూ యజమానులతో మాట్లాడడం మొదలుపెట్టారు. ఇలాంటి వాటితో ఆ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ బూమ్ పెరిగింది. విశాఖ ప్రాంత ప్రజలకు రంగుల కలలు



చూపించారు. మరోవైపు అమరావతిలో భూములు కొన్నవారికీ, అభివృద్ధి జరుగుతుందన్న ఆశతో పూలింగ్‌లో భూములు ఇచ్చిన వారికి పీడ కలలతో నిద్ర పోలేని పరిస్థితి ఏర్పడింది. టిడిపి-వైఎస్ఆర్‌సిపి మధ్య రాజకీయ వివాదంలా రాజధాని వ్యవహారం దిగజారడం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసింది. పైగా రాజధాని నిర్మాణం విషయంలో చెంబుడు నీళ్లు, కాసింత మట్టి ఇచ్చి చేతులు దులుపుకొన్న కేంద్ర ప్రభుత్వం దీనిని తమకేమీ పట్టనట్టుగా చోద్యం చూసింది. రాజకీయ ప్రయోజ నాలు, రియల్ ఎస్టేట్ మాయాజాలాలు కాకుండా ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇచ్చివుంటే ప్రజలు కూడా నమ్మేవారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు 64వేల స్థలాలను తిరిగిచ్చామని, వాటిలో 43వేల ప్లాట్ల రిజిస్ట్రేషన్లే ఇంత వరకు జరిగాయని, మిగతా స్థలాల రిజిస్ట్రేషన్లను త్వరలో పూర్తయ్యేలా చూస్తామని చెబుతూ వచ్చారు. అయితే, రాజధాని ఎక్కడ ఉండాలా అనే విషయం రాష్ట్రం తేల్చుకోలేక పోయింది. విశాఖను కూడా కార్యక్షేత్రంగా చేసకోలేక పోయింది. కేంద్రం పరిధిలో లేదని కేంద్ర మంత్రులు పలు సందర్భాల్లో పేర్కొనడం మరో మెలిక. అంటే రాష్ట్ర ప్రజలను గందరగోళ పర్చడంలో ఎవరికి వారు తమ పాత్ర పోషించారని చెప్పాలి. కృష్ణా నదికి వరదలొస్తే అమరావతి ముంపునకు గురవుతుందని, రాజధానిపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అన్న దగ్గరి నుంచి విశాఖకు రాజధాని తరలింపు వరకు గందరగోళం తొలగలేదు. దీనికితోడు ప్రభుత్వం వైజాగ్‌కు షిఫ్ట్ కావాలన్న పట్టుదలతోనే ఉడికూడా ఆ పనిచేయలేకపోయింది.

# కామదహనంపై తమిళుల వింత ఆచారం

మనిషిని మహోనీయుడిగా మార్చే 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'.మనిషిమనస్సును,శరీరాన్ని ఆధీనంలో పెట్టుకో గలిగిన వారు మనుషులలో మహోనీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో 'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అనీ అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు. వాళ్లు అలా పిలవడం వెనుక ఒక కారణం ఉంది. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు చంద్రుడు ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో ఉంటాడు. తమిళంలో ఫల్గుణి కాస్తా 'పంగుని' అయింది. ఉత్తరంలో ఏమో 'ఉత్తిరమ్' అయింది. అలా అక్కడ ఈ పండుగను 'పంగుని ఉత్తిరమ్' అని పిలుస్తారు. వివాహిత స్త్రీలు తమ కుటుంబ సుఖసంతోషాల కోసం, పున్నమి చంద్రుణ్ణి ('రాకా' అంటారు) ఆరాధించడం ఈ పండుగకు మూలం.. ఏటా ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు 'హోలీ'. ఈ పండుగ ఉత్తరాదిలో ఎక్కువ అని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ, మన తమిళనాడులోని మధురైకీ, హోలీకీ కూడా సంబంధం ఉంది. ఎలాగంటే, మధుర మీనాక్షీ దేవి తపస్సు చేసి, సుందరేశ్వర స్వామిని ఈ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే వివాహం చేసుకుందట. అందుకే, ఆ రోజున తమిళనాట దేవాలయాల్లో 'కల్యాణవ్రతం' చేస్తారు. అలాగే.. చెన్నై సమీపంలోని కంచి (కాంజీవరం) పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పూర్ణిమా ఉత్సవం జరుపుతారు. కంచిలో శివుడి పేరు ఏకామ్రనాథుడు.

అక్కడ శివుడి అనుగ్రహం కోసం పార్వతీదేవి మామిడిచెట్టు (ఆమ్ర వృక్షం) కింద కూర్చొని తపస్సు చేసిందట. చివరకు శివుడు ప్రసన్నుడయ్యాడని ప్రతీతి. అందుకే ఉత్సవం. ఆ పూర్ణిమ మరునాడైన ఫాల్గుణ కృష్ణ పాడ్యమి నాడు ఆమ్ర పుష్ప భక్షణం (మామిడిపూత తినడం) ఒక ఆచారం. దీని గురించి ధర్మశాస్త్ర గ్రంథం 'స్మృతి కౌస్తుభం' ప్రస్తావించింది.



## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వి.జగదీశ్వర్ గౌడ్

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో నాయకులు శేరిలింగంపల్లి నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి, సురేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్త, హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండా విజయ్, కోటేశ్వరరావు, కృష్ణ, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ సంబరాలు

### పాల్గొన్న కార్పొరేటర్ శ్రీ భూక్య సుమన్

**మేడిపల్లి వెలుతురు:**
బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ శ్రీ భూక్యా సుమన్ గారు హెూలీ పండుగ సంబరాల్లో పాల్గొని ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, డివిజన్ పరిధిలోని హెూలీ పండుగ అంగరంగ వైభవంగా, కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఘనంగా




నిర్వహించుకున్నారు, అలాగే బాలాజీహిల్స్ ఫేస్-3 చిల్డ్రన్ పార్క్ లో పిల్లలు పెద్దలు అందరూ కలిసి ఆటపాటలతో, రెయిన్ డ్యాన్సులతో, రంగులతో కలర్ ఫుల్ గా నిర్వహించుకున్నారు, కార్యక్రమాల్లో డివిజన్ నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### - కూకట్‌పల్లి ఇంచార్జి బండి రమేష్

**కూకట్‌పల్లి, వెలుతురు:**
పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త మహమ్మద్ షరీఫ్ నాలుగు సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో అతనికి అత్యవసర చికిత్స అవసరమైన నేపథ్యంలో బండి రమేష్ గతంలోనే లక్ష రూపాయలకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పించారు. షరీఫ్ ఆరోగ్యం కొంతమేర మెరుగు కావడంతో ప్రస్తుతం బోరబండ ప్రాంతంలోని అల్లాపూర్ లోని తన నివాసంలో ఉంటున్నారు. కాగా షరీఫ్ ఆరోగ్యం విషయమై సమాచారం తెలుసుకున్న రమేష్ మరోసారి సోమవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత షరీఫ్ ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచన మేరకు తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరమైతే షరీఫ్ ఆరోగ్య పరిస్థితిని పార్టీ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన మేరకు సహాయం అందిస్తామని ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు.



## పచ్చదనపు ప్రకృతి సోయగాల పుష్ప పరిమళమే హెూలీ పండుగ

### బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్

**ఆల్విన్ కాలనీ, వెలుతురు:**
పచ్చదనపు ప్రకృతి సోయగాలు, పుష్ప పరిమళ వికాసాలు అన్ని ఏకమై విరజిల్లిన సమయాన చిన్న పెద్ద, ఆడ మగ, కులమత బేధాలు లేకుండా అందరు కలిసి రంగులు చల్లుకుంటూ జరుపుకునే గొప్ప పండుగే హెూలీ పండుగ అని బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం హెూలీ పండుగ సందర్భంగా కుమార్ యాదవ్ భూదేవి హిల్స్ కాలనీ లో వారి నివాసం వద్ద చిన్నారులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితంలో ఆనందపు రంగులు, స్నేహపు రంగులు, ప్రేమ, రంగులు ఇవ్వాలని కోరుకుంటున్ననన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో కొత్త ప్రారంభానికి నాంది పలకాలని అలాగే వేసే ప్రతీ అడుగులో విజయమనే రంగు వచ్చేలా ప్రయత్నం చెయ్యాలని అన్నారు. ఈ రంగుల పండుగ ప్రజలలో ప్రేమ, శాంతిని నింపుతుంది అన్నారు.







## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులమతాలను గౌరవిస్తూ

# ప్రణాళిక బద్ధంగా పరిపాలన సాగిస్తుంది

### మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం

### ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా న్యాయం చేస్తుంది

### రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు హస్తం పార్టీ గెలిచేలా ప్రజలు దీవించాలి

### రాష్ట్ర రావాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**జహీరాబాద్, 25 మార్చి, వెలుతురు :**
కర్ణాటకలోని గానుగాపూర్ దత్తాత్రేయ క్షేత్రాన్ని దర్శించుకున్న మంత్రి పొన్నం తిరుగు ప్రయాణంలో జహీరాబాద్ లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనైతికంగా అప్రజాస్వామికంగా నిర్మించింది ఏది నిలబడదని.. కాంగ్రెస్ ప్రభుత్వం కులుతుందని అంటున్న భారాసను చూస్తే అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులమతాలను గౌరవిస్తూ ప్రణాళిక బద్ధంగా పరిపాలన సాగిస్తోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తూ నిర్వీర్యమైన ఆర్టీసీని బలోపేతం చేసే దిశగా సాగుతున్నట్లు చెప్పారు. వెయ్యి కొత్త బస్సులు కొనుగోలు చేయడంతో పాటు మరో రెండు వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. మూడు వేల పైచీలుకు ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇప్పటికే ప్రకటన వెలువరించామని గుర్తు చేశారు. 2013 కు ముందున్న బాండ్లను విడుదల చేశామని.. పిఆర్ సి ప్రకటించామని మంత్రి చెప్పారు. ఆర్టీసీ కార్మికుల కృషితో అధికారంలోకి వచ్చిన పార్టీగా వారికి పూర్తిగా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు హస్తం పార్టీ గెలిచేలా ప్రజలు దీవించాలని పొన్నం విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ కు వచ్చిన మంత్రిని మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సారూ.. జర ఈ వైన్స్ తొలగించరూ...

### ప్రభుత్వ భూమిలో ఏర్పాటుచేసిన వైన్ షాప్ తొలగించండి

### పంట పొలాలో గాజు పెంకులు, ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తూ పాడు చేస్తున్నారు

### ప్రశ్నించిన రైతులపై బెదిరింపులకు తెగబడుతున్న వైన్స్ యజమానులు

### పంచాయతీ కార్యదర్శి తో మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదంటున్న రైతులు

### జిల్లా అధికారి ఆదేశాలు సైతం బేఖాతర్



**కొల్చారం, 25 మార్చ్ 2024 (వెలుతురు న్యూస్):**
నిబంధనలకు విరుద్ధంగా పంట పొలాల మధ్య ప్రభుత్వ భూమిలో వైన్స్ షాప్ ఏర్పాటు చేయడం మూలంగా పచ్చని పంట పొలాలు నాశనమవుతున్నాయని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. కొల్చారం మండలంలో వైన్ షాపులు జనాలతో కిటకిటలాడుతున్నాయి. వైన్ షాప్ యజమానుల అండదండలతో ప్రతి గ్రామంలో సుమారుగా ఐదు నుంచి పది బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా దిన దినాభివృద్ధి చెందుతున్నాయి. బెల్ట్ షాప్ ల వలన గ్రామాలలోని యువత మద్యానికి బానిసలవుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టి వయసుతో సంబంధం లేకుండా ఇష్టరాజ్యంగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. వైన్స్ యజమానులు బెల్ట్ షాపులు నడిపే వారితో అధికారులు వస్తే తామే చూసుకుంటామని చెప్పి ఎమ్మార్పీ ధర కంటే 10 నుండి 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తుండగా బెల్ట్ షాప్ ల వాళ్లు గ్రామాలలో అమ్ముతూ ఒక్కో క్వార్టరు, బీరు సీసాలపై 30 నుండి 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఇదిలా ఉండగా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులోని 254 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో వైన్స్ ఏర్పాటు చేయడంపై స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మందుబాబులు వైన్స్‌లో మద్యం కొనుగోలు చేసి తమ పంట పొలాల్లో కూర్చొని మద్యం సేవించి సీసాలను పగలగొట్టడం, ప్లాస్టిక్ వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పారవేయడంతో గాజు పెంకులు పాదాలకు గుచ్చుకుంటున్నాయని, కూలీలు వ్యవసాయ పనులకు రావడానికి భయపడుతున్నారన్నారని పలువురు రైతులు వాపోతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో భూమి సారం పోయి పంట దిగుబడి తగ్గిందంటున్నారు. అనవసర వ్యర్థాల వలన తమ పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. ఈ విషయమై రైతులు పలుమార్లు వైన్స్ యజమానులతో మందుబాబులను తమ పంట పొలాల వైపు రానీయవద్దని మొరపెట్టుకోగా వైన్స్ యజమానులు మాత్రం "పంట పొలాల్లో మందు సేవించరాదు" అనే సూచిక బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవడమే కాక రైతులపై బెదిరింపులకు పాల్పడుతూ వారిని భయాందోళనలకు గురి చేయడం గమనార్హం. కాగా పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన పాతూరి రాజేందర్ గౌడ్ తండ్రి పెంటా గౌడ్ తమ పంట పొలాలు నాశనం అవుతున్నాయని పోతంశెట్టిపల్లి గ్రామ సభలో కార్యదర్శికి, ప్రత్యేక పాలనాధికారికి ఫిర్యాదు చేయగా ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అసైన్డ్ భూమిలో వైన్స్ ఏర్పాటుపై మండిపడ్డ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఈ విషయం పై తగిన చర్య తీసుకోవాల్సిందిగా స్థానిక తహసీల్దార్ కు ఆదేశాలు ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.





### సిద్దన్నపేటలో అంబరాన్నంటిన సంబురాలు

### యంపిటిసీ బెదురు తిరుపతి

**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్25:**
హెూలీ పండుగ సంబురాలు నంగునూర్ మండల సిద్దన్నపేట గ్రామంలో యంపిటిసి బెదురు తిరుపతి యువత అంగరంగ వైభవంగా నిర్వహించారు వారు మాట్లాడుతు ఏటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే పర్వదినం హెూలీ దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే ఉత్సవం ఇది. హిరణ్యకశిపుడు తన సోదరి హెూలిక అడ్డుపెట్టుకుని ప్రహ్లాదుడిని చంపాలని పన్నాగం పన్నుతాడు. ఐతే హెూలికనే మంటల్లోనే దహనమైపోతుంది. హెూలిక దహనమైన రోజును హెూలీగా జరుపుకుంటారనే కథ ప్రచారంలో ఉంది. అలాగే శివుడు మన్మథుడిని చంపినందుకు గుర్తుగా కామ దహనం చేస్తూ రంగులతో ఉత్సవం చేసుకుంటారని మరో కథ కూడా ఉంది. హెూలీ వచ్చిందంటే చిన్నాపెద్దా అంతా రంగులు జల్లుకుంటూ కేరింతలు కొడతారు. అప్పట్లో సహజ సిద్ధంగా దొరికే పదార్థాల నుంచే రంగులు తయారు చేసేవారు.

# రంగుల కేళీ.. సంబురంగా హెూలీ

కాలక్రమేణ మార్పులు చోటుచేసుకొని వాటర్ గన్స్ ఇతర వస్తువులు మార్కెట్‌లోకి వచ్చాయి హెూలీ కోసం యువత పెద్దఎత్తున రంగులు కొనుగోలు చేస్తారు ఆటపాటల్లో మునిగి తేలుతూ ఉత్సాహంగా హెూలీ జరుపుకుంటారు. సామూహికంగా రంగులు చల్లుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాయి
హెూలీ రంగుల కేళీ చిన్నా పెద్ద యువత అంతా ఇంద్రధనుస్సు వర్ణాలలో తడిసి ముద్దయ్యారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.
వసంత కాలంలో వచ్చే రంగుల పండుగను హెూలీ కాముని పున్నమి డోలికోత్సవముగా జరుపుకుంటారు. భారత్ లోనే కాకుండా నేపాల్ బంగ్లాదేశ్ వంటి తదితర దేశాల్లో ప్రజలు ఆనందంగా ఈ పండుగను వైభవంగా జరుపుకుంటారు. గుజరాత్ రాష్ట్రంలో 'గోవిందా ఆలా రే.. జరా మట్కి సంభాల్ బ్రిజ్ బాలా అంటూ జానపద గీతాలతో కృష్ణుడిని ఆరాధిస్తూ యువతీ యువకులు రంగుల్లో మునిగి తేలుతారు. హెూలీ రోజున పాలు పెరుగు ఉన్న కుండను తాడు కట్టి ఉట్టి కొట్టడం అనే ఆటను ఆడుకుంటారు. ఉట్టి కొట్టడానికి యువకులు పిరమిడ్ రూపంలో ఏర్పడి పాలు పెరుగు ఉన్న ఉట్టిని కొట్టడం హెూలీ సందర్భంగా ఎన్నో శతాబ్దాలుగా గుజరాత్ సంస్కృతిలో ఓ భాగమైంది. ఎన్నో సంస్కృతులు ఆచారాలున్న భారత దేశంలో వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా హెూలీని జరుపుకుంటారు. పాల్గుణ శుద్ధ పూర్ణిమ రోజున కృష్ణ భగవానుడిని ఊయలలో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్ లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు.



కుటుంబ సమేతంగా హెూలీ సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు ఏకాంత గౌడ్...

## హెూలీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి...

### కాంగ్రెస్ నాయకులు ఏకాంత గౌడ్...

**శేర్లింగంపల్లి వెలుతురు:** హెూలీ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఉప్పల ఏకాంత గౌడ్ అన్నారు. సోమవారం హెూలీ పండుగ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ లోని ఆయన నివాసంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో కుటుంబ సమేతంగా ఆనందోత్సవాలతో ఈ రంగుల పండుగను జరుపుకున్నారు.

## ఆల్విన్ కాలనీలో ఘనంగా హెూలీ వేడుకలు..

**ఆల్విన్ కాలనీ, వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఘనంగా సోమవారం హెూలీ సంబరాలు జరిగాయి. సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు జిల్లా గణేష్ నేత మిత్రులు శ్రేయోభిలాషులతో కలిసి



ప్రతి ఒక్కరి జీవితం రంగుల మాయం కావాలని ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఆనంద ఉత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.

## పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ పండుగ సంబరాలు

**జహీరాబాద్, 25 మార్చి వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ భక్త మార్కండేశ్వర మందిరం నందు హెూలీ సంబరాలు జరుపు కొన్నారని మరియు ఇట్టి హెూలీ సంబరాలలో సంఘం కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారని సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్




తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్, దోమల పండరి, ఒగ్గు విట్టల్, పల్లెతుకారం, మంత్రి వీరేశం , సగ్గం శ్రీనివాస్ సగ్గం విట్టల్, సగ్గం విజయ్, గుంజేటి విజయ్, కర్దాస్ పవన్ కుమార్, గడ్డం పాండు, పెగడ శ్రీనివాస్, మరెల్లి వెంకటయ్య, అరిగేఅంజయ్య, కొప్పరి లక్ష్మణ్, చిప్ప సత్యనారాయణ, పద్మశాలి కుల బాంధవులు కర్దాసు నవీన్, కర్దాస్ కిరణ్ కుమార్, పాండాల సురేష్ , అప్పం సురేందర్, పండాల ప్రభు, గాజుల విట్టల్, చిలువేరి రామచందర్ తదితరులు యున్నారు.

## హెూలీ.. రంగుల కేళీ....

**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్25:**
నంగునూర్ మండలం నర్మెట గ్రామంలో సోమవారం చిన్నా పెద్ద యువత అంతా ఇంద్రధనుస్సు వర్ణాలలో తడిసి ముద్దయ్యారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని డీజే ధ్వనుల నడుమ సంగీతానికి లయబద్ధంగా నృత్యాలు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు.కుల మాతాలకు అతితంగా యువత కేరింతలతో



సంప్రదాయబద్ధంగా రంగులతో హెూళి అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది రాక్షస జాతికి చెందిన హిరణ్యకశ్యపుడిని విష్ణువు రూపంలో ఉన్న నరసింహస్వామి సంహరించడానికి గుర్తుగా కూడా హెూళీని జరుపుకుంటారని చరిత్ర వెల్లడిస్తోంది. హిరణ్య కశ్యపుడి సోదరి హెూళికా దహనాని గుర్తుగా ప్రతి ఏటా హెూళికా దహనం చేస్తారని చెప్పుకుంటారు. హెూళీకి సంబంధించి ఏన్నో విషయాలను కథలను పురాణాలు వెల్లడిస్తున్నాయి





## ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు : పెద్దిరెడ్డి రాజా

**సూర్యాపేట వెలుతురు మార్చి 25:** దేశంలో ఉన్న కుటుంబ సభ్యులందరికీ హెూలీ పర్వదినం శుభాకాంక్షలు. స్నేహం ,సద్భావం అనే రంగులు కలగలిసిన ఈ పండుగ మీ అందరి జీవితాలలో కొత్త శక్తిని ఉత్సాహాన్ని తీసుకురావాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని సీనియర్ రాజకీయవేత్త పెద్దిరెడ్డి రాజా అన్నారు .హెూలీ సంబరాలను తన నివాసం ముందు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల కార్యక్రమంలో పెద్దిరెడ్డి భారతి ,పిసిసి రాష్ట్ర నాయకులు నేరెళ్ల మధు గౌడ్ , పెద్దిరెడ్డి కళ్యాణ్, కొండ గడుపుల సూరయ్య, భూక్య రాజ్ నాయక్ ,కొండ రాజేష్ గౌడ్, గోపగాని గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టుకున్న భర్తను అంతమొందించిన భార్య

**సూర్యాపేట,మార్చి25(వెలుతురు):**
జీవితాంతం తోడునీడగా ఉండాల్సిన భార్యాభర్తలు వివాహేతర సంబంధాలతో అయినవారినే అడ్డు తొలగించుకుంటున్నారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తను అంతమొందించింది ఓ భార్య. చివరికి కిరాయి గూండాలకు భర్త కట్టిన పుస్తెలతాడును సుపారిగా ఇచ్చి భర్తను హతమార్చింది. నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం కలిమెరకు చెందిన వనం ఈశ్వర్(35)కు సూర్యాపేట మండలం టేకుమట్లకు చెందిన నవ్యతో తొమ్మిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప (4), బాబు(2) ఉన్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. పెద్ద మనుషుల మధ్య పంచాయితీ కూడా జరిగింది. ఈ క్రమంలో పక్కనే ఉన్న వైన్ షాపులో పని చేసే కట్టంగూర్ మండలం అంబటివాగుకు చెందిన సతీశ్?తో నవ్యకు పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ వివాహేతర సంబంధం గురించి తెలిసిన భర్త ఈశ్వర్ భార్య నవ్యతో గొడవ పడు తుండేవాడు. ఇలాంటి పనులు మానుకోవాలంటూ కొడుతుండేవాడు. దీంతో తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను అడ్డు తొలగించుకోవాలని భార్య నవ్య, ప్రియుడు సతీష్ భావించారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం ఎర్రగుంటకు చెందిన నక్క వీరాస్వామి లారీ డ్రైవర్?గా పనిచేస్తున్నాడు. సతీష్?కు వీరస్వామి దూరపు బంధువు. నవ్యతో తనకు ఉన్న వివాహేత సంబంధానికి అడ్డుగా ఉన్న ఈశ్వర్?ను హత్య చేయాలని కోరాడు. తనకు తెలిసిన వారితో కలిసి ఈశ్వర్‌ను హత్య చేసేందుకు వీరస్వామి రెండు లక్షల రూపాయలకు ఒప్పందం చేసుకున్నాడు. సుపారి విషయాన్ని నవ్యకు చెప్పడంతో తన మెడలో భర్త కట్టిన రెండు తులాల బంగారు పుస్తెలతాడును తీసి సతీష్?కు ఇచ్చింది. మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెంకు చెందిన ధనవత్ హనుమ నాయక్, త్రిపురారం మండలం బడాయిగడ్డ తండాకు చెందిన ధనవత్ సాయిలను వీరస్వామి సంప్రదించి ఈశ్వర్‌ను హత్య చేసేందుకు రూ.40 వేలు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అందరూ కలిసి ఈశ్వర్?ను హత్య చేసేందుకు పథకం వేశారు. ఈనెల 16న ఈశ్వర్, భార్యా పిల్లలతో కలిసి కట్టంగూర్ నుండి టేకుమట్లకు బైక్?పై వెళ్తున్నాడు. నకిరేకల్ దాటిన తర్వాత ఈశ్వర్ బైక్ చెడిపోవడంతో భార్యాపిల్లలను ఆటో ఎక్కించి టేకుమట్లకు పంపించాడు. అప్పటికే ఈశ్వర్?ను వీరస్వామి హనుమాన్ నాయక్, సాయిలు వెంబడిస్తున్నారు. బైక్ రిపేర్?లో సహాయం చేసే సాకుతో వీరస్వామి అక్కడికి వెళ్లాడు. మాటలు కలిపి పరిచయం చేసుకొని ఈశ్వర్ ఫోన్ నెంబరు తీసుకున్నాడు. తర్వాత ఇద్దరూ కలిసి నకిరేకల్?లో మద్యం తాగారు. పథకంలో భాగంగా ఈ నెల 17న వీరస్వామి సూర్యాపేటలో కారు అద్దెకు తీసుకుని కట్టంగూరు వచ్చాడు. ఈశ్వర్?ను నల్గొండకు వెళ్దామని నమ్మించి కారులో ఎక్కించుకున్నాడు. అప్పటికే నల్లగొండ బస్టాండ్?లో వెయిట్ చేసున్న హనుమ నాయక్, సాయిలను కూడా కారులో ఎక్కించుకుని కట్టంగూర్ వైపు వెళ్లారు. మార్గ మధ్యలో దండంపల్లి గ్రామ శివారులో.. కారు వెనుక సీటులో కూర్చున్న హనుమాన్ నాయక్, సాయిలు కారు ముందు సీటులో కూర్చున్న ఈశ్వర్ మెడకు తాడు బిగించి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు. మృతదేహాన్ని తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఓ వ్యవసాయ బావిలో పడేశారు. హత్య అనంతరం వీరస్వామి, హనుమాన్ నాయక్, సాయిలకు రెండు తులాల బంగారు పుస్తెలతాడు, రూ. 95 వేల నగదును సతీష్?కు ఇచ్చాడు. బావిలో గుర్తు తెలియని మృతదేహం లభించడం, ఈశ్వర్ బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న తిప్పర్తి పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను తొలగించుకునేందుకు భార్య నవ్య భర్త కట్టిన పుస్తెలతాడునే సుపారీ ఇచ్చి హత్య చేయించిందని పోలీసులు చెబుతున్నారు. భార్య నవ్య ప్రియుడు సతీష్, హనుమానాయక్, సాయిలను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి కారు, రెండు తులాల బంగారు పుస్తెలతాడు, రెండు బైక్ లు, ఐదు ఫోన్లు, రూ.20వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ డిఎస్పి కె శివరాం రెడ్డి చెప్పారు.

## కాంగ్రెస్‌లో అసమ్మతి స్వరం

### పార్టీ నిర్ణయాలపై తప్పుడు ప్రకటనలు
### ఉపేక్షించబోమని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరిక

**హైదరాబాద్,మార్చి25(వెలుతురు):**
కాంగ్రెస్ నిర్ణయాలను విమర్శిస్తూ మీడియాకు ఎక్కుతున్న నేతలకు కాంగ్రెస్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇలా విమర్శలకుద ఇగేవారిని ఉపేక్షించబోమని తెలిపింది. ఏదైనా పర్టీ వేదికలపైనే మాట్లాడాలని సూచించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి 3 నెలలు తిరక్కుండానే ఆ పార్టీలో అసమ్మతి రాగాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల టికెట్లను ప్యారాచుట్ నేతలకు కేటాయించడాన్ని సీనియర్లు తప్పుబడుతున్నారు. మొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఎల్ నిరంజన్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయగా, నిన్న వీ హనుమంతరావు ఆయనకు గొంతు కలపడంతో ఆ పార్టీలో నివురుగప్పిన నిప్పులా రాజకుంటున్న అసమ్మతి ఒక్కసారిగా బట్టబయలైంది. దీంతో ముదురుతున్న అసమ్మతిని మొగ్గ దశలోనే తుంచేసేందుకు టీపీసీసీ అప్రమత్తమైంది. అసమ్మతి నేతలు గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్లు పెట్టకుండా కట్టడి చర్యలు చేపట్టింది. తాజాగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఎంత సీనియర్ అయినా చర్యలు తప్పవని హెచ్చరించింది. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించి పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ మీడియాలో ప్రకటనలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ నిర్ణయాలను అందరూ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేశారు. భిన్నాభిప్రాయాలు ఉంటే పార్టీలో అంతర్గంగా తెలియజేయాలన్నారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సీనియర్లపైనా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మరొకవైపు ఎంపీ సీట్ల కేటాయింపు, మరోవైపు నామినేటెడ్ పోస్టుల చిచ్చు అధికార కాంగ్రెస్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. దీంతో రాష్ట్రంలో కనీసం 12 లోక్‌సభ సీట్లను గెలుచుకోవాలన్న లక్ష్య సాధనకు పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా సహకరించవేమోనని పార్టీ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో దశాబ్దం తర్వాత



కాంగ్రెస్‌కు అధికారం దక్కడంతో ఇంతకాలం ఆ పార్టీని నమ్ముకున్న నాయకులంతా తమకు మంచి రోజులు వస్తాయని గంపెడాశతో ఎదురు చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమకు టికెట్లు లభించకపోయినప్పటికీ కనీసం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అవకాశమైనా దక్కుతుందని భావించారు. ఇప్పుడు ఆ ఆశలు కూడా ఆవిరైపోవడంతో సీనియర్లకు మింగుడు పడటం లేదు. మొన్నటి దాకా అధికారాన్ని అనుభవించిన నాయకులను అప్పటికప్పుడు కాంగ్రెస్‌లో చేర్చుకుని లోక్‌సభ టికెట్లు ఇవ్వడంపై తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కొందరు నేతలు బాహాటంగానే అసమ్మతి గళాన్ని విప్పుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వ వైఖరిని తూర్పారబడుతున్నారు. దీంతో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరి ఎంపీ టికెట్లు దక్కించుకున్న అభ్యర్థులు కూడా ఆందోళన చెందుతు న్నారు. తమ విజయానికి పార్టీ క్యాడర్ సహకరిస్తుందా? లేదా? అని అనుమానిస్తున్నారు. ÷రిత్త సరుకును అమ్ముకునేందుకు పాత సరుకును 'క్లియరెన్స్ సేల్' పేరుతో కారుచౌకగా అమ్మడం వ్యాపారులు అనుసరించే చిట్కా. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని టీపీసీసీ సైతం ఇదే విధానాన్ని అనుసరిస్తున్నది. ఖమ్మం ఎంపీ టికెట్‌ను తనకు అనువైన వ్యక్తికి ఇప్పించుకునేందుకు రేణుకా చౌదరిని రాజ్యసభకు పంపిన రేవంత్‌రెడ్డి.. వరంగల్ టికెట్‌ను ఆశించిన సిరిసిల్ల రాజయ్యకు స్టేట్ ÷నాన్స్ కార్పొరేషన్ పదవిని, భువనగిరి టికెట్‌ను ఆశించిన పటేల్ రమేశ్‌రెడ్డికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టిన విషయం విధితమే. నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్‌ను డాక్టర్ మల్లు రవికి కట్టబెట్టాలన్న ఆలోచనతో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఇంతకాలం ఆయా పదవులపై ఆశలు పెట్టుకున్న నాయకుల్లో అసమ్మతి రాజుకుంటున్నది. నామినేటెడ్ పోస్టుల పందేరం కూడా రేవంత్ మంత్రివర్గ సహచరుల మధ్య అగ్గి రాజేస్తున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నామినేటెడ్ పోస్టులన్నీ మంత్రి శ్రీధర్‌బాబు అనుచరులకే దక్కాయని అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. పదవులు ఇచ్చే ముందు మాటమాత్రానికైనా సంప్రందించలేదని సన్నిహితుల వద్ద వాపోయినట్టు సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిరకు ఒక్క కార్పొరేషన్ పదవి కూడా దక్కకపోవడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహంతో రగిలిపోతున్నారని తెలుస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి విజయంలో కీలకభూమిక పోషించిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి తమ నామినేటెడ్ పోస్టులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ పదవులను స్వీకరించేందుకు వారు విముఖతతో ఉన్నట్టు సమాచారం. ఈ అసమ్మతి సెగలన్నీ ఏ క్షణమైనా భగ్గుమనే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## భారత్‌లో విలీనం కావాలని కశ్మీర్ ప్రజల నుంచే డిమాండ్లు

### భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**కశ్మీర్,మార్చి25(వెలుతురు):**
భారత్‌లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజల నుంచే స్వయంగా డిమాండ్లు వస్తున్నాయని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం అవుతారనే విశ్వాసం తనకు ఉందన్నారు. హెూలీ సందర్భంగా లద్దాఖ్‌లోని లేహ్ సైనిక స్థావరాన్ని రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. సైనికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీ దేశ రాజధాని, ముంబై ఆర్థిక రాజధాని అయితే లద్దాఖ్ మన శౌర్యానికి రాజధాని అని అభివర్ణించారు. కాశ్మీర్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాను దాదాపు ఏడాదిన్నర క్రితమే చెప్పానన్నారు. ఎందుకంటే భారత్ పై దాడి చేసి ఆక్రమించుకోవాలనుకుంటే అక్కడి ప్రజలు భారత్‌లో విలీనాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. పైగా కాశ్మీర్ ప్రజలు దీనిపై గట్టిగా డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తోందా అంటే.. ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచనలు లేవన్నారు.భారత్ ఏ దేశంపైనా దాడి చేయాలనుకోవడం లేదని స్పష్టం చేశారు. అలాగే భారత్ పై ఎవరైనా దాడి చేయాలని ప్రయత్నిస్తే వాళ్ళకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఒక్క పాకిస్తానే కాదు.. ప్రపంచంలో ఏ దేశంపైనా దాడి చేయాలనే ఉద్దేశం భారత్‌కు లేదని వివరించారు. అయితే పాక్ ఇతరుల భూభాగాన్ని ఆక్రమించినప్పటకీ పీవోకే స్వయంగా భారత్‌లో విలీనం అవుతుందని తనకు నమ్మకం ఉన్నట్లు వెల్లడించారు. భారత్ కు పొరుగువారితో మంచి సంబంధాలు ఉన్నాయి. తాము కూడా ఈ సంబంధాలను కొనసాగించాలనుకుంటున్నామన్నారు. అయితే దేశ ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి కాదు అని వివరించారు. ఎవరైనా భారతదేశ ప్రతిష్టపై దాడి చేస్తే, దానికి తగిన సమాధానం చెప్పే శక్తి తమ దేశానికి ఉందన్నారు. ఇప్పటికిప్పుడు చైనా నుంచి ఎలాంటి ముప్పు వచ్చినా భారత్ ఎదుర్కొంటుందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదిగిందని ఉద్ఘాటించారు. పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలు కొనసాగించడం మంచిదని నాడు అటల్ జీ చెప్పేవారన్నారు. అయితే పొరుగు వారు ఇలా ఆలోచించరు అని వాజ్‌పేయి చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.



# ఆస్పత్రులా...? వ్యాపార కేంద్రాలా?

**అమ్మ జన్మనిస్తే. డాక్టరు పునర్జన్మనిస్తాడు**

**నానుడి. కనీ నేడు వైద్యుల పైనా, దవాఖానాలపైనా ప్రజలు రోజురోజుకూ సమస్మకం కోల్పోతున్నారు. కారణం వైద్యులు వ్యాపారస్తులుగా మారిపోవటం, వైద్యాన్ని వ్యాపారంగా మార్చివేయటం, వైద్యులను తయారుచేసే విద్యావిధానం లోనూ మానవీయత లేకపోవడం విచారకరం. ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించాలనే కనీసబాధ్యత ప్రభుత్వాలకూ లేకపోవడంతో వైద్యరంగం లోకి ప్రైవేటు పెట్టుబడులు ప్రవేశించాయి. మనిషి ప్రాణాన్ని వ్యాపార వస్తువుగా మార్చేశారు. నిత్యావసర మౌలిక రంగాలను ప్రైవేటుపరం చేయించడం ద్వారా మన ప్రభుత్వాలు బహుళజాతి కంపెనీల జోక్యాన్ని పెంచి ప్రైవేటురంగాన్ని విరివిగా పెంచి మానవ విలువలను ధ్వంసంచేసి ప్రజా ఆరోగాన్ని గాలిలో దీపంలా వేసాయి. (ప్రైవేటు దవాఖానాలకు వచ్చే రోగని ఆధారంగా చేసుకొని బంధువుల నుంచి డబ్బును చెరుకుగడ పిండినట్టుగా పిండడమే ప్రధాన ధ్యేయుం అయింది. కొన్నికొన్ని సందర్భాలలో మానవ విలువలు విచక్షణా జ్ఞానం కోల్పోతున్న డాక్టర్లు. రోగిని (స్ట్రెక్చర్పైనే పెట్టి మెయిన్టు దగ్గరే లావాదేవీలు నడుపుతున్నారు. రోగికి వైద్యఖర్చులు ప్రభుత్వరీయింబర్స్మెంట్ ఉండని తెలిస్తే హాస్పిటల్ యాజమాన్య వేసే బిల్లుకు ఆకాశమే హద్దు. రోగికి వైద్యుడికి మధ్య స్నేహపూరిత సంబంధాలు, మానవీయ విలువలు ఉండాల్సిన స్థానంలో వ్యాపారధోరణి ప్రవేశించడంతో మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారిపోయాయి. దీంతో వైద్యం వెర్రితలలు వేస్తున్న ఉదంతాలు కోకొల్లలు గతంలో నిఖిల్ రెడ్డి మోకాళ్ల కింద ఎమ్మాడలకు ఆపరేషన్ ఉదంతం చూసాము.**

ఇక గతంలో కరీంనగర్ జిల్లాకేంద్రంలో వైద్యుల ఘనకార్యం గతంలో ఒకటి బయటపడింది. కడుపునొప్పి సమస్యతో దవాఖానాలకు పోయిన వేలాదిమంది అమాయక మహిళలకు వైద్యులు ముందూ వెనకా ఆలోచించకుండా ఏకంగా గర్భసంచులను తొలగించారు. ఈ విషయం బయటి ప్రపంచానికి తెలిసి రచ్చవడంతో ప్రభుత్వం రంగప్రవేశం చేసింది. ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించటంతో రోగుల ఆయుష్షు తగిరిపోవడంతోపాటు ఆస్తులు కూడా కరిగిపోతున్నాయి. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరునికి జీవించే హక్కు కల్పించినప్పటికీ, పౌరుడి జీవనానికి రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిది కాదని రాజ్యాంగాన్ని అమలు పరిచే పాలకులు బహిరంగంగానే అంటున్నారు. 2015లో రూపొందించిన జాతీయ ఆరోగ్య విధానాన్ని ఇప్పటికీ పార్లమెంటులో కనీసం చర్చకు పెట్టలేదు. ఈ తంతు చూసి ప్రైవేటు దవాఖానాలు ధనదాహానికి ఆజ్యం పోస్తున్నాయి. రాష్ట్రంలో ప్రైవేటు దవాఖానాలు పడగవిప్పి ఇష్టారీతిన చిల్లులు దండుకుంటూ బడుగుజీవుల రక్తాన్ని జంగల్లా పట్టి పీడిస్తున్నాయి. వీటికి అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం చేతివాటానికి అలవాటుపడి చేతులెత్తేస్తోంది. వేసాదిన బడుగుజీవుల కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోయి అప్పుల పాలవుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకం కూడా గతి తప్పి కార్పొరేట్ దవాఖానాలకు దోచిపెట్టే వనరుగా మారింది కానీ దీనిపై ఇంతవరకు ప్రభుత్వ చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. రాష్ట్రంలో ఎన్నో ప్రైవేటు దవాఖానాలకు అనుమతి లేదన్న సత్యం సగటుజీవిని ఆశ్చర్యానికి గురిచేయక మానదు. రాష్ట్రంలో డిఎంహెచ్వో రూల్స్ ప్రకారం అనుమతులు పొందిన. దవాఖానాలు దాదాపు 6,200 ఫైవీలుకు ఉన్నాయి. డయాగ్నస్టిక్ సెంటక్లినిక్లు, ఈఎన్టీ డెంటల్ లాంటి ప్రత్యేక విభాగాలకు చెందిన దవాఖానాలు ఉన్నాయి. వీటిలో సుమారు హైదరాబాద్లోనే 1183. ఉండగా దాదాపు రంగారెడ్డి జిల్లాలో 1072 ఉన్నాయి. అయితే ఈరెండు జిల్లాల్లో డీఎంహెచ్లో అనుమతితో నడుస్తున్న వాటిలో ఎక్కువగా ప్రైవేటు దవాఖానాలే ఉన్నాయి. ఇక అనుమతి లేకుండా ప్రైవేటు దవాఖానాలు, క్లినిక్లు వేలల్లో నడుస్తున్నాయన్నది నగ్నసత్యం. ఈ దవాఖానాలు రోగులను, వారి సంబుధీకులను పురుగులకంటే హీనంగా చూడటం, వైద్యం సరిగ్గా అందించక నిర్లక్ష్యం వహించడం, పరిశుభ్రత పాటించకపోవడం ఇలా ఎన్నో రకాలుగా నిబంధనలకు విరుద్ధంగా నడిచే దవాఖానాల సంఖ్య రాష్ట్రంలో అధికంగా ఉన్నది. ప్రైవేటు దవాఖానాలు కనీసం 20 ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. కానీ వాటిని పూర్తిగా గాలికొదిలేసాయి. ఐయో మెడికల్ వెస్ట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ పై ఎగ్జిట్ లేకపోవడం, పర్మిషన్ ఇచ్చిన టెక్ట్ కంటే ఎక్కువగా టెక్ట్ వాడడం, పేషంట్. సిస్టర్

(నర్స్) నిష్పత్తి సరిగా లేకపోవడం ఇలా అనేకఅతిక్రమణలు, 150 నుంది పేసెంట్లకు 72 నుంది సర్సులు ఉండాలి. దవాఖానా ఉన్న బిల్డింగుకు అనుమతికూడా ఉండాలి. దవాఖానాకు సంబంధించిన ఫార్మసి నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలి. పార్కింగ్ లేకుండా దవాఖానా నిర్వహించకూడదు. ఒక సెల్లార్ స్థలంలో క్లినిక్ ల్యాబ్లు, మెన్లు లాంటి వాటికి అనుమతులు లేవు. పార్కింగ్ పేరుతో డబ్బులు వసూలు చేయకూడదు. సెక్షన్ రూల్స్ (సీసీ) ప్రకారం డీఎంహెమ్లో పర్మిషన్ తీసుకోనప్పుడు నిర్దేశించిన ధరల దవాఖానాల్లో డిస్నీ చేసి అవే ధరలను పేషెంట్లు మంచి తీసుకోవాలి. కనీస అర్హత లేని సిబ్బందిని నియమించకూడదు. ఇలా ఎన్నో నిబంధనలున్నా వాటిని కనీసం పాటించకుండా ప్రైవేటు దవాఖానాలు ధనరాహు తీర్చుకుంటున్నాయి. గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీ లతో కుమ్మక్కై ప్రైవేటు దవాఖానాలు పేషెంట్లు వచ్చేలా వేసుకుంటూ దండుకున్న ఫీజులో కొంత శాతం ఆర్.ఎం.పీ.కి కమిషన్ రూపంలో

ఇస్తున్నాడు. ఇక స్పెషలిస్టులున్నారని చెప్పి కేవలం జూనియర్లతో ట్రీట్మెంట్ ఇప్పించడం, వ్యాధి వివరాలను తెలపకపోవడం, అవసరం. ఉన్నా లేకపోయినా క్లినికల్ టెస్టు రూపాల్లో వేలాది రూపాయలు చోచుకుంటున్న (ప్రైవేటు దవాఖానాల లీలలు... వీటిని అదుపుచేయాల్సిన ప్రభుత్వంనిదురపోతోంటే మేల్కొల్పాల్సిన బాధ్యత పౌరసమాజానిదే.



ఇక అసలు విషయానికి వద్దాం.

కేంద్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రోగుల హక్కులకు సంబంధించి 17 నిబంధనలతో కూడిన చార్టర్ ను విడుదల చేసింది. వాటి వివరాలు ఆస్పత్రులు, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు ఒక రోగికి ఇవ్వాల్సిన ఆరోగ్య భద్రత గురించి రూపొందించిన నియమాలు ఈ చార్టర్లో ఉంటాయి. రోగుల హక్కులను పరిరక్షించేందుకు, అందుకు సంబంధించిన పటిష్టమైన విధానాలను రూపొందించేందుకు ఈ నిబంధనలు మార్గదర్శకంగా పని చేస్తాయి.

## రోగులకుండే హక్కులేంటి?

కేంద్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రోగుల హక్కులకు సంబంధించి 17 నిబంధనలతో కూడిన చార్టర్ ను విడుదల చేసింది .

## ఈ చార్టర్ ఏంటి?


ఆస్పత్రులు, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు ఒక రోగికి ఇవ్వాల్సిన ఆరోగ్య భద్రత గురించి రూపొందించిన నియమాలు ఈ చార్టర్లో ఉంటాయి.రోగుల హక్కులను పరిరక్షించేందుకు, అందుకు సంబంధించిన పటిష్టమైన విధానాలను రూపొందించేందుకు ఈ నిబంధనలు మార్గదర్శకంగా పని చేస్తాయి. అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యుల నుంచి ఆశించే చికిత్స గురించి అవగాహన కల్పించేందుకుతోడ్పడతాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (ప్రొఫెషనల్ కండక్ట్ అండ్ ఎథిక్స్) రెగ్యులేషన్స్ 2002, వినియోగదారుల హక్కుల చట్టం 1986, మాదకద్రవ్యాలు, సౌందర్య ఉత్పత్తుల చట్టం 1940క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 చట్టాలలోని నిబంధనలు రోగుల హక్కులను పరిరక్షిస్తాయి.

## భారతదేశంలో రోగులకుండే హక్కులేంటి?

భారతదేశంలో కొన్ని రాష్ట్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 2010 ను అనుసరిస్తుంటే, కొన్ని రాష్ట్రాలు రాష్ట్ర స్థాయిలో ఆస్పత్రులను నియంత్రించేందుకు నర్సింగ్ హెూమ్స్ యాక్ట్ లాంటివి రూపొందించుకున్నాయి. మరి కొన్ని రాష్ట్రాలు ఈ తరహా నియమాలను రూపొందించుకునే ప్రక్రియలో ఉన్నాయి.

కేంద్ర వైద్య శాఖ రూపొందించిన చార్టర్లో రోగికి ప్రధానంగా 17 హక్కులను పొందుపరిచింది. ఏమిటవి?

### 1. సమాచార హక్కు



రోగి అనారోగ్యం, కారణం, లక్షణం, చికిత్స, వైద్య పరీక్షలు, నిర్వహణ, ఇతర సమస్యలను వైద్యున్ని అడిగి అర్ధమయ్యే భాషలో తెలుసుకునే హక్కు ఉంటుంది.

రోగికి చికిత్స చేసే డాక్టర్ అర్హతలను కూడా కూడా రోగి లేదా సంరక్షకులు, కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకునే అధికారం ఉంటుంది.వైద్యం అందించడంలో నిర్లక్ష్యం జరిగి రోగి ప్రాణాలు కోల్పోయినప్పుడు లేదా సరైన చికిత్స చేయలేనప్పుడు ఐపీసీ 1860 లోని 52, 80,81, 83, 88, 90, 91, 92, 304-ఏ, 337, 338 సెక్షన్లను అనుసరించి క్రిమినల్ కేసు నమోదు చేయవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది.

చికిత్స తీసుకుంటుండగా వైద్యపరమైన నిర్లక్ష్యం జరిగి రోగి మరణిస్తే ఐపీసీ సెక్షన్ 304 - ఏ ను అనుసరించి డాక్టరును అరెస్టు చేయవచ్చు. ఈ నేరానికి రెండేళ్లు జైలు శిక్ష లేదా జరిమానా, లేదా జైలు శిక్ష, జరిమానా కలిపి విధించే అవకాశముంది.

రోగి ప్రాణాలతో ఉంటే ఐపీసీ 337, 338 కింద కేసు నమోదు చేయవచ్చని సుప్రీంకోర్టు తెలియజేసింది.

### 2. వైద్య నివేదికలు

రోగి లేదా రోగిని చూసుకునే సంరక్షకులకు అనారోగ్యానికి సంబంధించిన కేసు పత్రాలు, రికార్డులు, వైద్య పరీక్షల రిపోర్టులు అడిగే హక్కు ఉంటుంది. రోగి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన 24 గంటలు నుంచి 72 గంటలలోపువీటినతీసుకోవచ్చు. తగిన ఫీజు చెల్లించిన తర్వాత వీటిని పొందే హక్కు ఉంటుంది.

### 3. అత్యవసర చికిత్స

సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులన్నీ ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర చికిత్సను ఇవ్వాల్సి ఉంటుంది. ఇలాంటి సమయాల్లో రోగి నుంచి అడ్వాన్స్ చెల్లించమని డిమాండ్ చేయకూడదు.

రోగి ఫీజు చెల్లించే సామర్థ్యానికి అతీతంగా ఈ సేవలను అందించాల్సి ఉంటుంది.

### 4. రోగి అనుమతి.

రోగికి చికిత్స ఇచ్చేందుకు, ముఖ్యంగా ప్రాణాంతక సమస్యలకు చికిత్స అందిస్తున్న సమయంలో రోగి అనుమతి తీసుకోవడం తప్పనిసరి. ముఖ్యంగా కీమోథెరపీ లాంటి చికిత్సల్లో రోగి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ అనుమతిని రాతపూర్వకంగా తీసుకుని చికిత్స మొదలుపెట్టాలి.ఇలాంటి కేసును ఒకటి ఉదహరిస్తూ, "2016లో తెలంగాణాలో 22ఏళ్ల అబ్బాయి ఎత్తు పెరిగేందుకు చేయించుకున్న శస్త్ర చికిత్స విఫలం కావడంతో ఆ అబ్బాయి నడవలేని స్థితికి చేరుకున్నాడు" అని చెప్పారు.

ఈ శస్త్ర చికిత్స చేసేందుకు ఆస్పత్రి వర్గాలు తల్లితండ్రుల అనుమతి తీసుకోలేదు. అబ్బాయి మేజర్ కావడంతో తల్లితండ్రుల అనుమతి తీసుకోలేదని ఆస్పత్రి వర్గాలు వాదించాయి.ఈ కేసులో తెలంగాణ రాష్ట్ర మెడికల్ కమీషన్ ఈ శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ ను బాధ్యుని చేసి రెండేళ్ల సస్పెన్షన్ విధించింది."కానీ, ఈ సస్పెన్షన్లు, జరిమానాలు తాత్కాలికమే" కొంతమంది నిపుణులు అభిప్రాయపడ్డారు.

### 5. వ్యక్తిగత గోప్యత, విశ్వాసం

రోగులందరికీ తమ వివరాలను గోప్యంగా ఉంచమని అడిగే హక్కు ఉంటుంది. ప్రజా ప్రయోజనం ఉన్నప్పుడు తప్ప వేరే ఎటువంటి పరిస్థితుల్లోనూ డాక్టర్లు రోగి ఆరోగ్య పరిస్థితి గురించి బహిరంగంగా వెల్లడి చేయకూడదు.ఒక స్త్రీకి పురుష డాక్టర్ చికిత్స అందిస్తున్న సమయంలో మరొక మహిళను తన పక్కనే ఉండమని చెప్పే హక్కు కూడా రోగికి ఉంటుంది.

### 6. మరొక డాక్టర్ అభిప్రాయం

ప్రతీ రోగి చికిత్స అందిస్తున్న డాక్టర్తో పాటు, మరొక డాక్టర్ను సంప్రదించే హక్కు ఉంటుంది. ఆస్పత్రి యాజమాన్యం రోగికుండే ఈ హక్కును గౌరవించాలి.

ఇలాంటప్పుడు యాజమాన్యాలు రోగికి అవసరమైన వైద్యపరమైన రికార్డులన్నిటినీ ఎటువంటి జాప్యం చేయకుండా ఇవ్వాలి. ఆస్పత్రి వివక్ష చూపిస్తే అది మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది.

### 7. ఆస్పత్రి వసూలు చేసే చార్జీల్లో పారదర్శకత

ఆస్పత్రి యాజమాన్యం వివిధ రోగాల చికిత్సకు తీసుకునే చార్జీల విషయంలో పారదర్శకత ఉండాలి. ఆస్పత్రిలో లభించే సౌకర్యాలు డిస్ప్లే బోర్డు, బ్రోచర్లో ఉంచాలి. ఫీజు చెల్లిస్తున్నప్పుడు ఆస్పత్రి అందించిన ప్రతీ సేవకు వివరంగా బిల్లు ఉండాలి.ఆస్పత్రి వసూలు చేసే చార్జీల వివరాల పట్టిక అందరికీ కనపడే చోట ఉంచాలి. ఒక బుక్లెట్ కూడా ఇవ్వాలి.

ఈ విషయంలో ఆస్పత్రి వివక్షతో ప్రవర్తిస్తే అది మానవహక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది.

### 8. వివక్షారహిత చికిత్స

రోగికి రోగం, స్థాయి, మతం, కులం, లింగం, వయసు, భాష, ప్రాంత బేధాలు చూపించకుండా చికిత్సను అందించాలి.

అయితే, డబ్బు, హెూదా ఉన్నవారికి ఆస్పత్రుల్లో లభించే శ్రద్ధ ప్రత్యేకంగా ఉంటుందని చాలా మంది ఆరోపిస్తుంటారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రైవేటు ఆస్పత్రుల మధ్య ఉండే తేడాలనే ఉదాహరణగా చెప్పొచ్చు.

### 9. నాణ్యమైన చికిత్స

ఆస్పత్రిలో రోగులకు కల్పించే భద్రత, రక్షణ గురించి అడిగే హక్కు రోగులకుంటుంది. ఆస్పత్రిలో పాటించే పరిశుభ్రత, ఇన్ఫెక్షన్లు సోకకుండా తీసుకునే చర్యలు గురించి తెలుసుకోవడంతో పాటు, పరిశుభ్రమైన నీరు అడిగే హక్కు కూడా ఉంటుంది.

కొన్ని ఆస్పత్రుల్లో పరిశుభ్రమైన బెడ్లు, టాయిలెట్లు లేవని, అపరిశుభ్రంగా ఉండే పరిసరాలు, పని చేయని వైద్య పరికరాలు, ఔషధాల కొరత గురించి ఫిర్యాదులు, వార్తలు వింటూనే ఉంటాం.కోవిడ్ మహమ్మారి ప్రబలిన సమయంలో ఆక్సిజన్, ఔషధాల కొరతతో పాటు వైద్య వ్యవస్థలోని అనేక లోపాలు చర్చకు వచ్చాయి.

### 10. ప్రత్యామ్నాయ చికిత్స

రోగి ఆస్పత్రిలో తీసుకుంటున్న చికిత్సతో పాటు ప్రత్యామ్నాయ చికిత్సను అడిగే హక్కు కూడా ఉంటుంది. అయితే, ఇందుకు పూర్తి బాధ్యతను రోగి, బంధువులు లేదా కుటుంబ సభ్యులు వహించాల్సి ఉంటుంది. ఔషధాలు, వైద్య పరీక్షలకు వెళ్లాల్సిన కేంద్రాన్ని ఎంపిక చేసుకునే అధికారం కూడా రోగులకుంటుంది.

### 11. ఔషధాలను, వైద్య పరీక్షలను చేయించుకునే హక్కు

ఆస్పత్రిలో వైద్యులు రోగులకు ఔషధాలను సూచించినప్పుడు అవి రిజిస్టర్డ్ సంస్థల నుంచి కొనుక్కునే అధికారం రోగికి ఉంటుంది.కానీ, చాలా కార్పొరేట్ ఆస్పత్రులు తమ ఆస్పత్రి డిస్పెన్సరీలోనే ఔషధాలు కొనుక్కోవాలని లేదా ఆస్పత్రి ల్యాబ్లలో మాత్రమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని కచ్చితంగా చెబుతూ ఉంటారు."చాలా సార్లు ఒక డాక్టర్ సూచించిన మందులు ఆస్పత్రి లేదా చుట్టు పక్కల ఉన్న డిస్పెన్సరీలలో తప్ప బయటెక్కడా దొరకవు" దీంతో, రోగికి వేరే మార్గం ఉండదు. డాక్టర్లు చెప్పినట్లు వినాల్సిందే. అనారోగ్యంతో బాధపడుతూ హక్కుల కోసం పోరాడే శక్తిఎవరికుంటుంది? ఇదే ఆస్పత్రుల పాలిట వరం మారింది.

### 12. ఆస్పత్రి బదిలీ

రోగి చికిత్స పొందుతున్న ఆస్పత్రి నుంచి వేరే ఆస్పత్రికి మారినా కూడా ముందు చేరిన ఆస్పత్రి నుంచి చికిత్సను పొందే హక్కు ఉంటుంది.

### 13. క్లినికల్ ట్రయల్స్లో పాల్గొంటున్న రోగులకు ప్రత్యేక భద్రత

క్లినికల్ ట్రయల్స్లో పాల్గొంటున్న రోగులకు ప్రత్యేక భద్రత కల్పించాలి. క్లినికల్ ట్రయల్స్ ను సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిబంధనల కనుగుణంగా నిర్వహించాలి.

### 14. బయోమెడికల్ , హెల్త్ రీసెర్చ్

బయోమెడికల్ , హెల్త్ రీసెర్చ్లో పాల్గొంటున్న వారికి కూడా తగిన భద్రత కల్పించాలి.

### 15. మృతులను ఆస్పత్రి నుంచి తీసుకుని వెళ్లే హక్కు

ఆస్పత్రిలో ఫీజు చెల్లించలేదని రోగులను ఆస్పత్రిలో బంధించి ఉంచేందుకు వీలు లేదు.ఇదే నిబంధన చనిపోయిన వారికి కూడా వర్తిస్తుంది. రోగి మృతదేహాన్ని ఆస్పత్రిలో బంధించి ఉంచేందుకు లేదు.

కోవిడ్ సమయంలో మృతులను వారి కుటుంబాలకు అప్పగించాలని, వారి అంత్యక్రియలు మాత్రం కోవిడ్ నిబంధనలకనుగుణంగా నిర్వహించాలని సూచిస్తూ కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ జులై 2020లో ఆదేశాలు జారీ చేసింది.

### 16. అవగాహన

రోగికున్న హక్కులు, వైద్యం, ఇన్సూరెన్సు పథకాలు గురించి రోగికి, కుటుంబ సభ్యులకు తెలియచేయాల్సిన అవసరముంది.

### 17. రోగి సమస్యల పరిష్కారం

రోగి చికిత్స పొందిన ఆస్పత్రి గురించి ఫీడ్ బ్యాక్ ఇవ్వడం, ఫిర్యాదులు కామెంట్ చేసే హక్కు ఉంటుంది.దీనికి సంబంధించిన వివరాలను కూడా ఆస్పత్రి అందించాల్సి ఉంటుంది."కేసుల్లో రోగికి లభించే పరిహారం గురించి చెబుతూ, "వైద్య నిర్లక్ష్యం వల్ల మరణం ఏర్పడితే, సదరు వ్యక్తి బ్రతికి ఉండగా సంపాదించే ఆదాయం, ఆర్థిక పరిస్థితిని ఆధారంగా చేసుకుని కోర్టులు పరిహారాన్ని నిర్ణయిస్తాయి"

అయితే, రోగులకు హక్కులతో పాటు కొన్ని బాధ్యతలు కూడా




ఉంటాయి.

రోగులు తమ ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్నంతటినీ దాచిపెట్టకుండా వైద్యులకు తెలియచేయాలి.

రోగులు చికిత్స తీసుకుంటున్న సమయంలో డాక్టర్ కు సహకరించి, వైద్యుల సూచనలను పాటించాలి.

ఆస్పత్రి నియమాలు పాటిస్తూ, తోటి రోగులకు, సిబ్బందికి ఇబ్బంది కలిగించకుండా ప్రవర్తించాలి. ఆస్పత్రి పరిసరాలను అపరిశుభ్రం చేయకూడదు.

డాక్టర్ , వైద్య సిబ్బందితో మర్యాదగా ప్రవర్తించాలి. సమస్య ఎటువంటిదైనా డాక్టర్, ఆస్పత్రి సిబ్బందితో అనుచితంగా ప్రవర్తించడం, హింసకు పాల్పడడం, అల్లరి చేయడం లాంటి పనులు చేయకూడదు.

రోగులు చికిత్సను నిరాకరిస్తే అందుకు బాధ్యతను వారే వహించాలి.

ఇక గతంలో18 జిల్లాల్లో తనిఖీలు

వైద్యాధికారులు ఇప్పటివరకు 18 జిల్లా ల్లోని 311 దవాఖానల్లో తనిఖీలు చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 21 దవాఖానలను సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఏడు, వికారాబాద్లో 5, సంగారెడ్డి, ములుగు జిల్లాల్లో 3 చొప్పున, భద్రా ద్రి కొత్తగూడెంలో రెండు, జగిత్యాల జిల్లాలో ఒక దవాఖానను మూసివేశారు.

నిబంధనలు పాటించని 83 దవాఖానలకు నోటీసులిచ్చారు. వీటిలో అత్యధికంగా రం గారెడ్డి జిల్లాలో 20 దవాఖానలున్నాయి. వసతులు సరిగా లేని ఏడు దవాఖానలకు జరిమానా విధించారు. ఇందులో ఐదు వికారాబాద్ జిల్లాలోనే ఉన్నాయి.వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్న 28 మంది ప్రభుత్వ వైద్యులు దొరికినట్టు సమాచారం. వీరికి సోకాజ్ నోటీసులు జా రీ చేసినట్టు విశ్వసనీయ సమాచారం.రంగారెడ్డి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న 7 దవాఖానలు సీజ్ చేసి, 18 దవాఖానలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

మరి హైదరాబాదులో ఇంతవరకు కూడా ఏ హాస్పిటల్ కూడా నోటీసులు గానీ లేక పట్టుబడడం ఎందుకు జరగడం లేదు. అంటే అధికారులు నిమ్మకు నీరెత్తి నట్టుగా. చూసి చూడనట్టుగా కనిపిస్తుంది . అధిక శాతం ప్రైవేట్ హాస్పిటల్లో హైదరాబాద్. రంగారెడ్డి. జిల్లాలోనే ఉన్నాయి కాబట్టి అధికారులు లంచాలకు మరిగి విధి నిర్వహణ జాప్యం చేస్తున్నారని నగ్నసత్యం. అటెండర్ స్థాయి నుండి పై అధికారుల వరకు లక్షల రూపాయలు పోగు చేసుకుంటున్నారని మేధావులు ప్రజలు అనుకుంటున్నారు .చూసి చూడనట్టు పెద్ద ప్రైవేట్ హాస్పిటల్ విడిచిపెట్టి చిన్న చిన్న హాస్పిటల్ పైన దృష్టి పెట్టడం. వారికి నోటీసులు పంపడం వరకే అధికారులు చేస్తున్నారు .ప్రైవేటు ఆసుపత్రి లు గతంలో ఎప్పుడు కూడా రాజకీయ పార్టీలకు చందాలు ఇవ్వకుండా ఉండేది. కానీ ఇప్పుడు కొత్త గా రాజకీయ పార్టీలకు చెందాలు బాండ్లు ఇవ్వడం పరిపాటిగా మారింది. అంటే వైద్యం ఇష్టం వచ్చినట్టు చేసుకోవచ్చు ఇష్టం వచ్చినట్లు బిల్లు వేసుకోవచ్చు చూసి చూడనట్టుగా రాజకీయ అధికారంలో మేము చెప్పిందే వేదం నేను చేసింది వేదం అన్నట్లుగా ఉంది. గత ప్రభుత్వంలో యధా రాజా తథా ప్రజా అన్నట్టుగా తెలంగాణ లో నడిచింది.

ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్ ప్రభుత్వం ప్రైవేట్ హాస్పిటల్ను కట్టడి చేసినట్టుగా చేస్తుందని ఆశిద్దాం.

**- మన్నారం నాగరాజు**
**వ్యాసకర్త: రాష్ట్ర అధ్యక్షుడు**
**తెలంగాణ లోక్సత్తా పార్టీ**





## తెలుగు దేశం పార్టీతోనే
# మహిళా సాధికారత

- మహిళల కోసం టీడీపీ తెచ్చిన ప్రత్యేక పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశాడు
- తన ఆదాయం కోసం నాసిరకం మద్యంతో సిఎం మహిళల తాళిబొట్లు తెంచాడు
- వైసీపీ పాలనలో రాష్ట్రం గంజాయి, డ్రగ్స్ కు కేంద్రంగా మారిపోయింది
- కుప్పం వచ్చిన ప్రతి సారీ నాకు నూతన శక్తి వస్తుంది
- కుప్పంలో నాడు ఇంటికి రెండు ఆవులు ఉండాలి అంటే ఎగతాళి చేశారు
- నేడు అదే కుప్పం పాల ఉత్పత్తిలో రికార్డులు సృష్టించింది
- వైసీపీకి ఎవరు ఓటు వేసినా సమాజానికి ద్రోహం చేసినట్లే
- సిద్దం అంటున్న జగన్ ను ఓడించడానికి జనమంతా సిద్ధం అంటున్నారు
- కుప్పంలో మహిళా సదస్సులో టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యలు
- చిత్తూరు ఎంపీగా పోటీ చేస్తున్న దగ్గుమళ్ల ప్రసాదరావును ఆశీర్వదించమని విజ్ఞప్తి
- కుప్పం మహిళా సదస్సులో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగం వివరాలు

**కుప్పం,మార్చి25(వెలుతురు):** రాష్ట్రం, దేశంలో మొట్టమొదటిసారిగా మహిళల అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడిన ఏకైక పార్టీ టీడీపీ. మొదటి సారిగా ఎన్టీఆర్ మీ గురించి ఆలోచించి ఆస్తిలో సమానహక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసు కొచ్చాం. సర్పంచులు, ఎంపీటీసలు, జడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు మహి ళలు అయ్యారంటే దానికి ఎన్టీఆర్ ఇచ్చిన 8 శాతం రిజర్వేషన్లే కారణం.

మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొచ్చాం. చదువుకోని మహిళలను ఇంటికొకరి చొప్పున డ్వాక్రా సంఘాలు పెట్టాం. మిమ్మల్ని ఎగతాళి చేసే రోజుల నుండి ఇంటిని కాపాడే పరిస్థితి వచ్చారని నిరూపించింది టీడీపీనే.



మహిళల కోసం వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టాం. లక్షల మంది మహిళల జీవితాలు బాగున్నాయంటే అది టీడీపీ చొరవ.

నేను మొదటి సారి కుప్పం వచ్చినప్పుడు డ్వాక్రా సంఘాలు లేవు..కానీ ఇప్పుడు 60 వేల మంది ఉన్నారు. డ్వాక్రా సంఘాలతో పాటు పాడిపరిశ్రమను ప్రోత్సహించాం.

ఇంటికి రెండు ఆవులు పట్టిస్తా అంటే నవ్వారు...ఇప్పుడు కుప్పంలో 4 నాలుగు లక్షల లీటర్ల పాలు సేకరణ జరుగుతోంది.

మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి వేసిన మొదటి అడుగు పాడిపరిశ్రమ.

నా తల్లిని చిన్నతనంలో చూశాను...కట్టెల పొయ్యితో ఇబ్బంది పడేది. కట్టెల పొయ్యిలు పోయి మహిళలు ఇబ్బంది లేకుండా ఉండాలని దీపం పథకం ద్వారా వంటగ్యాస్ అందించాను.

మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే ఆత్మగౌరవం పేరిట మరుగుదొడ్లు కట్టించాం. మధ్యాహ్న భోజన పథకం పెట్టి అందులోనూ మహిళలకు అవకాశం కల్పించాం. అంగన్వాడీ, రేషన్ షాపులు, సుజల



స్రవంతి వాటర్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేసి మహిళలకు అవకాశం కల్పించాం.

ఒంటరి మహిళలకు పెన్షన్ విధానానికి శ్రీకారం చుట్టింది టీడీపీనే. స్కూలుకు వెళ్లడానికి ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుంటే ఆడపిల్లలందరికీ సైకిళ్లు అందించాం.

ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టాం. కండక్టర్లుగా కూడా మహిళలను నియమించాం.

ప్రతి కిలోమీటరుకు ఒక ఎలమెంటరీ స్కూలు, ప్రతి 3 కి.మీ అప్పర్ ప్రైమరీ, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, రెవెన్యూ డివిజన్ కు ఒక ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకొచ్చాం.

పసుపుకుంకమ ద్వారా రూ.8,800 కోట్లు అందించి... రూ.10 వేల కోట్లు డ్వాక్రా రుణాలు మాఫీ చేశాం. ఉచితంగా 11 రకాల వైద్య సదుపాయాలు అందించాం.

అన్న అమృత హస్తం కింద గర్భిణులకు పరీక్షలు, బేబీ కిట్లు కూడా అందించాం. తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్, బాలామృతంతో పాటు ప్రసవించినప్పుడు రూ.5,500 ఆర్థికసాయం అందించాం. పెళ్లికానుకలతో పాటు ఒక అన్నగా సామూహిక సీమంతాలు నిర్వహించాం.

కానీ ఇవన్నీ ఇప్పుడు ఉన్నాయా.? ఆడపిల్లలకు జగన్ ప్రభుత్వం ఏం చేసింది.

కొత్త పథకాలకు శ్రీకారం చుట్టాం...ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమంది ఆడబిడ్డలకు నెలకు రూ.15 వందలు ఆడబిడ్డ నిధి కింద అందిస్తాం. నేరుగా మీ అకౌంట్లోకే డబ్బులు వస్తాయి.

ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికి రూ.15 వేలు అందిస్తాం.

గ్యాస్ ధరలు పెరిగాయి...పెట్రోల్, డీజల్, కందిపప్పు, చింతపండు, పంచదార అన్ని ధరలు పెరిగాయి. మద్యం ధరకు రెక్కలు వచ్చాయి. క్వార్టర్ మద్యం రూ.60 నుండి 200లకు పెంచి వంద దోచేసిన జలగ జగన్.

నాసిరకం మద్యంతో ఆడబిడ్డల తాళిబొట్లు తెంచాడు. మీకు ఇచ్చేది రూ.10లు..దోచేది రూ.100లు. జలగ మాదిరిగా జగన్ జనం రక్తం తాగుతున్నారు.



కుప్పంలో రాళ్లు, ఇసుకను కూడా దోచుకున్నారు. రౌడీలు జాగ్రత్తగా ఉండాలి...జజారులో నిలబెడతా.

రాష్ట్రంలో మహిళలంతా టీడీపీ పక్షమే. టీడీపీకి ఓటేస్తే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని భర్తలకు మహిళలు చెప్పాలి.

నన్నే ఎన్నో సార్లు వేదించారు. అసెంబ్లీలో నన్ను తిట్టారు. రాజకీయాల్లో లేని నా సతీమణి భువనేశ్వరిని అవమానించారు.

నాడే చెప్పా...కౌరవసభను గౌరవసభగా చేసి సీఎంగానే అడుగుపెడతానని. మీ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే ఈ 40 రోజులు మీరు కష్టపడి టీడీపీని గెలిపించాలి.

ఎక్కడికి వెళ్లినా రాని ఆనందం కుప్పం వస్తే ఉంటుంది. నాకు స్ఫూర్తి కుప్పం. మీ నిండు మనసుతో నన్ను 7 సార్లు ఆదరించి గెలిపించారు.

మళ్లీ గెలిచే ముందు మీ ఆశీర్వాదం కోసం వచ్చాను. నిజమైన దేవతలు ఆడబిడ్డలే.

ఆడబిడ్డలు కోరుతున్నా...మీకు అండగా ఉంటా. మీ ద్వారా మీ



కుటుంబాన్ని బాగు చేసే పరిస్థితి రావాలి...మీ ఆదాయాన్ని పెంచి చూపిస్తాం.

జగన్ లా రూ.10 ఇచ్చి వంద కొట్టేసే ఆలోచన నాది కాదు. సంపద సృష్టించి మీ ఆదాయాన్ని పెంచుతా. రూ.10లు ఇచ్చి రూ.100 సంపాదించే మార్గాన్ని చూపిస్తా.

సంపద సృష్టిస్తూ పేదరికం లేని సమాజం చేస్తా.

నేను సీఎంగా ఉన్నప్పుడు గురజాలలో ముస్లిం బాలికపై అత్యాచారం జరిగింది...24 గంటల్లో పట్టుకోవాలని ఆదేశించ దంతో చెట్టుకు ఉరేసుకుని నిందుతుడు చనిపోయాడు.

ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు. నేడు రాష్ట్రంలో గంజాయిని వాణిజ్య పంట చేశారు. డబ్బులకు కక్కుర్తి పడి విదేశాల నుండి డ్రగ్స్ తెస్తున్నారు.

జగన్ తన చీకటి వ్యాపారాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. అవసరం అయితే మహిళలకు ప్రత్యేక చట్టం తెచ్చి రక్షణ కల్పిస్తాం.

మహిళలు పూర్తిగా రాజకీయాల్లోకి వస్తే కుర్చీ కోసం మగవారు ఎతుక్కునే పరిస్థితి వస్తుంది.

45 ఏళ్లుగా ఆదరిస్తున్న ప్రజలకు రుణపడి ఉన్నా. అన్నగా.. తమ్ముడిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నా...వచ్చే ఎన్నికల్లో మనందరి లక్ష్యం లక్ష మెజారిటీనే పెట్టుకోవాలి.

నియోజకవర్గంలో 75 శాతం ఓట్లు టీడీపీకే రావాలి. రాష్ట్రం, పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించేవారు వైసీపీకి ఓటు వేయరు.

కుప్పంలో టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు. గౌనివారి శ్రీనివాసులను 30 రోజులు జైల్లో పెట్టారు.

నేను బతికేది రాష్ట్రం, ప్రజల కోసం. గాడి తప్పిన పాలనను మళ్లీ గాడిలో పెడతా.

ఏకపక్షంగా ఎన్నికలు జరగాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలి. నాకు ముఖ్యమంత్రి పదవి కొత్తకాదు. నాకు ముఖ్యం రాష్ట్రం, ప్రజలు.

ప్రపంచం అభివృద్ధిలో ముందుకు వెళ్తుంటే ఏపీ తిరోగమనంలో వెళ్తోంది.

నేను ఎన్నికల కోసం ఇక్కడికి రాలేదు. కల్లిబొల్లి మాటలు చెప్పేందుకు వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. సిద్దం అంటున్న వైసీపీని ఓడించడానికి జనమంతా సిద్దంగా ఉన్నారు.

క్వార్టర్ బాటిల్, గంజాయి ఇవ్వడానిక సిద్ధంగా ఉన్నారు. వీళ్ల చెప్పి చేయించే నేరాలు...ఘోరాలు చేస్తే జీవితాలు నష్టపోతాయి.

వైసీపీకి పని చేస్తే కుటుంబాలకు, సమాజానికి ద్రోహం చేసినట్లే. జగన్ ను ఇంటికి పంపడానికి మహిళలంతా సిద్ధంగా ఉన్నారు.

పథకాలు తీసేస్తామని వాలంటీర్లు బెదిరిస్తున్నారు...అవి మీ డబ్బులే వారి డబ్బులు కాదు.

రాష్ట్రంలోనే ఎక్కువ మెజారిటీ వచ్చే నియోజకవర్గం కుప్పమే అవ్వాలి. కుప్పం ప్రజలకు ఏం చేయాలో నేను చూసుకుంటా.

కుప్పం ప్రజలు నన్ను మనసులో పెట్టుకుని చూసుకున్నారు. నన్ను గెలిపించిన కుప్పం ప్రజలను ఎప్పుడూ మర్చిపోను. మనం ఒకరి జోలికివెళ్లం..మన జోలికి వస్తే వదిలిపెట్టం.

# తప్పకుండా ప్రజాక్షేత్రంలో ఉంటా...



- తాత్కాలికంగా ఓటమిని అంగీకరిస్తున్నా... ప్రస్తుతం మూడు అడుగులు వెనక్కి వేశా
- మూడు వారాల్లో ఎన్ని అడుగులు ముందుకు వేస్తానో చూస్కో జగన్మోహన్ రెడ్డి
- తప్పు చేసిన వారు తమ తప్పులను సరిదిద్దుకుంటారని ఆశాభావంతో ఉన్నాను
- లేకపోతే ప్రజలే సరి చేస్తారని మరింత ఆశాభావంతో ఉన్నా
- నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు

**నరసాపురం, మార్చి25(వెలుతురు):** రానున్న ఎన్నికల్లో తప్పకుండా ప్రజాక్షేత్రంలో ఉంటానని నరసాపురం ఎంపీ రఘురామకృష్ణం రాజు తేల్చి చెప్పారు. నర సాపురం స్థానాన్ని పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించగా, తాజాగా చోటు చేసుకున్న పరిణామాలపై ఎంతోమంది ఆందోళన వ్యక్తం చేస్తూ ఫోన్లు చేశారని, మెసేజ్ పంపారని తెలిపారు. ప్రత్యే కించి మహిళలు తమ అభిమానాన్ని ప్రదర్శిస్తూ పంపిన మెసేజ్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నా వద్ద ఉన్న రెండు ఫోన్లు మోగుతూనే ఉన్నాయని, వాటిని ఎత్తలేకపోయానని చెప్పారు. నాపై అభిమానం ఉన్న ఎంతో మంది ఇది నిజమేనా రాజుగారు... అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారని తెలిపారు. అయితే నేను ఎటువంటి ఆందోళనలో లేను. అలాగని ఆనందంగా ఉన్నానని చెప్పడం లేదని రఘురామకృష్ణం రాజు వెల్లడించారు.

జీవితం అనేది ఆట వంటిది, దాన్ని నేను ఆడాను. సవాల్ ను స్వీకరించాలని తెలిపారు. నరసాపురం స్థానాన్ని కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో, ఆ ప్రత్యేక పరిస్థితులు ఏమిటో పిల్ల సజ్జల నడిపే వెబ్సైట్లు, నీలి కూలి మీడియా ఛానెల్స్ ఇప్పటికే వెల్లడించాయ న్నారు. జగన్మోహన్ రెడ్డి, ఆర్, ఆర్ ఆర్ కు షాక్ ఇవ్వబోతు న్నారని రాసి, ప్రసారాలు చేశారు. రఘురామకృష్ణం రాజుకు జగన్మోహన్ రెడ్డి బిజెపి నుంచి సీటు రానివ్వరని ముందే పిల్ల సజ్జల వెబ్సైట్లు, నీలి కూలి మీడియా ఛానల్స్ ముందే చెప్పారని గుర్తు చేశారు.

వాడు నన్ను డిస్ క్వాలిఫై చేయాలని చూశాడు. జైల్లో చంపే ప్రయత్నం చేశాడు. తన మతానికి చెందిన ఒక అధికారిని అడ్డం పెట్టుకొని, ఇక్కడి ప్రభుత్వ అధినేతలతో కుమ్మక్కై నన్ను అక్రమంగా అరెస్టు చేయించి జైల్లో చంపేందుకు చేసిన ప్రయ త్నాలన్నింటిలోను విఫలమయ్యాడు. పోలీసులను అడ్డం పెట్టుకుని కూడా లేపేయాలని చూశాడు. కానీ ఫెయిల్ అయ్యాడు. ప్రతి ఒక్కరికి ప్రతిసారి విజయం దక్కదని, తాత్కాలికంగా జగన్మోహన్ రెడ్డి విజయం సాధించారని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

నా అపజయాన్ని అంగీకరిస్తున్నాను. జగన్మోహన్ రెడ్డి ఇంత పని చేస్తాడని, చేయగలడని తెలిసినప్పటికీ, ఏ మూలనో నాకు ఒక నమ్మకం విశ్వాసం ఉండడంతో తేలికగా తీసుకున్నానని తెలిపారు.

### నాలుగేళ్లుగా పోరాడాను... ఇప్పుడు మూడు అడుగులు వెనక్కి వేస్తున్నా

గత నాలుగేళ్లుగా జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమాలు అరాచకాలపై పోరాటం చేశానని, ప్రస్తుతం మూడు అడుగులు వెనక్కి వేస్తున్నానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. తాత్కాలి కంగా జగన్మోహన్ రెడ్డి సక్సెస్ అయిన రానున్న రోజుల్లో ప్రజా బలంతో, ప్రజల అండతో ప్రతి వ్యక్తి చేత ముందడుగు వేయించి వాన్ని ఆద పాతాళానికి తొక్క పోతే నా పేరు రఘు కాదని సవాల్ చేశారు.

తాత్కాలికంగా అపజయాన్ని అంగీకరించాలి తప్పదన్న ఆయన, నరసాపురం స్థానాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభావం వల్ల నాకు కేటాయించలేదని చెప్పారు. సోము వీర్రాజుకు, జగన్మోహన్ రెడ్డికి ఉన్న సాన్నిహిత్యం అందరికీ తెలిసిందే నన్న ఆయన, సోము వీర్రాజు ద్వారా జగన్మోహన్ రెడ్డి నాకు సీటు రాకుండా అడ్డుకోగలిగారని నాకున్న సోర్సెస్ ద్వారా తెలిసింది.

నరసాపురం స్థానం దక్కలేదు. ఈ స్థానం నుంచి పోటీ చేస్తానా? లేకపోతే మరొక స్థానం నుంచి పోటీ చేస్తానా? అన్నది కాలమే సమాధానం చెబుతుందని రఘురామ కృష్ణంరాజు వెల్ల డించారు. జగన్మోహన్ రెడ్డి అనుకున్నది మాత్రం జరగనివ్వనని మరొకసారి స్పష్టం చేశారు.

జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసిన, ఆ పార్టీకి ఓటు వేసిన ఒకటేనన్న అపోహ కలిగించే ప్రయత్నంలో భాగమే ఇది

జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసిన ఆ పార్టీకి ఓటు వేసిన ఒకటే నన్న అపోహ ప్రజల్లో కలిగించి తన పబ్బం గడుపు కోవడానికి చేసిన ప్రయత్నమే ఇది అని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. నన్ను అభిమానించే వారందరినీ కొన్ని పార్టీలకు దూరం చేయాలనే కుట్రలో ప్రస్తుతానికి జగన్మోహన్ రెడ్డి సక్సెస్ అయినట్టే కనిపించినప్పటికీ, త్వరలోనే ప్రజలంతా రియలైజ్ అవుతారని చెప్పారు.

రానున్న ఎన్నికల్లో కచ్చితంగా కూటమి విజయం సాధి స్తుందని, జగన్మోహన్ రెడ్డి చీఫ్ ట్రిక్స్ పనిచేయవని తేల్చి చెప్పారు. నరసాపురం స్థానాన్ని బిజెపి నాయకత్వం శ్రీనివాస్ వర్మ అనే వ్యక్తికి కేటాయించిందన్న ఆయన, నాకు పదవే అనుభవించాలని కోరిక ఉంటే ఆ పనికిమాలిన వాడికి తలొగ్గితే... నాలుగేళ్ల పాటు ఢిల్లీలో ఉంటూ అజ్ఞాతవాసం గడపాల్సిన అవసరం ఉండేది కాదన్నారు.

పదవి అన్నదే ముఖ్యమని అనుకొని ఉంటే... నాకు పోరాడ వలసిన అవసరమే లేదని చెప్పారు. పనికిమాలిన పార్టీలో చేరి ప్రజలకు అన్యాయం చేశానన్న కించిత్ గిల్టీ ఫీలింగ్ వల్లే ప్రాణాలకు తెగించి పోరాటం చేశానని చెప్పారు. అమరావతి రైతులకు చేసిన అన్యాయం, సొంత బాబాయిని హత్య చేసిన వైనం, కోడి కత్తితో తనని తానే పొడిపించుకున్నటువంటి ఆగ డాలు చూసి తరువాత అంతరాత్మ ఒప్పుకోక జగన్మోహన్ రెడ్డి పై తిరుగుబాటు చేశానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

నేను జగన్మోహన్ రెడ్డిపై తిరుగుబాటు చేసే సమయంలో మరో 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా అతనే కొనసాగుతాడని ప్రజలతోపాటు ప్రతిపక్షాలు కూడా భావించే పరిస్థితుల్లో దాదాపు సంవత్సరన్నర నుంచి రెండో సంవత్సరాల పాటు ఒంటరిగా నేను యుద్ధం చేశానని గుర్తు చేశారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలతో పాటు దేశంలో ఉన్న తెలుగు వారందరికీ, జగన్మోహన్ రెడ్డిని అసహ్యించుకునే ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమేనని గుర్తు చేశారు.

ఒక మంచి ఆశయంతో ఈ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై పోరాటం చేశాను. మంచి ఆశయాలు కలిగి ఉన్న తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడుతో కలిసి నడవాలని ఉద్దేశంతో, ప్రజల్లో ఎంతోమంది నాపై ఆదరాభి మానాలను కురిపిస్తున్నప్పటికీ, ఇంత మంచి పార్టీ ఉన్నప్పుడు, మరొక పార్టీ అవసరమేమిటని ఆలోచించానన్నారు.

అదే దృక్పథంతో ముందుకు వెళ్లాలని, ఇప్పటికీ అదే దృక్పథంతో కొనసాగుతున్నానని చెప్పారు. రాజకీయ వత్తిళ్ల కార ణంగా రాజకీయంగా కొంత సెట్ బ్యాక్ వచ్చిన మాట వాస్తవ మేనని, ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉందన్నారు. తప్పులు చేసినవారికి సరి చేసుకోవడానికి సమయం ఉందన్న రఘురామ కృష్ణంరాజు, పార్టీలు గత్యంతరం లేని పరిస్థితుల్లో కొన్ని నిర్ణయాలు తీసుకొని ఉండవచ్చునని అన్నారు.

కొంతమంది దీన్ని మోసం, అన్యాయమని అనవచ్చు, నేను మాత్రం మోసం అన్యాయం అని అనడం లేదన్నారు.

పార్టీలు అన్యాయం చేసిన ప్రజలు అన్యాయం చేయరనే నమ్మకంతో ఉన్నానని రఘు రామ కృష్ణంరాజు వెల్లడించారు. నాకు పదవి ముఖ్యం కాదని పునరుద్ఘాటించిన ఆయన, ఒక పదవిలో ఉంటే అన్యాయం చేస్తున్న వారిని ప్రశ్నించడంతోపాటు, మన వేదనను అవతలి వారు పరిగణలోకి తీసుకునే విధంగా ప్రశ్నించే గొంతు అవసరమని చెప్పారు.

నా గొంతు తెంపడానికి ప్రయత్నించినా కూడా ప్రజల పక్షాన నా గొంతును వినిపించానని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిరంతరం ప్రశ్నించే గొంతు వినిపించే ప్రయత్నంలో ఉంటాన న్నారు. ఒకవేళ తప్పు చేసిన వారు సరిదిద్దుకోకపోతే, ప్రజలే ముందుకు వచ్చి తప్పులు సరి చేస్తారన్న ఆశాభావంతో ఉన్నానన్న ఆయన, నన్ను ప్రేమించే పార్టీలు ఉన్నాయని, నన్ను ప్రేమించే వ్యక్తులు ఉన్నారనే విశ్వాసంతో తప్పకుండా ఎన్నికల్లో పాల్గొన్న పాల్గొనకపోయినా, ఇప్పటికే ఎంపీగా ఉన్నాను కాబట్టి కొంతమేరకు సమస్యలను పరిష్కరించగలిగానని చెప్పారు.

కూటమి విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశాక సమస్యలు అనేవి ఉండవని పేర్కొన్నారు. అయితే ప్రజాస్వామ్యం బలవకూడదని దృక్పథం నాకుంది. పక్క పార్టీలలో కూడా నిర్ణయాలను ప్రభావితం చేస్తున్న ప్రస్తుత పాలక పక్షాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రజలతో కలిసి పోరాటం చేస్తానని తేల్చి చెప్పారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

ఓం శ్రీ సత్యనారాయణ స్వామి నమః




గణపతి





సుబ్రమణ్యస్వామి



నమో పార్వతి పతయే నమః



శ్లో॥ ఓంకార మంత్ర సంయుక్తం, నిత్యం ధ్యాయంతి యోగినః కామదం మోక్షదం తస్మై ఓంకారాయ నమో నమః ॥

# శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో

గణపతి, సుబ్రమణ్యస్వామి , పార్వతి పరమేశ్వరులు,సత్యనారాయణ స్వామి , అభయాంజనేయ స్వామి , నవగ్రహాలు

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక

అభయ ఆంజనేయ



నవగ్రహాలు



స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయన
ఫాల్గుణ మాస బహుళ సప్తమి
తేది 01-04-2024 నుండి 04-04-2024 వరకు

## కార్యక్రమములు

01.04.2024 సా॥ 4.30 ని॥లకు గణపతి పూజ, విగ్రహాముల ఊరేగింపు.

02.04.2024 ఉ ॥ 8.00 గం॥లకు గణపతి పూజ , పుణ్యాహవాచనం, రక్షా బంధన అఖండ దీపారాధన, ఋత్విక్ వరణ అంకురారోపణ, యాగశాల ప్రవేశం, యోగిని వాస్తూ క్షేత్రపాలక నవగ్రహా సర్వతో భద్ర మండప అవాహన షోడశ ఉపచార పూజలు జలాధివాసం, అగ్ని ప్రతిష్ఠ, అనంతరం అన్న ప్రసాదాన వితరణ.
సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ప్రతిష్ఠ , విగ్రహాలకు క్షీరాధివాసం, ఆవాహిత దేవత హోమాలు.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్థ ప్రసాదాల వితరణ.

03.04.2024 ఉ ॥ 8.00 గం॥లకు అవాహిత దేవతా మండప పూజలు, మూలమంత్ర హోమాలు , ధాన్యాధివాసం.
మం ॥ 12.30 ని॥ లకు అన్న ప్రసాదాల కార్యక్రమం. సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ఆవాహిత దేవత హోమము, ప్రతిష్ఠ మూర్తులకు ఫల, పుష్ప, శయ్యాధివాసం, చతుర్వేద స్వస్తి.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్థ ప్రసాదాల వితరణ.

04.04.2024 ఉ ॥ 6.00 గం॥లకు ప్రాతః కాల పూజలు , ఉ ॥ 7.47 ని ॥లకు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహా ప్రతిష్ఠ, అనంతరం పూర్ణాహుతి, బలిహరణ కుంభ నివేదన , విగ్రహాలకు నెత్రోన్మీమిళనం, అనంతరం ,

పార్వతి పరమేశ్వర, రమా సహిత సత్యనారాయణ స్వామి వార్ల శాంతి కళ్యాణం, బ్రహ్మణ ఆశీర్వచనము.

బ్రహ్మ శ్రీ వేద మూర్తులు లోక శ్రీకాంత్ శర్మ గారి ఆధ్వర్యంలో జరుపబడును.

ముఖ్యగమనిక :
విరాళాలు సమర్పించు భక్తులు
దేవాలయం వద్ద
సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

లోకాః సమస్తా సుఖినో భవన్తు

ఆహ్వానించువారు.
**శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం**
తుర్కయాంజాల్ 'X' రోడ్.



# జాలీగా.. బాలి వెళ్లొద్దామా...



నేలతల్లికి పచ్చని చీర చుట్టినట్టు పరుచుకున్న వరిచేలు, గత వైభవానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన పురాతన కట్టడాలు, అణువణువునా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఎన్నో ఆలయాలు, నోరూరించే రుచులతో ఆహార ప్రియులను కట్టిపడేసే వంటలు, అనేక రకాల జాతులకు చెందిన వానరాలకు ఆలావాలమైన అడవులు....ఇన్ని ప్రత్యేకలతో బాసిల్లుతుంది కాబట్టే బాలి పర్యాటకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. హనిమూన్ వెళ్లే జంటలకయినా, కుటుంబంతో ఆనందంగా విహారానికైనా, చివరకూ ఒంటరి పక్షులకయినా చక్కటి అనువైన  ప్రదేశం బాలి. ఇండోనేషియాకు ప్రధాన ఆదాయ వనరుగా బాసిల్లితున్న బాలి ఒక ద్వీపం. మరి ఒకసారి అక్కడి ప్రత్యేకలతను చూసొద్దాం పదండి...



### ఆధ్యాత్మికం...

బాలిలో దాదాపు 20వేలకు పైగా ఆలయాలు ఉన్నాయి. వీటన్నింటిని సందర్శించుకోవాలంటే ఈ వేసవి సెలవులు సరిపోవు. కాబట్టి ముఖ్యంగా చూడాల్సిన ఆలయాల జాబితాను తయారు చేసుకుని దాని ప్రకారం దర్శించుకుంటే బాగుంటుంది. వీటిలో సముద్రం మధ్యలో కొండ శిఖరం మీద వెలసిన 'తనాహ లాట్' ఆలయం, సముద్ర జీవుల ప్రదర్శనశాల, అగ్ని చుట్టూ నృత్యం చేసే కళాకారులతో అబేధ్యమైన కొండ మీద వెలసిన మరో ఆలయం 'ఉలువాటు'. బాలీయులు ఎక్కువగా సందర్శించే మరో ప్రముఖ ఆలయం 'మాతృ ఆలయం'. ఈ ఆలయాలను తప్పక సందర్శించాలి.

### ఆహారం...

భోజన ప్రియులకు చక్కటి విహార స్థలం బాలి. ఇక్కడ వడ్డించే ఆహారంలో ప్రధానంగా ఉండేవి కొబ్బరి, మసాలాలతో కూడిన మాంసం, సముద్ర ఆహారం. ఇక్కడి ప్రత్యేక వంటకాలు సతాయ్ (వేయించిన మాంసం), బాబీ గులింగ్ (ఉప్పు చల్లి వేయించిన పంది మాంసం), నాసీ గోరెంజ్ (సుగంధ ద్రవ్యాలు, మాంసం, కొబ్బరి, బియ్యంతో కలిపే వండే బాలీ ప్రత్యేక సంప్రాదాయ వంటకం).

### ఊయలలో విహరిద్దాం...

బాలి వెళ్లిన వారు ఎవరైనా తప్పక సందర్శించాల్సింది, ప్రయత్నించి చూడాల్సినవి ఊయలలు. 20మీటర్ల ఎత్తులో గాలిలో ఊగుతూ సముద్రాన్ని, ఆకాశాన్ని, అడవిని చూడటం ఒక వింత అనుభూతి. బాలిలోని 'ఉబుద్' ప్రాంతం ఈ ఊయలలకు ప్రసిద్ధి. ట్రెక్కింగ్, సీతాకోక చిలుకల ఉద్యావనవనానికి సమీపంలో ఉన్న ఉబుద్‌లో నాలుగు చోట్ల నాలుగు వేర్వేరు ఎత్తుల్లో ఉన్న ఈ ఊయలలను సాహిసికులు సందర్శించకుండ ఉండలేరు.

### వరి మడులు...

ద్వీపం అంతా పరుచుకున్న పచ్చటి వరిమడులు కనులవిందుగా ఉంటాయి. ఉబుద్స్ తెగలల్లాంగ్, తబనాన్స్ జతిలువిహ ఈ వరిమడులకు ప్రసిద్ధి గాంచాయి. ఫోటోగ్రాఫి అంటే ఆసక్తి ఉన్న వారు తమ కెమరాలకు పని చెప్పి అద్భుతమైన దృశ్యాలను బంధించవచ్చు.

### కోతులకు అడ్డా ఉబుద్ అడవి...

విభిన్న జాతులకు చెందిన కోతులకు ప్రసిద్ధి ఈ సంరక్షణా కేంద్రం. 'పెడంటిగల్'లో ఉన్న ఈ అడవిలో అడవి అందాలను ఆస్వాదిస్తూ వెళ్తు కోతులను చూడొచ్చు, స్వయంగా వాటికి మనమే ఆహారాన్ని పెట్టవచ్చు.

## అక్కడ...పురుషులకు నో ఎంట్రీ!

పురుషుల్లేని ప్రపంచంలోకి వెళిపోవాలని ఏదో ఒక క్షణంలో కొంతమంది మహిళలైనా అనుకొని ఉంటారు. అలాంటి వారి కోసమే ఏకంగా ఓ దీవి ఉందట. దాని పేరే 'సూపర్ షి ఐలాండ్'. ఈ దీవికి చేరుకోవాలంటే మీరు ఫిన్‌లాండ్ వెళ్లాల్సిందే. అమెరికాకు చెందిన క్రిస్టినా రోత్ అనే మహిళా వ్యాపారవేత్తకు ఈ



ఐడియా తట్టింది. ఓ కన్సెల్టింగ్ సంస్థకు సీఈవోగా పనిచేసిన రోత్ కొన్నాళ్ల క్రితం రాజీనామా చేసి ప్రపంచాన్ని చుట్టడం మొదలుపెట్టారు.

అప్పుడే ఎంతో మంది మహిళలను కలుసుకొని, వారి కష్టాలను తెలుసుకున్నారు. ఇదే క్రమంలో తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి ఫిన్‌లాండ్‌కు వెళ్లిన రోత్, అక్కడ ఓ దీవిని చూశారు.. వెంటనే నచ్చేసి కొనుగోలు చేశారు. మహిళల కోసమే ప్రత్యేకంగా ఆ దీవిలోనే రిసార్ట్ ఓపెన్ చేశారు. ఇదే ఇప్పుడు క్రేజీ న్యూస్. అన్నట్టు అక్కడికి వెళ్లాలంటే వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రస్తుతం వీవీఐపీలకు మాత్రమే ఎంట్రీ ఉంది. జూలై 1 నుంచి సాధారణ ప్రజలందరికీ ఈ దీవి అందుబాటులోకి వస్తుందట. అయితే మద్యపానానికి అనుమతి లేదు.

## సౌదీ పర్యాటకానికి ఈవీసా

సౌదీ అరేబియా వెళ్లాలంటే అందరికీ కుదిరేది కాదు. అక్కడికి పనిచేయడానికి వెళ్లే ఉద్యోగులు, కార్మికులు, మక్కా మదీనా పుణ్యక్షేత్రాలను దర్శించే ముస్లిం మతస్థులకు మాత్రమే వీసాలు మంజూరు చేసేది సౌదీ ప్రభుత్వం. అందుకే ఆ దేశం కూడా తన నిబంధనలను సడలించింది. కింగ్‌డమ్ టవర్, రాయల్ ఎయిర్ ఫోర్స్ మ్యూజియం... ఆ దేశంలో చూడటానికి ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. సంగీత విభావరులు, రేసింగ్, ఫుట్‌బాల్ లాంటి క్రీడా వేడుకలకు హాజరయ్యే అభిమానుల కోసం తొలిసారిగా ప్రత్యేకంగా ఈవీసా జారీ చేయనుంది సౌదీ ప్రభుత్వం. దీని పేరు 'షరెక్'. సాంస్కృతిక, పర్యాటక రంగాల్లో ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి ఈ వీసా ఉపయోగపడుతుందని సౌదీ భావిస్తోంది.

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

ఈ వీసాతో సౌదీలో ఎక్కడికైనా వెళ్లే అనుమతి ఉంటుంది. ఎలాంటి నిబంధనలూ ఉండవు. దీని ఖరీదు 170 డాలర్లు ( సుమారు రూ. 13 వేలు). దీనికి కోసం ఎంబసీల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఆన్‌లైన్‌లో మీ వ్యక్తిగత వివరాలు, పాస్‌పోర్టు కాపీని, పాస్‌పోర్టు ఫొటోను విదేశీ వ్యవహారాల శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి అప్‌లోడ్ చేసి, ఈవీసా రుసుము చెల్లిస్తే చాలు. అన్ని వివరాలు పరిశీలించి, ఈ వీసాను మీ మెయిల్‌కి పంపిస్తారు.



## ప్లానింగ్‌తో యాత్రల ఖర్చు ఆదా!

అమెరికన్ డాలర్‌కూ, భారతీయ రూపాయికీ మధ్య వ్యత్యాసం రోజురోజుకూ పెరిగిపోతోంది. కానీ, దీని ప్రభావం విదేశీ పర్యటనలకు వెళ్ళాలనుకుంటున్న భారతీయుల మీద పెద్దగా కనిపించకపోవడం విశేషమే. అయితే, ప్రస్తుత సీజన్‌లో విదేశాలకు వెళ్ళడం కోసం సమాచారం కోరే, బుకింగ్స్ చేసుకొనే వారి సంఖ్య తగ్గకపోయినా, బడ్జెట్ విషయంలో కాస్త ఆలోచిస్తున్న ధోరణి కనిపిస్తోందని పర్యాటక సంస్థలు చెబుతున్నాయి. ఇంకా తమ విదేశీ యాత్రల కోసం పూర్తి ప్రణాళిక వేసుకోని వారికోసం కాక్స్ అండ్ కింగ్స్ ట్రావెల్ ఆపరేటింగ్ సంస్థ రిలేషన్‌షిప్స్ హెడ్ కరణ్ ఆనంద్ అందిస్తున్న టిప్స్:

### గ్రూపే బెస్ట్:

అంతర్జాతీయ పర్యాటక గమ్యాలకు బుకింగ్ చేసుకుంటున్నప్పుడు, గ్రూప్ టూర్లను ఎంపిక చేసుకోండి. దీనివల్ల మీ ట్రిప్ ఖర్చు బాగా తగ్గుతుంది. వ్యక్తిగత టూర్లకీ వీటికీ తేడా ఏమిటంటే, గ్రూప్ టూర్లలో... వసతి, రవాణా, బ్రేక్‌ఫాస్ట్, టూర్ మేనేజర్, వివిధ ప్రదేశాలకు ప్రత్యేకంగా చేరుకొనే సదుపాయం... ఇలా మీకు ఎన్నో సౌకర్యాలు కలిసి ఉంటాయి. అన్ని సౌకర్యాలూ కలిసి ఉన్న గ్రూప్ టూర్ల వల్ల మీకు ఆదా అయ్యే మొత్తాలను భోజనాలకూ, షాపింగ్‌కూ, ఖాళీ సమయాల్లో ఇతర కార్యకలాపాలకూ ఖర్చు పెట్టుకోవచ్చు.

### ముందే చెల్లించండి:

విదేశీ ప్రయాణ ఖర్చుల్ని తగ్గించుకోవాలంటే, ముందుగానే బుకింగ్స్ చేసుకోవాలి. చెల్లింపులు కూడా ముందే జరిపెయ్యాలి. చాలామంది ముందు బుకింగ్ చేసుకొని తరువాత చెల్లించవచ్చని భావిస్తూ ఉంటారు. ఈలోపల విదేశీ మారకద్రవ్యంలో వచ్చిన తేడా కారణంగా వసతి, భోజనాలు, సైట్ సీయింగ్, టికెట్ బుకింగ్ లాంటి వాటిపై అదనపు మొత్తాలు చెల్లించాల్సి రావచ్చు. ప్యాకేజీకి అయ్యే మొత్తాన్ని ముందే చెల్లించడం వల్ల తరువాత ధరల్లో మార్పులు వచ్చినా వాటి ప్రభావం ఉండదు.

### గో ఇన్‌డైరెక్ట్:

ఏ గమ్యానికైనా నేరుగా చేరుకొనే విమానాల ఛార్జీలు అదే మార్గంలో నడిచే ఇన్‌డైరెక్ట్ విమానాల కన్నా సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, హైదరాబాద్ నుంచి నేరుగా లండన్‌కు విమానంలో వెళ్ళడానికి బదులు, దుబాయ్ మీదుగా లండన్ వెళ్తే, మొత్తం ఛార్జీల్లో 10 నుంచి 15 శాతం ఆదా అవుతుంది.



### శివార్లు ఉత్తమం:

నగరం మధ్యలో చౌక బడ్జెట్ హోటళ్ళు మీకు దొరకనప్పుడు, శివార్లలో బస చేస్తే డబ్బు ఆదా అవుతుంది. కొంచెం సేపు ప్రయాణం చెయ్యడానికి మీకు ఎలాంటి ఇబ్బందీ లేకపోతే, మీ వసతి ఖర్చుల్లో అదనంగా 10 నుంచి 15 శాతం ఆదా చేసుకోవచ్చు.

### స్టార్లు తగ్గినా ఇబ్బంది లేదు:

విదేశాల్లో ప్రయాణిస్తున్నప్పుడు, అయిదు నక్షత్రాల హోటళ్ళకు బదులు మూడు లేదా నాలుగు స్టార్ల హోటళ్ళలో బస చేయడం డబ్బు ఆదాకు ఉత్తమమైన మార్గం. ముఖ్యంగా యూరప్, ఆస్ట్రేలియా దేశాల్లోని త్రీ స్టార్ హోటళ్ళలో పర్యాటకులకు అద్భుతమైన గదులు, సేవలు, సౌకర్యాలు లభిస్తాయి. కాబట్టి, మీరు డబ్బు ఆదా చేసుకోవాలనుకున్నప్పుడు ఫైవ్ స్టార్ హోటళ్ళను ఎంచుకోకపోవడమే మంచిది.

### ఈ దేశాల గురించి ఆలోచించండి:

విదేశాలకు వెళ్ళాలనుకుంటున్నారు, కానీ ఎక్కడికో ఇంకా నిర్ణయించుకోలేదా? అయితే రూపాయి మారకం రేటు స్థిరంగా ఉన్న దక్షిణాఫ్రికా, టర్కీ, రష్యా, సింగపూర్, మలేసియా, థాయిలాండ్, దుబాయ్, హాంకాంగ్ లాంటి దేశాలను పరిగణనలోకి తీసుకోండి. ఇండోనేసియా, కంబోడియా, ఉజ్బెకిస్తాన్, శ్రీలంకా లాంటి దేశాలు కూడా అద్భుతమైన కన్వర్షన్ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి.

## తెలంగాణలో ఆ ప్రదేశాలు చాలా ఆహ్లాదకరం

### పర్యాటకానికి ప్రత్యేక ప్యాకేజీ
### పది ప్రదేశాల సందర్శన.. ప్రారంభించిన టీటీడీసీ

ఎండలు మండిపోతున్నాయి. ఇంట్లో ఉండాలంటే బోర్ కొడుతోంది. ఒక్కటే ఉక్కపోత. పాఠశాలలు కళాశాలలకు సెలవులు ఇచ్చేశారు. ఈ వేసవిలో నాలుగైదు రోజులు ఎటైనా వెళితే ఎంత బా గుండు.. అని ఎవరికైనా అనిపిస్తుంది. కానీ ఎక్కడికెళ్లాలి? ఎలా వెళ్ళాలి? ఎంత ఖర్చవుతుంది? ఇవన్నీ ప్రశ్నలే.. సంపన్నుల సంగతి సరేసరి. వారికి సొంత కార్లు ఉంటాయి. అయితే పేద, మధ్య తరగతి కుటుంబాలకు మాత్రం ఎక్కడి వెళ్ళాలన్నా ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (టీఎస్‌టీడీసీ) ప్రత్యేక ప్యాకేజీని ఇటీవలే ప్రారంభించింది. ఇ ఒదులో తక్కువ ఖర్చుతో రెండురోజుల పాటు వరంగల్, ఇ కరీంనగర్ జిల్లాల్లోని పది పర్యాటక ప్రాంతాలను చుట్టిరావచ్చు. ఏసీ బస్సు. ఒక రోజు హోటల్ బస. దేవాలయాలతో పాటు సరస్సులు, అందమైన ప్రదేశాలు, ప్రాచీన కట్టడాలను కలిపి ఈ టూర్ ప్యాకేజీని సంస్థ రూపొందించింది.

పది ప్రదేశాలు

ఈ ప్యాకేజీ పర్యటనలో భాగంగా రూ. 85,500 కోట్ల వ్యయంతో భారీ ఎత్తున నిర్మిస్తున్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు (కేఎల్ఐపీ)ను దర్శించవచ్చు. 37 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్న ఈ ప్రాజెక్టు శరవేగంగా నిర్మాణం జరుగుతోంది. ప్రాజెక్టు నిర్మా ణం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. దీనిని చూడడానికి తెలంగాణ నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పర్యటనలో భాగంగా ఇక్కడ పెద్ద ఎత్తున నిర్మాణం అవుతున్న బ్యారేజీలు, రిజర్వాయర్లు, సర్జ్ పూల్స్, సొరంగాలు, కాలువలు, పంప్‌హౌస్‌లను చూడవచ్చు. ప్రజల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని టీఎస్‌టీడీసీ ప్రత్యేకంగా ఈ టూర్ పా ్యకేజీకి రూపకల్పన చేసింది.

ఈ యాత్రలో భాగంగా యాదాద్రి జిల్లాలోని యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, హన్మకొండలోని వేయిస్తంభాలగుడి, భద్రకాళి దేవాలయం, భూపాలపల్లి జయశంకర్ జిల్లా వెంకటాపూర్‌లోని రామప్ప, లక్నవరం, కాళేశ్వరం, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాలు, ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని



విద్యా సరస్వతి దేవాలయాలను సందర్శించవచ్చు. ఈ టూర్ ప్రతీ శనివారం ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్‌లో ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుంది. మర్నాడు ఆదివారం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో ముగుస్తుంది. శనివారం రాత్రి 10.30 కాళేశ్వరంలోని హరిత హోటల్‌లో బస కల్పిస్తారు. ఈ ప్యాకేజీ టూర్‌ను www.tstdc ద్వారా ఆన్‌లైన్‌లో లేదా టీఎస్‌టీడీసీ కౌంటర్లు, టీఎస్‌టీడీసీ అధీకృత బుకింగ్ ఏజెంట్ల ద్వారా రిజర్వు చేసుకోవచ్చు.

# మధురము కదా లిరికల్ సాంగ్ లాంచ్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న "ఫ్యామిలీ స్టార్" సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'మధురము కదా..' లిరికల్ సాంగ్ ను హైదరాబాద్ లోని మై హోమ్ జెవెల్ గేటెడ్ కమ్యూనిటీలో హోలీ వేడుకల మధ్య గ్రాండ్ గా లాంఛ్





చేశారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్, నిర్మాత దిల్ రాజు పాల్గొన్నారు. "ఫ్యామిలీ స్టార్" సినిమా టీమ్ కు మై హోమ్ జెవెల్ ఫ్యామిలీస్ హార్టీ వెల్ కమ్ చెప్పారు. మూవీ టీమ్ తో హోలీ ఆడుతూ, కలిసి డ్యాన్సులు చేస్తూ, ఫొటోస్ తీసుకుంటూ సందడి చేశారు. ఈ సాంగ్ లాంఛ్ సందర్భంగా... నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ – మా "ఫ్యామిలీ స్టార్" సినిమా టీమ్ కు వెల్ కమ్ చెప్పిన మీ ఫ్యామిలీస్ అందరికీ థ్యాంక్స్. ఏప్రిల్ 5న "ఫ్యామిలీ స్టార్" రిలీజ్ కు వస్తోంది. ఫ్యామిలీ స్టార్ అంటే ఏంటో నేను మీకు చెప్పాను. తన కుటుంబాన్ని గొప్ప స్థాయిలో నిలబెట్టేందుకు కష్టపడే ప్రతి ఒక్కరూ ఫ్యామిలీ స్టారే. ఈ కథ మొదట విజయ్ విన్నాడు. నాకు ఫోన్ చేసి పరశురామ్ మంచి స్టోరీ చెప్పాడు మీరు వింటారా అని అడిగాడు. నేను కథ విన్నాక 15 నిమిషాల్లో ఓకే చెప్పేశాను. ఎందుకంటే ఇది మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ కథ. మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ ఎమోషన్స్ అన్నీ విజయ్ క్యారెక్టర్ లో చూస్తారు. పాటలు, డైలాగ్స్, హీరోతో చెప్పించిన మానరిజమ్స్ అన్నీ రేపు థియేటర్స్ లో మిమ్మల్ని మీరు చూసుకున్నట్లు ఉంటుంది. ఏప్రిల్ 5న ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా మా సినిమా చూసేందుకు థియేటర్స్ కు పరుగులు పెడతారు అన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – నేను చదువుకునే రోజుల్లో హోలీ పండుగ అంటే భయపడేవాడిని. రంగులు పూస్తారు, అవి అలాగే ఉండిపోతాయని ఇంట్లోనే ఉండిపోయేవాడిని. అదే టైమ్ లో ఎగ్జామ్స్ జరుగుతుంటే చాలా మంది మొహం నిండా రంగులతో వచ్చేవారు.

కానీ ఇక్కడ మీ అందరితో కలిసి హోలీ జరుపుకుంటుంటే పండుగంటే ఇలా ఉండాలని అనిపిస్తోంది. మీ అందరి ఎగ్జామ్స్ కంప్లీట్ అయినట్లు ఉన్నాయి. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ సినిమా చూసేందుకు థియేటర్స్ కు రండి. మన లాంటి ఫ్యామిలీస్ నుంచి వచ్చిన ఒక పర్సన్ కథ ఇది. ఫ్యామిలీ గురించి ఆలోచించే వారి కథ. థియేటర్స్ లో సినిమాను బాగా ఎంజాయ్ చేస్తారు అన్నారు.

## సుకుమార్ దర్శకత్వంలో..
# రామ్‌చరణ్ హీరోగా

రంగా రంగా రంగస్థలాన అంటూ తెలుగు సినిమా చరిత్రలో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్న రంగస్థలం కాంబినేషన్ మళ్లీ ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. మెగా సైన్యం, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడు, ఇంకెప్పుడు అని ఎదురుచూస్తున్న సినిమా ప్రకటన రానే వచ్చేసింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, మేవరిక్ డైరక్టర్ సుకుమార్ దర్శకత్వంలో



మైత్రీ మూవీస్ మేకర్స్ సంస్థ మరియు సుకుమార్ రైటింగ్స్ అత్యంత భారీ సినిమాను తెరకెక్కిస్తున్నట్టు ప్రకటించింది. గ్రౌండ్ బ్రేకింగ్ కొలాబరేషన్‌కి రంగం సిద్ధమైంది అంటూ తమ సినిమా గురించి అనౌన్స్ మెంట్ ఇచ్చేసింది మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్. రామ్‌చరణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా స్క్రిప్ట్ తీర్చిదిద్దారు సుకుమార్. బ్లాక్‌బస్టర్ సక్సెస్ ట్రిపుల్ ఆర్ తర్వాత గ్లోబల్ ఐకాన్‌గా గుర్తింపు పొందారు రామ్‌చరణ్. ఇటు పుష్ప సినిమాతో తగ్గేదేలే అంటూ అందరివాడనిపించుకున్నారు మూవీ మాస్టర్ సుకుమార్. వీరిద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ సినిమా మీద మన దగ్గరే కాదు, దేశ వ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. వాటన్నిటినీ అందుకునేలా చిత్రాన్ని తెరకెక్కించనున్నారు సుకుమార్. ఈ ఏడాదిలోనే షూటింగ్ మొదలు పెడతారు. 2025 లాస్ట్ క్వార్టర్‌లో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రామ్‌చరణ్, సుకుమార్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కాంబినేషన్‌కి రాక్‌స్టార్, మ్యూజిక్ సెన్సేషన్ దేవిశ్రీ ప్రసాద్ పేరు తోడవడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచేస్తోంది.

రంగస్థలం బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబినేషన్ మరోసారి చార్ట్ బస్టర్ సాంగ్స్ తో రెడీ అవుతోంది.

# "అను శ్రీరెడ్డి"ని సత్కరించిన తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్



మిస్ గ్లోబల్ ఇండియా విన్నర్ అను శ్రీ రెడ్డి బీకాం చదువుతూ తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ఆర్టిస్ట్ గా మెంబర్ గా ఉండి మోడలింగ్ వైపు వెళ్లి దాంట్లో రాణించి మొన్ననే ఢిల్లీలో మిస్ గ్లోబల్ ఇండియా లో టైటిల్ విన్నర్ గా గెలిచింది దాదాపు 165 మంది అమ్మాయిలు పాల్గొనగా అందులో అనుశ్రీ రెడ్డి ఫస్ట్ విన్నర్ గా టైటిల్ గెల్చుకొని కిరీటాన్ని దక్కించుకుంది దీనికి జడ్జిలుగా శిల్పాశెట్టి, బాబా సెహగల్ వ్యవహరించారు హైదరాబాదులో పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే చదువుతున్న అనుశ్రీ రెడ్డి గ్లోబల్ మిస్ ఇండియా కావడం చాలా సంతోషం తెలంగాణ ఫిలిం ఛాంబర్ ద్వారా వారిని కంగ్రాజులేషన్ చెప్పి సన్మానించి మెమొంటో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా... అనుశ్రీ రెడ్డి మాట్లాడుతూ... మిస్ గ్లోబల్ ఇండియా టైటిల్ విన్నర్ గా గెలిచినందుకు ఈ రోజు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మెన్ ఆధ్వర్యంలో ఆర్ కె గౌడ్ గారు సన్మానించినందుకు గతంలో కూడా నన్ను ప్రోత్సహించినందు నా కృత్జతలు అన్నారు.





## మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో
# ప్రియదర్శి - రూప కొడువాయూర్

2016లో నానితో 'జెంటిల్ మన్' – 2018లో సుధీర్ బాబుతో 'సమ్మోహనం'– ఇప్పుడు ముచ్చటగా మూడోసారి మోహనకృష్ణ ఇంద్రగంటి – శ్రీదేవి మూవీస్ కాంబినేషన్లో ఓ చిత్రం ప్రారంభమైంది. ప్రియదర్శి, రూప కొడువాయూర్ ఇందులో హీరో హీరోయిన్లు. శ్రీదేవి మూవీస్ సంస్థలో ప్రొడక్షన్ నెంబర్. 15 గా రూపొందుతోన్న ఈ చిత్రం సోమవారం (మర్చి 25) ఉదయం సంస్థ కార్యాలయంలో పూజా కార్యక్రమాలతో ఆరంభమైంది . దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు దృశ్యానికి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ సతీమణి అనిత క్లాప్ ఇవ్వగా, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ సతీమణి ఉమా మహేశ్వరి కెమెరా స్విచ్ ఆన్ చేసారు. ఈ సందర్బంగా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ –"మా శ్రీదేవి మూవీస్ సంస్థకి ఆత్మీయుడు, నాకు అత్యంత సన్నిహితుడైన ప్రతిభాశాలి మోహనకృష్ణ ఇంద్రగంటి తో జెంటిల్ మన్, సమ్మోహనం చిత్రాల తర్వాత మళ్ళీ సినిమా చేస్తున్నందుకు చాల సంతోషంగా ఉంది. 'బలగం' తో హీరోగా ఎంతో పేరు తెచ్చుకున్న ప్రియదర్శికి హీరోగా యాప్ట్ సబ్జెక్ ఇది. తెలుగమ్మాయి రూప కొడువాయూర్ ఇందులో కథానాయికగా నటిస్తున్నారు. ఇదో క్యూట్ ఫిలిం.

స్వీట్ ఎంటర్టైనర్. చక్కటి వినోదంతో పాటు మంచి భావోద్వేగాలకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఇప్పటి ట్రెండ్ లో జంధ్యాల గారు సినిమా చేస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుందీ సినిమా. ఈ రోజు నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ మొదలయింది" అని తెలిపారు.

# మిస్టరీ థ్రిల్లర్‌లో చైతూ..



టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్య.. అక్కినేని వారసుడిగా ఎంట్రీ ఇచ్చినా తనకంటూ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి వైవిధ్యమైన జోనర్లలో సినిమాలు చేస్తూ సందడి చేస్తున్నారు. ఇప్పటి వరకు అన్ని జోనర్లను టచ్ చేసిన చైతూ.. ప్రస్తుతం తండేల్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఉత్తరాంధ్రకు చెందిన కొందరు మత్స్యకారుల నిజ జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది.

ప్రస్తుతం నాగచైతన్య సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. తండేల్ మూవీతో గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలని ట్రై చేస్తున్నారు. అందుకోసం చాలా కష్టపడుతున్నారు. రీసెంట్ గా నాగచైతన్య నటించిన కస్టడీ, థ్యాంక్యూ మూవీలు డిజాస్టర్లుగా మారాయి. ఆ తర్వాత ఫేమస్ ఓటీటీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అయిన దూత వెబ్ సిరీస్ హిట్ టాక్ సంపాదించుకుంది. పలు రికార్డులను కూడా క్రియేట్ చేసింది.

తండేల్ తో సూపర్ హిట్ కొట్టాలని ట్రై చేస్తున్న చైతూ.. ఆ సినిమా షూటింగ్ టైమ్ లో వేరే ఏ ఒక్క స్టోరీ కూడా వినడానికి ఇష్టపడలేదట. ఇప్పుడు ఆ సినిమా అవుట్ పుట్ పర్ఫెక్ట్ గా వస్తోందట. మూవీ హిట్ అవుద్దని మేకర్స్ నమ్మకంతో ఉన్నారట. దీంతో చైతూ తన కొత్త సినిమాలపై దృష్టి పెట్టారట. పలువురు యంగ్ డైరెక్టర్లతో చర్చలు జరిపారట. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అనౌన్స్మెంట్ రాలేదు. గత కొద్దిరోజులుగా నాగచైతన్య.. విరూపాక్షతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన కార్తీక్ వర్మ దండుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే స్టోరీని చైతూకు కార్తీక్ వివరించగా ఓకే చెప్పేశారట. ఈ సినిమా మిస్టరీ థ్రిల్లర్ గా తెరకెక్కనుందట. 2024 చివర్లో ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ కానుందట. విరూపాక్ష నిర్మాత బీవీఎస్ ఎన్ ప్రసాద్ ఈ మూవీని నిర్మించనున్నారట. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన రానుందట. తండేల్ సినిమా అక్టోబర్ లో రిలీజయ్యే అవకాశం ఉన్నట్లు సినీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే తండేల్ మూవీ సక్సెస్ పై ధీమాగా ఉన్నప్పటికీ.. కొత్త చిత్రాల విషయంలో నాగచైతన్య ఆచితూచి అడుగులు వేస్తున్నారట. శివ నిర్వాణ, రాహుల్ సంకృత్యాన్ వంటి యువ దర్శకులతో చైతూ చర్చించినట్లు తెలుస్తోంది. మరి ఫ్యూచర్ లో నాగచైతన్య ఎవరితో సినిమాలు తీయనున్నారో.. అవి ఎలాంటి రిజల్ట్స్ ఇస్తాయో చూడాలి.

# "ధూం ధాం" మూవీ కొత్త పోస్టర్



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమా ఈ సమ్మర్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ హోలీ పండుగ సందర్భంగా "ధూం ధాం" సినిమా నుంచి హోలీ శుభాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్ ను మూవీ టీమ్ రిలీజ్ చేశారు. ఫారిన్ లొకేషన్ లో చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నడుచుకుంటూ వస్తున్న స్టిల్ ను ఈ పోస్టర్ లో రివీల్ చేశారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా "ధూం ధాం" సినిమా తెరకెక్కుతోంది.

త్వరలోనే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయబోతున్నారు.

## కాపురానికి రాని భార్య


### మనస్తాపంతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల,మార్చి25(వెలుతురు):** ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని కొలనూర్ గ్రామంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ అంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ గూడూరి సాగర్ (28), అదే కాలనీకి చెందిన అనూష అనే అమ్మాయిని ఐదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.

ఆ తర్వాత అత్తవారి ఇంట్లోనే నివాసం ఉంటూ జీవనం సాగించాడు. అయితే, కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు తలెత్తడంతో పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. ఈ క్రమంలో అనూషను రావాలని కోరగా, ఆమె రాకపోవడంతో, ఆదివారం రాత్రి సమయంలో సాగర్ తన తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. వారంతా రాత్రి సమయంలో నిద్రలో ఉండగా సాగర్ చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ ఆరో జాబితా విడుదల

**న్యూఢిల్లీ,మార్చి25(వెలుతురు):** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆరో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఐదుగురు అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థులను వెల్లడించింది. ఈ జాబితాలో రాజస్థాన్‌కు




నలుగురు, తమిళనాడుకు ఒకరిని ప్రకటించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ స్థానం నుంచి రామచంద్ర చౌదరి, రాజ్‌సమంద్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి డాక్టర్ దామోదర్ గుర్జర్, కోట నుంచి ప్రహ్లాద్ గుంజాల్‌లు బరిలో నిలిచారు. వీరితో పాటు తమిళనాడులోని తిరునల్వేలి లోక్‌సభ స్థానం నుంచి న్యాయవాది సి.రాబర్ట్ బ్రూస్‌కు టికెట్ ఇచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారం చేపట్టేందుకు తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వెళ్తోంది. గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థులనే బరిలోకి దించుతోంది. మరోవైపు బీజేపీ కూడా హ్యాట్రిక్ కొట్టేందుకు ప్రయత్నిస్తోంది. 400కు పైగా సీట్లు ఎన్డీఏకు ఇవ్వాలని ప్రధాని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. తొలి విడత ఏప్రిల్ 19న పోలింగ్ ప్రారంభం కాగా.. జూన్ 1న చివరి విడత పోలింగ్ జరగనుంది. ఇక జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

## జైలు నుంచి ఆదేశాలు ఎలా ఇచ్చారు?

### కస్టడీలోని కేజ్రీవాల్ కు ఎలాంటి పేపర్స్ ఇవ్వలేదు

### ఈడీ అధికారులు వెల్లడి


**న్యూఢిల్లీ,మార్చి25(వెలుతురు):** జైలు నుంచే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదేశాలు జారీ చేశారన్న వ్యవహారంపై వివాదం రేగింది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇచ్చిన ఆదేశాలంటూ మంత్రి అతీశీ ఆదివారం మీడియా మీట్ నిర్వహించి ఓ పేపర్ ను చూపించారు. ఈ విషయంపై ఈడీ స్పందించింది. కస్టడీలో ఉండగా కేజ్రీవాల్ కు ఎలాంటి పేపర్స్ తాము ఇవ్వలేదని ఈడీ అధికారులు వెల్లడించారు. అలాంటప్పుడు ఆయన ఆదేశాలు ఎలా ఇచ్చారని ఈడీ అంటోంది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించింది. ఈ విషయంపై దర్యాప్తు చేపడుతోంది. ఢిల్లీ మంత్రి అతిశీని ఈడీ అధికారులు ప్రశ్నిస్తారని తెలుస్తోంది. జైల్లో కేజ్రీవాల్ సీసీ దృశ్యాలను పరిశీలిస్తారని అంటున్నారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్ట్ ను నిరసిస్తూ ఆప్ భారీ ఆందోళనకు సిద్ధమవుతోంది. లక్షా 50 వేల మందితో సభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. మార్చి 31న ఈ కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే మార్చి 27, 28 తేదీల్లో ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో భవిష్యత్తు కార్యాచరణను ఆప్ నేతలు ప్రకటించనున్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ పై శివసేన ఉద్ధవ్ వర్గం స్పందించింది. ఆ పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీ సీఎంను చూసి ప్రధాని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ఢిల్లీ రామ్ లీలా మైదానంలో ఆప్ నిర్వహించే సభలో పాల్గొంటామని తెలిపారు.

### కెనడాను వణికిస్తోన్న

## భారీ మంచు తుఫాన్.!

### రోడ్లపై దట్టంగా పేరుకుపోతోన్న మంచు

**టొరొంటో,మార్చి25(వెలుతురు):** మంచు తుఫాన్‌తో కెనడా విలవిల్లాడుతోంది. ముసురు పట్టినట్టుగా నాన్‌స్టాప్‌గా మంచు వర్షం కురుస్తోంది. కెనడా మొత్తం మంచుతో నిండిపోయింది. ఇళ్లు, భవనాలు, రోడ్లు ఇలా ఏది చూసినా% ఎటుచూసినా కనుచూపు మేర మంచే కనిపిస్తోంది. భారీ మంచు తుఫాన్ కారణంగా రోడ్లపై దట్టంగా మంచు పేరుకుపోతోంది. రోడ్లపై మంచును ఎప్పటికప్పుడు తొలగిస్తున్నా క్షణాల్లోనే మళ్లీ మంచు కమ్మేస్తోంది. కుండపోత వాన కురిసినట్టుగా



దంచికొడుతోంది మంచువర్షం. భారీ మంచు వర్షంలోనూ యథాతథంగా కొనసాగుతున్నాయ్ కార్యకలాపాలు. మంచు గుప్పిట్లోనే ఆఫీసులకు వెళ్తున్నారు కెనడా ప్రజలు. మంచు గడ్డలపై రయ్‌మని దూసుకుపోతున్నాయ్ కార్లు. ఒక్క టొరొంటో నగరంలోనే 20 సెంటీమీటర్లకు పైగా మంచు వర్షం కురిసింది. ప్రస్తుతం కెనడాలోని పలు నగరాల్లో మైనస్ 8 డిగ్రీస్ టెంపరేచర్స్ నమోదవుతున్నాయ్. దాంతో, గడ్డకట్టే చలితో గజగజ వణికిపోతున్నారు కెనడా ప్రజలు. ఒకవైపు మంచు తుఫాన్‌ను కెనడాను అతలాకుతలం చేస్తుంటే% మరోవైపు అక్కడి దృశ్యాలు మైమరిపిస్తున్నాయ్. శ్వేతవర్ణంతో అద్భుత లోకాన్ని తలపిస్తోంది. నేల మొత్తం తెల్లని పాన్పులా మారిపోతే ఇళ్లన్నీ మంచుపర్వతాలను తలపిస్తున్నాయ్. కెనడాలో ఎటుచూసినా తెల్లతెల్లగా మెరిసిపోతూ ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి.

## వయనాడ్ నుంచి బిజెపి చీఫ్ పోటీ

### రాహుల్‌పై పోటీకి దిగిన సురేంద్రన్

**న్యూఢిల్లీ,మార్చి25(వెలుతురు):** రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై .. ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ కే సురేంద్రన్ పోటీ పడనున్నారు. 2009 నుంచి వయనాడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తున్నది. 2019 జనరల్ ఎలక్షన్స్‌లో సురేంద్రన్ పత్తనంమిట్ట స్థానం నుంచి పోటీ చేశారు. 2016 ఎన్నికల్లో మంజేశ్వరం అసెంబ్లీ స్థానం నుంచి సురేంద్రన్ 89 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో జరిగిన బైపోల్స్ లో పోటి చేసి ఓటమి చెందారు. 2020లో కేరళ బీజేపీ చీఫ్‌గా నియమితుడయ్యారు. శబరిమలలో మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఆందోళనలు చేపట్టారు. కేరళలోని తిరువనంతపురం తర్వాత వయనాడ్ స్థానం కీలకంగా మారింది. తిరువనంతపురంలో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎంపీ శశి థరూర్ మధ్య పోటీ జరగనున్నది.

# ఇందిరమ్మ పాలన అంటే హిందువులపై దాడులా?

- చెంగిచెర్లలో ముస్లింల దాడిని ఖండించాలి
- పిట్టల బస్తిని కాళీ చేయించేందుకే పథకం ప్రకారం దాడులు
- సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలో ఘటన
- గర్భిణీ, స్త్రీలపై దాడి జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు
- పోలీసుల కళ్లెదుంటే విచక్షణారహితంగా దాడి చేసినా అరెస్టు చేయలేని దౌర్భాగ్యం
- హోలీ పండుగ లక్ష్యంగా హిందువులపై దాడులు
- బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పిన విశ్వహిందూ పరిషత్



**హైదరాబాద్,మార్చి25 (వెలుతురు):** ఇందిరమ్మ రాజ్యంలో హిందువులకు రక్షణ కరువైంది. ఇందిరమ్మ రాజ్యంలో అడుగడుగునా హిందువులపై దాడులు జరుగుతున్నాయి. హోలీ పండుగ సంబరాలు చేసుకునేందుకు సిద్ధమైన హిందువులపై ముస్లింలు దాడికి దిగడం హేయమైన చర్య. ఆదివారం రాత్రి మేడ్చల్ జిల్లా చెంగిచెర్ల గ్రామం పిట్టల బస్తిపై ముస్లింలు దాడి చేయడం తీవ్ర దిగ్భ్రాంతికరం. కత్తులు, కర్రలు, మారనాయుధాలతో దాదాపు 300 మంది మూకుమ్మడిగా దాడికి దిగి హత్యాయత్నం చేయడం దుర్మార్గం.

ఈ దాడిలో ఓ గర్భిణీ స్త్రీ తీవ్రగాయాల పాలు కావడం.. మరో మహిళ తనకు తీవ్ర గాయమై గాంధీ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతుండటం.. మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు అని చూడకుండా విచక్షణారహితంగా దాడికి పాల్పడటం ఆటవిక చర్య అని విశ్వహిందూ పరిషత్ మండిపడింది.

ఈ మేరకు సోమవారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్ , రాష్ట్ర సహకార్యదర్శి భాను ప్రసాద్ ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లిం మూకలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో పోలీసులే సాక్షులు అని వారు పేర్కొన్నారు.

పోలీసుల కళ్ళెదుటే ముస్లిం యువకులు విచక్షణ కోల్పోయి హిందూ మహిళలపై, హిందూ యువకులపై దాడి చేస్తున్నప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దాడికి పాల్పడిన దుండగులను ఇప్పటికి కూడా అరెస్టు చేయకపోవడం.. తూతూ మంత్రంగా కేసులు నమోదు చేయడం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న హిందూ వ్యతిరేక చర్య అని వారు విమర్శించారు.

మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేసిన వ్యక్తులపై స్టేషన్ బేలబుల్ కేసులు నమోదు చేయడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని పోలీసులను విశ్వహిందూ పరిషత్ నేతలు ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది తమ అనుకూల ప్రభుత్వమని దుండగులు కాలర్ ఎగరేసుకొని దర్జాగా తిరుగుతుంటే.. బాధితులు మరింత వణికిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

గాయపడ్డ బాధితులను విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర సహకార్య దర్శి భాను ప్రసాద్, బజరంగ్దళ్ కార్యకర్తలు పరామర్శించి ధైర్యం చెప్పారు. హిందువుల జోలికి వస్తే తాము ఊరుకునేది లేదని హెచ్చరించారు.

పిట్టల బస్తిని కాళీ చేయించేదాకా దాడులు కొనసాగిస్తామని ముస్లిం యువకులు హెచ్చరిస్తూ భయభ్రాంతులకు సృష్టించారని విశ్వహిందూ పరిషత్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బస్తీ వాసులను భయభ్రాంతులను గురి చేసి ఇక్కడి నుంచి పారిపోయే విధంగా కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు.


రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హిందువులపై పథకం ప్రకారం దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రంజాన్ హాలీం బట్టీలను హిందువుల షాపుల ఎదుట బలవంతంగా నిర్వహిస్తుండటం.. ఇదేంటి అని అడుగుతే ఎదురు తిరిగి దాడులకు పాల్పడటం ముస్లింలకు అలవాటుగా మారిందని వారు పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో భాగ్యనగరం నడిబొడ్డులో ఉన్నటువంటి జగదీష్ మార్కెట్లో ఓ కస్టమర్ పై ముస్లిం యువకులు తీవ్రంగా దాడికి పాల్పడడం, అదేవిధంగా బెంగళూరులో జరుగుతున్న హిందూ వ్యతిరేక విధానాలను తెలంగాణ రాష్ట్రంలో కూడా కొనసాగడం చూస్తుంటే రజాకార్ల కాలం గుర్తొస్తుందని విశ్వ హిందూ పరిషత్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ కరువైపోతుందని, బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చెంగిచెర్ల పిట్టల బస్తీ బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి వైద్య సదుపాయం కల్పించి ఆర్థిక సహాయం చేయాలని, అదేవిధంగా పోలీసులు పక్షపాత ధోరణి వీడి చెంగిచెర్ల పిట్టల బస్తీని జిహాది మూకల భారీ నుంచి కాపాడాలని విశ్వ హిందూ పరిషత్, బజరంగ్దళ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలోనే ఇంతటి దారుణాలు జరుగుతుంటే ప్రభుత్వము ఉలుకు పలుకు లేకుండా వ్యవహరించడం క్షమించరాని నేరమని విశ్వహిందూ పరిషత్ నేతలు ఆక్షేపించారు.

## ఉరి వేసుకుని నాంపల్లి కోర్టు జడ్జి ఆత్మహత్య

**హైదరాబాద్,మార్చి25(వెలుతురు):** ఇటీవల చిన్న, పెద్ద అనే తేడాలేకుండా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఏదో ఒక కారణంగా ప్రాణాలు తీసుకునేందుకు కూడా వెనుకాడడం లేదు.ముఖ్యంగా ఈ మధ్య కుటుంబ కలహాల సమస్యలు తరచూ పెరిగిపోతున్నాయి. భార్య, భర్తల మధ్య అవగాహన లోపం నశించడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భార్య భర్తను హింసించడం, భర్త భార్యను హింసిస్తున్న కేసులు తరచూ కోర్టు తీర్పుల్లో వింటూనే ఉన్నాం. అయితే మారుతున్న కాలంతో పాటు సమస్యలు కూడా తలకిందులు అవుతున్నాయి. అప్పట్లో భర్తలు భార్యలను వేధిస్తున్న కేసులు, గృహహింస వంటివి ఉండగా.. ఇప్పుడు భార్యలే భర్తలను వేధిస్తున్న కేసులు పెరిగిపోతున్నాయి. భార్తలతో గొడవలు పడడం, కావాల్సిన దాని కోసం ఎదురు తిరగడం వంటి సమస్యలతో మానసిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.కోర్టులో ఇలాంటి కేసులకు తీర్పు చెప్పాల్సిన న్యాయమూర్తులు కూడా ఇటువంటి ఘటనలకు బలైపోతున్నారంటే నమ్మశక్యం కావడం లేదు. కానీ ఈ ఘటన గురించి తెలిస్తే నమ్మాలనిపిస్తుంది. కోర్టులో ఎన్నో విడాకులు కేసులు, భార్య భర్తల గొడవలు, కొట్లాటలు, ఆస్తులు వంటి కేసుల్లో తీర్పులు ఇచ్చిన ఓ న్యాయమూర్తి (జడ్జి) తనకు తానే ఉరిశిక్ష వేసుకున్నాడు. తరచూ ఎన్నో క్లిష్టమైన కేసులకు తీర్పు ఇచ్చే జడ్జి కూడా ఈ పరిస్థితికి బలికావడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. భార్య, భర్తల మధ్య ఏర్పడిన గొడవలతో న్యాయమూర్తి తనకు తానే ఉరిశిక్ష వేసుకున్నాడు. ఆదివారం



మరోసారి భార్యభర్తలు గొడవ పడడంతో మణికంఠ ఉరివేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఘటన హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్ పోచమ్మ బస్తీ శ్రీనిధి రెసిడెన్సీలో వెలుగుచూసింది. మణికంఠ అనే వ్యక్తి నాంపల్లి కోర్టులో ఎక్సైజ్ మేజిస్ట్రేట్‌గా నిర్వహిస్తున్నారు. మణికంఠకు ఏడేళ్ల క్రితం మహబూబ్ నగర్‌కు చెందిన లలితతో వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు కూడా ఉన్నాయి. అయితే ఇద్దరి మధ్య గత రెండేళ్లుగా మనస్పర్థాలు ఏర్పడ్డాయి. దీంతో మణికంఠ, లలిత ఇద్దరు వేరువేరుగా ఉంటున్నారు. భార్య లలిత వాళ్ల అమ్మ వాళ్ల ఇంట్లో ఉండగా.. మణికంఠ శ్రీనిధి రెసిడెన్సీలోని తన ఫ్లాట్‌లో ఉంటున్నారు. మణికంఠ తల్లి తాజాగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరింది. ఈ క్రమంలో మణికంఠ తండ్రి ఆసుపత్రిలోనే ఉంటూ తల్లిని చూసుకుంటున్నాడు. అయితే ఆదివారం మణికంఠ రెండేళ్లుగా దూరంగా ఉంటున్న భార్య లలితకు ఫోన్ చేశాడు. తన తల్లికి బాగోలేదని తాను రావాలని కోరాడు. ఈ క్రమంలో మరోసారి ఇద్దరు గొడవపడ్డారు. ఈ తరుణంలో తీవ్ర మనస్తాపానికి గురైన మణికంఠ భార్య చున్నీతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. మణికంఠ బయటకు రాకపోవడంతో ఇంట్లో వారు తపులు కొట్టారు. తెరవకపోవడంతో తలుపులు పగలగొట్టగా మణికంఠ చున్నీతో ఉరివేసుకుని ఫ్యాన్ కు వేలాడడం చూశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మణికంఠ తండ్రి ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

### ఉగ్రసంస్థ ఐసిస్‌తో

## ఐఐటీ గువహటి విద్యార్థులకు లింకులు

### ఒకరి అరెస్ట్, పరారీలో మరొకరు

**గువహటి,మార్చి25(వెలుతురు):** ఐఐటీ గౌహతిలో నాలుగో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి సోషల్ మీడియాలో అంతర్జాతీయ ఉగ్ర సంస్థ ఐసిస్ సంబంధాలున్నాయన్న ఆరోపణలపై అరెస్ట్ అయినట్లు పోలీసులు ఆదివారం (మార్చి 24) మీడియాకు తెలిపారు. బీటెక్ బయోసైన్స్ నాలుగో ఏడాది చదువుతున్న తౌసీఫ్ అలీ ఫరూఖీ అనే విద్యార్థిపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం ఉపా కింద కేసు నమోదు చేశారు. ఫరూఖీ ఢిల్లీకి చెందిన వాడని పోలీసులు తెలిపారు. విచారణ జరిపిన అనంతరం ఐసిస్‌తో సంబంధాలున్నట్లు పక్కా ఆధారాలు లభ్యమవడంతో శనివారం సాయంత్రం అస్సాంలోని కమ్రూప్ జిల్లాలో అరెస్ట్ చేసినట్లు అస్సాం పోలీస్ టాస్క్‌ఫోర్స్ ఐజీ పార్థసారథి మహంతా మీడియాకు తెలిపారు. 'ఐఎస్ఐఎస్‌తో అతడికి ఉన్న సంబంధాలకు సంబంధించి విశ్వసనీయమైన ఆధారాలు లభించాయి. విద్యార్థి ఫరూఖీని ఆదివారం అరెస్టు చేశాం. కోర్టులో హాజరుపరిచాం. కోర్టు అతడికి 10 రోజులపాటు పోలీసు కస్టడీ విధించింది. ఐఐటీ-గౌహతి క్యాంపస్‌లోని అతని హాస్టల్ గదిలో కూడా మేము సోదాలు చేసాం. అతని హాస్టల్ గదిలో ఐసిస్ జెండాను పోలిన నల్ల జెండా, మరికొన్ని ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు అస్సాం పోలీసుల స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) ఇన్‌స్పెక్టర్ జనరల్ పార్థసారథి మహంత తెలిపారు. నిందితుడు ఫరూఖీ సోషల్ మీడియాలో ఐసిస్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రతిజ్ఞ చేయడం,




ఉగ్రవాద బృందంలో చేరాలని తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ ఈమెయిల్ పంపడం వంటి వివరాలు అతడి ఈ మెయిల్‌లో లభ్యమయ్యాయి. దీంతో ఐఐటికి 20 కిలోమీటర్ల దూరంలోని హాజో సమీపంలో కొంతమంది స్థానికులు అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మూడు రోజుల క్రితం బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఐసిస్ భారత్ చీఫ్ హారిస్ ఫరూఖీ అలియాస్ హరీష్ అజ్మల్ ఫరూఖీ, అతని సహచరుడు అనురాగ్ సింగ్ అలియాస్ రెహాన్‌లను పశ్చిమ అస్సాంలోని ధుబ్రీ జిల్లాలో అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఐజీ. ఇది జరిగిన నాలుగు రోజుల తర్వాత యువకులను అదుపులోకి తీసుకున్నారు. హరీష్ అజ్మల్ ఫరూఖీ, రెహాన్‌లు భారత్ అంతటా ఐఈడీ పేలుళ్లకు ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ.. ఐఐటి-గువాహటికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఐఎస్ఐఎస్‌తో సంబంధాలు కలిగి ఉన్నారని, గ్రూప్‌లో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వారిలో ఒకరు ప్రస్తుతానికి గుర్తించబడలేదు. పోలీస్ కస్టడీలో ఉన్న విద్యార్థి ఫరూఖీని విచారించిన తర్వాత పూర్తి వివరాలు బయటికి వస్తాయి. తప్పించుకున్న మరో విద్యార్థిని కూడా త్వరలోనే పట్టుకుంటాం. ఉగ్రవాదం వైపు ప్రేరేపితులైన ఈ విద్యార్థుల గురించి కేంద్ర సంస్థలకు సమాచారం అందించామని సీఎం హిమంత బిస్వా శర్మ చెప్పారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com